



www.navabhoomi.in | epaper.navabhoomi.in | RNI No:TELTEL:82083

# నవభూమి

ANUKSHANAM
NAVABHOOMI TELUGU DAILY
నవతరం తెలుగు దినపత్రిక






Published from Hyderabad and Vijayawada
ఎడిటర్ : అజీద్
హైదరాబాద్ | 10 ఆదివారం | ఆగస్టు 2025 | పేజీలు 12 | వెల: రూ.6 | సంపుటి:2 సంచిక: 325
Navabhoomi daily fallows..
Circulated at: Hyderabad, Rangareddy, Adilabad, Karimnagar,Warangal,Khammam, Nalgonda, Mahabubnagar,Medak, Nizamabad, Krishna,Guntur,Easrt Godavari, West Godavari,Prakasam, Nellore,Srikakulam,Vizianagaram,Visakhapatanam,Kurnool,Chittoor,Kadapa,and Anantapur


## 5 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

**ఆపరేషన్ సిందూర్ గురించి ఎయిర్‌ఫోర్స్ చీఫ్ సంచలన విషయాలు**



- ఆపరేషన్ సిందూర్‌లో 5 పాక్ యుద్ధవిమానాలు కూల్చివేత
- పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ప్రతిస్పందన
- రష్యా ఎస్-400 రక్షణ వ్యవస్థ కీలక పాత్ర
- గాల్లో 6, భూమిపై 2 పాక్ విమానాల నిర్వీర్యం
- జైషే మహ్మద్ హెడ్‌క్వార్టర్స్‌పై శాటిలైట్ ఆధారిత దాడులు
- టార్గెట్ చేసిన భవనాలే ధ్వంసం, పక్కవాటికి నష్టం లేకుండా
- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రశిబిరాలపై దాడులు

2

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులను పొట్టనపెట్టుకున్న ఘటనకు ప్రతీకారంగా.. పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ విరుచుకుపడి ధ్వంసం చేసిన సంగతి తెలిసిందే. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో పాకిస్తాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినట్లు భారత వైమానిక దళం అధిపతి ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ కీలక విషయాలు వెల్లడించారు. తాజాగా కర్ణాటక రాజధాని బెంగళూరులో జరిగిన 16వ ఎయిర్ చీఫ్ మార్షల్ ఎల్ఎం కాత్రే స్మారక ఉపన్యాసంలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ సంచలన వివరాలను తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా చేపట్టిన సైనిక చర్యలో మొత్తం 5 పాకిస్తానీ యుద్ధ విమానాలతోపాటు.. ఒక భారీ విమానాన్ని కూల్చివేసినట్లు స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్‌లో భాగంగా గాలిలో ప్రయాణిస్తున్న ఆరు పాకిస్తాన్ విమానాలను ధ్వంసం చేసినట్లు ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ వెల్లడించారు. వీటితోపాటు భూమిపై ఉన్న మరో 2 విమానాలను కూడా భారత వైమానిక దళాలు నాశనం చేసినట్లు తాజాగా వివరించారు. రష్యా నుంచి కొనుగోలు చేసిన అత్యాధునిక ఎస్-400 ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్ వల్లే ఈ కీలక విజయాలు సాధ్యమైనట్లు వెల్లడించారు. ఈ వైమానిక రక్షణ వ్యవస్థ.. పాకిస్తాన్ విమానాలను గుర్తించి.. వాటిని నిర్వీర్యం చేయడంలో ఎంతో ప్రభావవంతంగా పనిచేసిందని గుర్తు చేశారు. ఎట్ ఏ టైం ఎటాక్.. ఆపరేషన్ సిందూర్ జరిగిందిలా..ఇక భారత వైమానిక దళం దాడిలో

## 334 రాజకీయ పార్టీలను.. తొలగించిన ఈసీ

- ఆరేళ్లుగా ఎన్నికల్లో పోటీ చేయని 334 పార్టీల రిజిస్ట్రేషన్ రద్దు
- పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచే దిశగా ఈసీ చర్య
- 2019 నుంచి ఒక్క అభ్యర్థిని నిలబెట్టని పార్టీల జాబితా
- క్షేత్రస్థాయి పరిశీలనలో లేని కార్యాలయాల బహిర్గతం
- క్రియారహిత, గుర్తింపు లేని పార్టీలపైనే ఈసీ నిర్ణయం
- భవిష్యత్తులో రిజిస్ట్రేషన్ తనిఖీలు మరింత కఠినతరం
- జాతీయ, రాష్ట్రస్థాయి పార్టీలపై ఎటువంటి ప్రభావం లేదు




న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

భారత కేంద్ర ఎన్నికల సంఘం సంచలన నిర్ణయం తీసుకుంది. గత ఆరేళ్లుగా ఒక్క ఎన్నికలోనూ పోటీ చేయని 334 రాజకీయ పార్టీల రిజిస్ట్రేషన్‌ను రద్దు చేస్తున్నట్లు అధికారికంగా ప్రకటించింది. దేశ రాజకీయ వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచే దిశగా ఈ నిర్ణయాన్ని పరిగణిస్తున్నారు. దీంతో ఈ వ్యవహారం దేశ వ్యాప్తంగా హాట్ టాపిక్ గా మారింది. సాధారణంగా నిబంధనల ప్రకారం.. రిజిస్టర్ అయిన ప్రతి రాజకీయ పార్టీ నిరంతరం ఎన్నికల్లో పాల్గొనాలి. అయితే 2019 నుంచి ఇప్పటి వరకు ఈ 334 పార్టీలు ఏ ఎన్నికలోనూ అభ్యర్థులను నిలబెట్టలేదని ఈసీ తెలిపింది. అంతేకాకుండా రిజిస్ట్రేషన్ సమయంలో ఇచ్చిన చిరునామాలో వారి కార్యాలయాలు భౌతికంగా లేవని క్షేత్రస్థాయి పరిశీలనలో బయటపడిందని స్పష్టం చేసింది. ' కాగా ఈ నిర్ణయం తీసుకోవడానికి ముందు దేశంలో మొత్తం 2,854 గుర్తింపు లేని రాజకీయ పార్టీలు ఉండేవి. ఇప్పుడు 334 పార్టీలను జాబితా నుంచి రద్దు చేయడంతో వాటి సంఖ్య 2,520కి తగ్గింది. ఈ నిర్ణయం కేవలం గుర్తింపు లేని.. క్రియారహిత పార్టీలకే వర్తిస్తుందని ఈసీ స్పష్టం చేసింది. ఈ తరహా తనిఖీలు, కఠిన చర్యలు భవిష్యత్తులో కూడా కొనసాగుతాయని ఈసీ వర్గాలు తెలిపాయి. అలాగే కొత్తగా పార్టీ రిజిస్ట్రేషన్, గుర్తింపు ప్రక్రియలను మరింత కఠినతరం చేసే అవకాశముందని సంకేతాలు వస్తున్నాయి. మరోవైపు ప్రస్తుతం చురుకుగా ఉన్న 6 జాతీయ పార్టీలు, 67 రాష్ట్రస్థాయి పార్టీలపై ఈ ప్రభావం ఉండదని కూడా తెలిపింది. గతంలో కొన్ని చిన్నపాటి రాజకీయ పార్టీలు పన్ను ఎగవేత.. నల్లధనాన్ని - తెల్లధనంగా మార్చుకునేందుకు ఉపయోగపడుతున్నట్లు విచారణలో బయటపడిందని వెల్లడించింది. నకిలీ విరాళాలు, రసీదులలో మార్పు రా నిధులను మళ్లించిన అంశాలు వెలుగులోకి రావడంతో ఈసీ ఈసీ చర్యలకు దిగిందని భావిస్తున్నారు.



## చిన్నారులతో మోదీ రాఖీ సెలబ్రేషన్స్..

న్యూఢిల్లీ-నవభూమిబ్యూరో

రాఖీ పౌర్ణమి. అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక ఈ రాఖీ పండుగ. ఈ సందర్భంగా దేశ ప్రజలు నేడు రక్షాబంధన్‌ను వేడుకగా జరుపుకుంటున్నారు. సోదరీమణులు తమ సోదరులకు ప్రేమగా రాఖీ కట్టి తమ ప్రేమను చాటుకుంటున్నారు. ఈ సందర్భంగా చిన్నారులతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రక్షా బంధన్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఢిల్లీ పాఠశాలల విద్యార్థులు ఇవాళ ఉదయం ప్రధాని నివాసానికి వెళ్లి రాఖీలు కట్టారు. చిరునవ్వులు చిందిస్తూ.. చిన్నారులు ఎంతో ప్రేమతో మోదీకి రాఖీలు కట్టారు. ఈ సందర్భంగా చిన్నారులతో మోదీ సరదాగా ముచ్చటించారు. రాఖీలు కట్టే సమయంలో ఆ విద్యార్థినుల పేర్లు, క్లాస్ ఏంటో అడిగి తెలుసుకున్నారు. ఇందుకు సంబంధించిన ఫొటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. చిన్నారులతోపాటూ బ్రహ్మకుమారీలు సైతం ప్రధానికి రాఖీ కట్టారు.

**రాఖీ పండగ వేళ పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం** 2

## రాజకీయాలకు గుడ్‌బై: మల్లారెడ్డి

- నాకు 73 సంవత్సరాలు వచ్చాయి: మల్లారెడ్డి
- వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి తప్పుకునే ఆలోచనలో ఉన్నానని వెల్లడి
- ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానన్న మల్లారెడ్డి
- ఇక ఏవైపు చూడాల్సిన అవసరం లేదని స్పష్టీకరణ



హైదరాబాద్-నవభూమి బ్యూరో

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తాను బీజేపీ వైపా, టీడీపీ వైపా, బీఆర్ఎస్ వైపా అనేది కాదని... ప్రస్తుతం తాను బీఆర్ఎస్ పార్టీలో ఉన్నానని... వచ్చే ఎన్నికల నాటికి రాజకీయాల నుంచి శాశ్వతంగా తప్పుకునే ఆలోచనలో ఉన్నానని చెప్పారు. తనకు 73 సంవత్సరాలు వచ్చాయని... ఈ వయసులో ఏవైపూ చూడాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంపీ, ఎమ్మెల్యే, మంత్రి అయ్యానని... ఇంకా మూడేళ్లు రాజకీయాల్లో ఉంటానని చెప్పారు. ఆ తర్వాత రాజకీయం వద్దనుకుంటున్నానని... ప్రజలకు సేవ చేస్తూ కాలేజీలు, యూనివర్సిటీలు నడిపిద్దామనుకుంటున్నానని తెలిపారు. హైదరాబాద్ లోని తన కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

## వీటికి బదులివ్వండి

**ఈసీకి 5 ప్రశ్నలు సంధించిన రాహుల్ గాంధీ**

- ఈసీపై వరుస ఆరోపణలు గుప్పించిన రాహుల్ గాంధీ
- డిజిటల్ ఓటర్ల జాబితా బహిర్గతం చేయాలని డిమాండ్
- పోలింగ్ బూత్ సీసీటీవీ రికార్డుల తొలగింపుపై నిలదీత
- నకిలీ ఓటర్ల నమోదును అడ్డుకోలేదని విమర్శ
- బీజేపీకి ఏజెంట్‌గా ఈసీ మారిందా? రాహుల్ నిలదీత
- ఆధారాలతో ఆరోపణలు చేశానని రాహుల్ వివరణ
- రాహుల్ ఫిర్యాదులపై స్పందించిన ఎన్నికల సంఘం

2




న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

కేంద్ర ఎన్నికల కమిషన్‌పై వరుస ఆరోపణలు చేస్తోన్న ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ.. మరోసారి ఈసీపై విరుచుకు పడ్డారు. ఈసీకి తాజాగా ఆయన ఐదు ప్రశ్నలు సంధించారు. డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు బహిర్గతం చేయడం లేదని, పోలింగ్ బూతుల్లో సీసీటీవీ కెమెరా రికార్డులను ఎందుకు తొలిగిస్తున్నారని నిలదీశారు. నకిలీ ఓటర్ల రిజిస్ట్రేషన్‌ను ఎందుకు అడ్డుకో లేకపోతున్నారని, ప్రతిపక్షాలను ఎన్నికల కమిషన్ భయపెడుతోందని రాహుల్ గాంధీ ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీకి ఏజెంట్‌గా ఎన్నికల సంఘం మారిపోయిందా? అని రాహుల్ ప్రశ్నించారు. తమ ప్రశ్నలకు బుదులివ్వాలని.. భారత ప్రజాస్వామ్యం ఎంతో విలువైందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియాపై మరోసారి విరుచుకుపడ్డారు.ఆగస్టు 7న మీడియా సమావేశంలో ఈసీపై ఆరోపణలు చేస్తూ.. రాహుల్ గాంధీ ప్రజంటేషన్ ఇచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సమయంలో బీజేపీకి అనుకూలంగా వ్యవహరించిందని, పలు రాష్ట్రాల ఎన్నికల్లోనూ నకిలీ

## రూ. 1,50,590 కోట్లకు పెరిగిన భారత రక్షణ రంగ ఉత్పత్తులు

- గత ఏడాదితో పోలిస్తే 18 శాతం వృద్ధి నమోదు
- 2019-20తో పోలిస్తే ఏకంగా 90 శాతం పెరుగుదల
- సమష్టి కృషిని ప్రశంసించిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- ఆత్మనిర్భర్ భారత్ ఫలితాలు రక్షణ రంగంలో స్పష్టత
- దిగుమతులపై ఆధారాన్ని తగ్గించే దిశలో ముందడుగు
- ఎగుమతుల సామర్థ్యం పెంపుతో రక్షణ పారిశ్రామిక బలం
- ప్రైవేట్ రంగం వాటా ఏడాదిలో 21% నుండి 23%కి పెరుగుదల



2

న్యూఢిల్లీ-నవభూమి ప్రతినిధి

భారతదేశ వార్షిక రక్షణ ఉత్పత్తి 2024-25 ఆర్థిక సంవత్సరంలో రికార్డు స్థాయిలో రూ.1,50,590 కోట్లకు పెరిగింది. ఇది 2023-24లో ఉన్న రూ.1.27 లక్షల కోట్లతో పోలిస్తే 18 శాతం వృద్ధిని సూచిస్తుంది. అంతేకాదు, ఈ పెరుగుదల 2019-20 ఆర్థిక సంవత్సరం నుండి చూస్తే, ఏకంగా 90 శాతం వృద్ధిని ప్రతిబింబిస్తుంది. అప్పట్లో దీని విలువ రూ.79,071 కోట్లుగా ఉంది.ఈ మైలురాయిని సాధించడంలో రక్షణ ఉత్పత్తి శాఖ, ఇంకా %DPSU%లు, ప్రభుత్వ రంగ తయారీదారులు, ఇంకా ప్రైవేట్ పరిశ్రమలతో సహా అందరి సమిష్టి కృషిని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. ఇది భారత దేశ రక్షణ పారిశ్రామికరంగ పెరుగుదలకు స్పష్టమైన సూచికగా మంత్రి అభివర్ణించారు. ఢిల్లీలో ఈ మేరకు రక్షణ మంత్రి వివరాలు వెల్లడించారు.మోదీ సర్కారు తీసుకొచ్చిన ఆత్మనిర్భర్ భారత్ కింద రక్షణ తయారీలో స్వయం సమృద్ధిని ఈ పెరుగుదల నొక్కి చెబుతోందని కేంద్ర మంత్రి అన్నారు. దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, భారత దేశ అవసరాలను తీర్చడమే కాకుండా ఎగుమతుల సామర్థ్యాన్ని బలోపేతం చేసే రక్షణ పారిశ్రామిక సముదాయాన్ని సృష్టించడంపై చూపిన ప్రాధాన్యత ఈ సానుకూల ఫలితాలను అందించిందని మంత్రి తెలిపారు. DPSUలు, ఇతర PSUలు మొత్తం ఉత్పత్తిలో దాదాపు 77 శాతం వాటాను కలిగి ఉండగా, ప్రైవేట్

## బాలకృష్ణకు రాఖీ కట్టిన పురందేశ్వరి

- రాఖీ పౌర్ణమి సందర్భంగా సోషల్ మీడియాలో పురందేశ్వరి భావోద్వేగ పోస్ట్
- అన్నదమ్ములు తనకు రక్షణ కవచంలాంటి వారని వ్యాఖ్య

2



హైదరాబాద్-నవభూమి బ్యూరో

రాజకీయ వేదికలపై భిన్న సిద్ధాంతాలతో ప్రయాణిస్తున్నప్పటికీ, వారి మధ్య ఉన్న

## సీఎంకు సీతక్క రాఖీ

- "మాటలతో నిర్వచించలేనిది మా బంధం" - రేవంత్ పోస్టు
- సీఎం రేవంత్ - సీతక్క అనుబంధంపై ఎమోషనల్ పోస్ట్
- రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు మహిళలకు
- సీతక్క రాఖీ కట్టి అనుబంధాన్ని గుర్తుచేసిన సీఎం

హైదరాబాద్-నవభూమి బ్యూరో

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ మహిళలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ నేపథ్యంలో మంత్రి సీతక్క రేవంత్ రెడ్డి నివాసానికి చేరుకుని ఆయనకు రాఖీ కట్టారు. అనంతరం మంత్రి సీతక్కతో తన అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు రేవంత్. సోదరి సీతక్క పట్ల ఉన్న అనురాగాన్ని ప్రతిబింబిస్తూ.. ఎక్స్ వేదికగా సీఎం ఎమోషనల్ పోస్ట్ పెట్టారు.'అక్షరాలతో రచించలేనిది మాటలతో నిర్వచించలేనిది సీతక్కతో నా అనుబంధమని, ప్రతి రాఖీ పౌర్ణమి నాడు ఆ బంధం మరింతగా వికసిస్తూనే ఉంటుందంటూ'.. సీతక్కతో ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకుని భావోద్వేగానికి లోనైయ్యారు సీఎం రేవంత్. తనకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ, సీనియర్ నాయకురాలు గీతారెడ్డి, మహిళా కమిషన్ ఛైర్మన్ నేరెళ్ల శారద, ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ సుజాతకు ఈ సందర్భంగా సీఎం ధన్యవాదాలు తెలిపారు.





## తెలంగాణలో మరో భారీ పెట్టుబడి

- దాదాపు రూ.80 వేల కోట్లతో థర్మల్ విద్యుత్ కేంద్రాలు..
- ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, ప్రభుత్వ సహకారం..


2



## మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా: చంద్రబాబు

- ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా పాడేరులో సీఎం చంద్రబాబు పర్యటన
- గిరిజనుల ఉద్యోగ రిజర్వేషన్లపై జీవో 3 పునరుద్ధరిస్తామని కీలక ప్రకటన
- ఏజెన్సీలో రోడ్లు, తాగునీటి కోసం వేల కోట్ల నిధులు మంజూరు
- గిరిజన ప్రాంతాల్లో 5 మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రుల ఏర్పాటుకు నిర్ణయం
- గత ప్రభుత్వ వైఫల్యం వల్లే జీవో 3 రద్దయిందని విమర్శ
- అరకు కాఫీ, పసుపు వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెటింగ్ కల్పిస్తామని వెల్లడి

2




హైదరాబాద్-నవభూమి బ్యూరో

గిరిజనుల అభివృద్ధి రాష్ట్ర సమగ్ర వికాసానికి కీలకమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలోని లగిశపల్లిలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు నిర్వహించారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి భారీ ప్యాకేజీ ప్రకటించారు. ఏజెన్సీ సమగ్రాభివృద్ధికి, గిరిజనుల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. పాడేరులో జరిగిన సభలో ప్రసంగించిన ఆయన, గిరిజనుల చిరకాల ఆకాంక్ష అయిన ఉపాధ్యాయ ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో నంబర్ 3ను పునరుద్ధరించే బాధ్యత తనదేనని ఉద్ఘాటించారు.ఏజెన్సీ ప్రాంతాలను దేవుడు సృష్టించిన అద్భుతంగా అభివర్ణించిన చంద్రబాబు, ఇక్కడి స్వచ్ఛమైన కొండలు, సహజసిద్ధమైన

## రేవంత్ రెడ్డితో విభేదాలు లేవు

**టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్**

- అవన్నీ తప్పుడు వార్తలన్న పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్
- రేవంత్ తో మంచి అనుబంధం ఉందని వ్యాఖ్య
- బీసీ వ్యక్తి తెలంగాణ సీఎం కావడం ఖాయమని ధీమా



హైదరాబాద్-నవభూమి బ్యూరో

సీఎం రేవంత్ రెడ్డితో తనకు విభేదాలు ఉన్నాయని సోషల్ మీడియాలో కొందరు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ మండిపడ్డారు. ఆ ప్రచారంలో నిజం లేదని... అవన్నీ తప్పుడు వార్తలని చెప్పారు. రేవంత్ కు, తనకు మధ్య మంచి అనుబంధం ఉందని తెలిపారు. తమ మధ్య ఉన్న సత్సంబంధాల వల్లే బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేయగలిగామని చెప్పారు. బీజేపీ నేతలు బండి సంజయ్, ధర్మపురి అర్వింద్, ఈటల రాజేందర్ ల మౌనం బీసీలకు అన్యాయం చేస్తుందని అన్నారు. 42 శాతం బీసీ రిజర్వేషన్లకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. బీసీ సామాజికవర్గానికి చెందిన వ్యక్తి తెలంగాణ ముఖ్యమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.



## గోడకూలి 7గురు మృతి

**మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు**

- సురక్షితంగా ప్రమాదంలో చిక్కుకున్న 8 మంది
- తీవ్రంగా గాయపడ్డ నలుగురికి ఆసుపత్రిలో చికిత్స

2



## ఆ రాష్ట్రం దశ తిరిగింది.. 100 హెక్టార్లలో లక్షల టన్నుల పసిడి నిల్వలు..

- బంగారం నిల్వలు గుర్తించినట్లు జోరుగా ప్రచారం
- మధ్యప్రదేశ్ దశ తిరుగుతుందని భావన

9

# నవ వార్త



## ఇక దంచుడే.. ఈ జిల్లాల్లో భారీ వర్షాలు - తీవ్ర హెచ్చరిక..!!

**హైదరాబాద్-నవభూమి:**తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కొనసాగుతున్నాయి. బంగాళాఖాతంలో వరుస అల్పపీడనాలు ఏర్పడుతాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ ప్రభావంతో రానున్న వారం రోజుల ఏపీ, తెలంగాణలో వర్షాలు కురుస్తాయని పేర్కొంది. హైదరాబాద్ లోనూ వర్షం ముప్పు పొంచి ఉంది. ఏపీ, తెలంగాణలో వచ్చే ఏడు రోజుల పాటు భారీ వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. దీంతో, ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తం అయింది. భారీ వర్షాలపై వాతావరణ శాఖ మరోసారి హెచ్చరిక జారీ చేసింది. తెలంగాణలో 9 నుంచి 15వ తేదీ వరకూ.. అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని తెలిపింది. రానున్న 7 రోజుల్లో రాష్ట్ర వ్యాప్తంగా వర్షలు పడే ఛాన్స్ ఉందని స్పష్టం చేసింది. వర్షాలకు సంబంధించిన సూచనలు, హెచ్చరికలను ఓ ప్రకటన ద్వారా వాతావరణ శాఖ విడుదల చేసింది. ఆదిలాబాద్, కొమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, నాగర్ కర్నూల్ జిల్లాలలో 10, 11 తేదీల్లో భారీ వర్షాలు పడుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఆ జిల్లాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈ నెల 12, 13, 15 తేదీల్లో ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో భారీ వర్షం కురిసే అవకాశం ఉందని చెప్పింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులు(గాలి వేగం గంటకు 30-40 కి.మీ)తో కూడిన వర్షాలు అక్కడక్కడ కురుస్తాయని భారత వాతావరణశాఖ స్పష్టం చేసింది. తాజా హెచ్చరికలతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. అన్ని విభాగాలతో సమన్వయం చేసుకుంటూ.. ప్రజల రక్షణకు చర్యలు తీసుకోవాలని సూచించింది. అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని పేర్కొంది.

## గోడకూలి ఏడుగురి మృతి, మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు



**ఢిల్లీ-నవభూమి:**దేశ రాజధాని ఢిల్లీలో భారీ వర్షాలకు గోడకూలి ఏడుగురు మృతి చెందారు. మృతుల్లో ఇద్దరు మహిళలు, ఇద్దరు చిన్నారులు ఉన్నారు. హస్తినలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఈ ప్రమాదం సంభవించినట్లు తెలుస్తోంది. ఢిల్లీలోని హరినగర్ లో ఈ ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో 8 మందిని రక్షించారు, తీవ్రంగా గాయపడ్డ నలుగురుని ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.రాత్రి భారీగా కురిసిన వర్షం కారణంగా హరి నగర్‌లోని జైత్‌పూర్ ప్రాంతంలో గోడ కూలిపోవడంతో, పాత ఆలయం పక్కనే ఉన్న జగ్గీలలో నివసిస్తున్న వాళ్లు ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. భవిష్యత్తులో అలాంటి ఘటనలు జరగకుండా జగ్గీలను ఖాళీ చేయించామని సౌత్ ఈస్ట్ అదనపు డీసీపీ ఐశ్వర్య శర్మ తెలిపారు.ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే ఢిల్లీ అగ్నిమాపక బృందాలు తక్షణమే రంగంలోకి దిగి సహాయక చర్యను ప్రారంభించాయి. మృతులను షబీబుల్ (30), రబీబుల్ (30), అలీ (45), రుబీనా (25), డాలీ (25), రుక్సానా (6) హసీనా (7) గా గుర్తించారు. ఢిల్లీలోని సివిల్ లైన్స్‌లో నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోయి ఇద్దరు మృతి చెందిన ఘటన జరిగిన పది రోజుల తర్వాత ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఢిల్లీ ఇవాళ భారీ వర్షాలతో అతలాకుతలమైంది. వర్షాల కారణంగా దేశ రాజధానిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. భారీ వర్షాల కారణంగా వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. భారీ వర్షాల కారణంగా విమాన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.వాతావరణ శాఖ వెల్లడించిన సమాచారం ప్రకారం, శనివారం ఉదయం 8.30 గంటల వరకు సఫ్దర్‌జంగ్‌లోని ఢిల్లీ ప్రాథమిక వాతావరణ కేంద్రంలో 78.7 మి.మీ., ప్రగతి మైదాన్‌లో 100 మి.మీ., లోధి రోడ్‌లో 80 మి.మీ., పూసాలో 69 మి.మీ., పాలంలో 31.8 మి.మీ. వర్షపాతం నమోదైంది. అటు, యమునా నది నీటి మట్టం కూడా ప్రమాదకర స్థాయి 204.50 మీటర్లకు చేరుకుంది. ఓల్డ్ రైల్వే వంతెన దగ్గర ఉదయం 9 గంటలకు నీటి మట్టం 204.40 మీటర్లు ఉంది. దీంతో అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు.

## నెల్లూరులో వందే భారత్ ట్రైన్ ఢీకొని ఒకరు మృతి



**నెల్లూరు-నవభూమి:** తిరుపతి నుంచి హైదరాబాద్ వెళుతున్న వందే భారత్ ట్రైన్ ఢీకొని ఒక వ్యక్తి మృతి చెందాడు. గూడూరు - నెల్లూరు మధ్య ఈ ప్రమాదం చోటు చేసుకుంది. వందేభారత్ ట్రైన్ ముందు భాగంలో మృతదేహం ఇరుక్కుపోయింది. దీంతో నెల్లూరు రైల్వే స్టేషన్లో ట్రైన్ ఆగిన తరువాత మృతదేహాన్ని బయటకు తీశారు రైల్వే సిబ్బంది. కాసేపటి తరువాత హైదరాబాద్ కు ట్రైన్ బయలుదేరింది.

## చేతబడి అనుమానంతో యువకుడిని ఏం చేశారో తెలుసా..!

**కొత్తగూడెం-నవభూమి:** మూఢనమ్మకాల ముసుగులో మానవత్వం మంట గలిసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చేతబడి చేశాడనే అనుమానంతో యువకుడిని కొట్టి చంపిన ఘటన.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అళ్లపల్లి మండలం బస్తాయి గ్రామంలో చోటు చేసుకుంది. ఈ వ్యవహారం తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారింది. ఘటన ఎలా జరిగింది? ఈనెల 6వ తేదీ రాత్రి 8 గంటల సమయంలో గ్రామానికి చెందిన మడకం బీడ రాజు (35)పై కొందరు గ్రామస్తులు దారుణంగా దాడి చేశారు. రెండు రోజుల క్రితం గ్రామంలో పదో తరగతి చదువుతున్న గంగి అనే విద్యార్థిని కామెర్లతో బాధపడుతూ చికిత్స పొందుతూ మృతి చెందింది. వైద్యపరమైన కారణాలను పక్కనబెట్టి, కొందరు గ్రామస్తులు "రాజు చేతబడి చేశాడు" అనే అనుమానం పెంచుకున్నారు. %ఆశ్రీంశీ =ముం% "నన్ను చూస్తూ ప్యాంట్ జిప్ తీసి.. మోడల్‌కు భయానక అనుభవం" బాలిక బంధువులలో ఏడుగురు వ్యక్తులు.. ఎలాంటి సాక్ష్యం లేకుండా, రాజును పట్టుకుని చెట్టుకు కట్టేసి, కర్రలతో విచక్షణారహితంగా కొట్టారు. "చేతబడి ఎందుకు చేశావు?" అని అడుగుతూ.. చితకబాదడంతో రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. ఆ మృతదేహాన్ని బుసురాయి గుట్టలలో పడవేశారు. కాగా సమాచారం అందుకున్న టేకులపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ, అళ్లపల్లి ఎస్సై సోమేశ్వర్ ఆధ్వర్యంలోని స్పెషల్ పోలీస్ పార్టీ, డీఎస్పీ చంద్రబాను పర్యవేక్షణలో ఘటనా స్థలానికి చేరుకుంది. అడవులు, గుట్టల మధ్య ఆరు కిలోమీటర్ల దూరం నడిచి మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇల్లందు ప్రభుత్వాసుపత్రికి తరలించి పోస్ట్‌మార్టం నిర్వహించారు. మూఢనమ్మకాలు, చేతబడి పేరుతో హత్యలు, దాడులు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.ప్రభుత్వం, విజ్ఞాన వేదికలు, స్వచ్ఛంద సంస్థలు సంవత్సరాలుగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ.. కొన్నిచోట్ల మూఢనమ్మకాల పట్టు ఇంకా ఇలానే కొనసాగుతున్నాయని తెలుస్తోంది. రాజుపై దాడి చేసిన ఏడుగురిపై హత్య కేసు నమోదు చేసి నిందితుల కోసం గాలిస్తున్నారు.

### ఫోన్ ట్యాపింగ్ జరగలేదని ప్రమాణం చేస్తావా.. భార్యాబిడ్డలతో కలిసి గుడికి వస్తావా: బండి సంజయ్

**హైదరాబాద్-నవభూమి:**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించుకున్నారు. ఫోన్ ట్యాపింగ్ చేయలేదని గుడికి వచ్చి ప్రమాణం చేయడానికి సిద్ధమా అని కేటీఆర్‌కు సవాల్ విసిరారు. కేటీఆర్ తన భార్య, పిల్లలు, తల్లిదండ్రులతో కలిసి గుడికి వచ్చి ప్రమాణం చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్‌పై ఎలాంటి ప్రమాణం చేయడానికైనా తాను సిద్ధమని ప్రకటించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకరికొకరు రక్షణగా ఉన్నాయని ఆరోపించారు. సిట్ అధికారులకు ఆధారాలు ఇచ్చానని, ఫోన్ ట్యాపింగ్ విచారణను సీబీఐకి అప్పగించాలని బండి సంజయ్ డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు బీఆర్ఎస్‌ను వదిలి బయటకు రావాలని పిలుపునిచ్చారు. దాదాపు ఆరు వేలకు పైగా ఫోన్లు ట్యాపింగ్ అయ్యాయని బండి ఆరోపించారు.

# వీటికి బదులివ్వండి ఈసీకి 5 ప్రశ్నలు సంధించిన రాహుల్ గాంధీ

**(1వపేజీ తరువాయి)**ఓటర్లతో బీజేపీకి లబ్ది చేకూర్చిందని రాహుల్ గాంధీ ఆరోపణలు చేయడం గమనార్హం. ఇందుకు సంబంధించిన ఆధారాలు ఉన్నాయంటూ పలు నివేదికలను రాహుల్ చూపించారు. దీనిపై ఎన్నికల కమిషన్ వెంటనే స్పందించింది. ఏదైనా ఉంటే తమకు ఫిర్యాదు చేయాలని, ఇంతవరకు రాహుల్ గాంధీ నుంచి అలాంటి ఫిర్యాదు తమకు ఏదీ అందలేదని పేర్కొంది. రాజ్యాంగ విలువలను దెబ్బతీయడం, సంవిధానంపై దాడి చేసేటప్పుడు ఈసీ అధికారులు ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడిన వారిని పట్టుకోవడానికి టైమ్ పట్టినా.. ఎప్పటికైనా దొంగలు దొరక్కపోరని, వారిపై తప్పకుండా చర్యలు తీసుకుంటామని రాహుల్ స్పష్టం చేశారు. అంతేకాదు, తన ఆరోపణలపై ప్రమాణం చేయాలని ఈసీ డిమాండ్‌ను తోసిపుచ్చారరు. తాను ఇప్పటికే పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగంపై ఎంపీగా ప్రమాణం చేశానని ఆయన గుర్తుచేశారు.

**రాహుల్ గాంధీ డాన్స్.. కార్యకర్తల్లో జోష్**

మరోవైపు, రాహుల్ గాంధీ ఆరోపణలకు ఆధారాలు సమర్పించాలంటూ ఈసీ సవాల్ చేయడాన్ని వయనాడ్ ఎంపీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా మండిపడ్డారు. మహారాష్ట్ర, హర్యానా సహా పలు రాష్ట్రాల ఎన్నికల సమయంలో అక్రమాలు జరిగినట్లు ఆరోపించిన వెంటనే స్పందించిన దర్యాప్తు చేయడం మానేసి.. రాహుల్ గాంధీ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని దబాయిస్తుందని దుయ్యబట్టారు. అసలు దర్యాప్తే చేపట్టకపోతే ఆయన వాదనలు తప్పని ఎలా తెలుస్తుందని ఎన్నికల కమిషన్‌ను ప్రశ్నించారు. తాము సమర్పించిన సాక్ష్యాలు ఈసీ ఎదుటే ఉన్నాయని.. వాటిని పరిణగణలోకి తీసుకొని దర్యాప్తు చేయాలని ప్రియాంక డిమాండ్ చేశారు. తమ ఆందోళన కేవలం ఒక పార్టీ గురించి మాత్రమే కాదని.. భారత ప్రజాస్వామ్య వ్యవస్థ గురించని ఆమె వ్యాఖ్యానించారు.

# రాఖీ పండగ వేళ పవన్ కళ్యాణ్ కీలక నిర్ణయం



**అమరావతి-నవభూమి:**రాఖీ పౌర్ణమిని పురస్కరించుకుని పిఠాపురం ఆడపడుచులకు ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కానుకలు పంపించారు. పిఠాపురానికి చెందిన 1,500 మంది వితంతు మహిళలకు చీరలు పంపించారు. పిఠాపురం నియోజకవర్గానికి చెందిన జనసైనికుల ద్వారా పవన్ కళ్యాణ్ ఈ కానుకలు పంపారు. వివిధ కారణాలతో భర్తను కోల్పోయిన వితంతువులకు.. సోదరుడిగా నేనున్నాననే భరోసా కల్పించడంతో పాటుగా వారందరిలో ఆత్మస్థైర్యం నింపేలా పవన్ కళ్యాణ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. అలాగే ప్రతి ఆడపడుచునూ గౌరవిస్తూ ఈ కార్యక్రమం నిర్వహించాలని జనసేన నేతలను ఆదేశించారు. పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం నుంచి రాఖీ పండుగ కానుకగా పిఠాపురం నియోజకవర్గానికి చీరలను పంపించారు. ఈ చీరలను పిఠాపురం నియోజకవర్గం జనసేన నేతలు ఇంటింటికి వెళ్లి పవన్ కళ్యాణ్ తరుపున రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపి అందజేశారు. ఈ సందర్భంగా పిఠాపురం శాసన సభ్యుడిగా మాత్రమే కాకుండా, సోదరుడిగా, కుటుంబ సభ్యుడిగా ఈ కానుకలు పంపినట్లు పవన్ కళ్యాణ్ సందేశాన్ని వారికి తెలియజేశారు. ఊహించని విధంగా పవన్ కళ్యాణ్ నుంచి వచ్చిన రాఖీ పండుగ కానుకతో మహిళలు ఉద్వేగానికి గురయ్యారు. తమను అక్కాచెల్లెళ్లుగా స్వీకరించి చీరలు పంపించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. పవన్ కళ్యాణ్‌కు మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు.మరోవైపు పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో జనసేన నేతలు కూడా పలుచోట్ల రాఖీ పండగ కానుకలు అందించారు. రాష్ట్రవ్యాప్తంగా పలు నియోజకవర్గాల్లో వితంతు మహిళలకు రక్షా బంధన్ కానుకలు పంపిణీ చేశారు. వారికి ఎలాంటి సమస్య వచ్చినా జనసేన పార్టీ తరఫున అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. మరోవైపు పిఠాపురంలోని అనాథ పిల్లల కోసం పవన్ కళ్యాణ్ ఇప్పటికే తన నెల జీతం విరాళంగా అందిస్తున్నారు. అలాగే పిఠాపురంలోని ప్రైవేట్ ఎలక్ట్రీషియన్ల భద్రత కోసం కిట్లను కూడా ఇటీవల పంపిణీ చేశారు. పిఠాపురం నియోజకవర్గంలో ఏడాది కాలంలో సుమారుగా రూ.300 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. పిఠాపురం నియోజకవర్గం నుంచి రికార్డు స్థాయి మెజారిటీతో తొలిసారిగా ఎమ్మెల్యేగా గెలుపొందిన సంగతి తెలిసిందే.

# రైతులకు భారీ శుభవార్త.. నేరుగా అకౌంట్లోకి రూ.12 వేలు.. 30 ఏళ్ల పాటు..!



**హైదరాబాద్-నవభూమి:**మొక్కలను పెంచడం వల్ల పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతుంది. పెరిగిపోతున్న కాలుష్యాన్ని నియంత్రించడానికి.. మనం పీల్చే గాలి స్వచ్ఛంగా ఉండటానికి చెట్లు చాలా ముఖ్యం. ఈ వాస్తవాన్ని గుర్తించిన ప్రభుత్వం.. పచ్చదనాన్ని పెంచడానికి ఒక కొత్త ప్రణాళికను రూపొందించింది. కేవలం మొక్కలు నాటడం మాత్రమే కాకుండా.. వాటిని సంరక్షించిన వారికి ఆర్థిక సహాయం అందించాలని నిర్ణయించింది. ఈ ఆలోచనతోనే కార్బన్ క్రెడిట్ ( తెలంగాణ సౌభాగ్యం ) పథకాన్ని ప్రవేశపెట్టింది.

ఈ కొత్త పథకం ప్రకారం.. గత మూడేళ్లలో (2022, 2023, 2024) నాటిన మొక్కలు ఇప్పటికీ బతికి ఉంటే.. వాటిని సంరక్షించిన వారికి ప్రభుత్వం డబ్బులు ఇవ్వనుంది. అటు రైతులకు అయినా.. మొక్కలను సంరక్షించిన ఎవరికైనా ఈ ప్రోత్సాహం లభిస్తుంది. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయడానికి గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఈ పథకం కోసం ప్రభుత్వం ఐఓఆర్‌ఏ అనే సంస్థతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ సంస్థ మొబైల్ అప్లికేషన్ ద్వారా మొక్కల వివరాలను నమోదు చేస్తుంది.

బుల్.. పదో తరగతి బాలికతో నాలుగో పెళ్లి..!

మొక్కల రకం, వాటి పెరుగుదల, కాండం పరిమాణం వంటి వాటిని బట్టి.. మొక్కల సంఖ్యను బట్టి.. ఆ ప్లాంట్ల యజమానులకు 30 ఏళ్ల వరకు ఏటా ఆదాయం వస్తుంది. ఒక్క మునగ చెట్లకు తప్ప మిగతా అన్ని రకాల మొక్కలకు ఈ పథకం వర్తిస్తుంది. లభించే ఆదాయంలో 10 శాతం ఐఓఆర్‌ఏ సంస్థ తీసుకుంటుంది. ఈ విధంగా.. వ్యక్తిగత స్థలాలలో మొక్కలు పెంచిన వారికి, పంచాయతీలకు సుమారు ఏటా రూ.1,000 నుంచి రూ.12,000 వరకు ఆర్థిక సహాయం లభిస్తుంది. ఈ పద్ధతి వల్ల ప్రజలు మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం పట్ల మరింత ఆసక్తి చూపిస్తారని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.పచ్చదనానికి ప్రాముఖ్యత, ప్రభుత్వ లక్ష్యాలు..

ప్రభుత్వం ప్రతి సంవత్సరం భారీగా మొక్కలు నాటడానికి నిధులు ఖర్చు చేస్తున్నప్పటికీ, వాటి రక్షణ సరిగా జరగకపోవడం వల్ల చాలా మొక్కలు చనిపోతున్నాయి. ఈ సమస్యను అధిగమించడానికి, ఇప్పుడు ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఈ సంవత్సరం ప్రభుత్వం 16 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు 8 లక్షల వరకు మొక్కలు నాటారు. పచ్చదనం పెరిగితే కాలుష్యం తగ్గుతుంది, భూగర్భ జలాలు పెరుగుతాయి, వాతావరణ సమతుల్యత కూడా నెలకొంటుంది. ఈ పథకం ద్వారా మొక్కలు నాటడమే కాకుండా.. వాటిని జాగ్రత్తగా చూసుకునే బాధ్యతను కూడా ప్రజలకు

# తెలంగాణలో మరో భారీ పెట్టుబడి

**(1వపేజీ తరువాయి)**తెలంగాణలో సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో పెట్టుబడులకు సుముఖంగా ఉన్నట్టు ఎన్టీపీసీ ప్రతినిధి బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేసింది. ఎన్టీపీసీ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ గారి నేతృత్వంలోని ప్రతినిధి బృందం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రితో మర్యాదపూర్వకంగా భేటీ అయింది. రాష్ట్రంలో పునరుత్పాదక విద్యుత్ ఉత్పత్తి రంగంలో పెట్టుబడులకు ఎన్టీపీసీ సుముఖంగా ఉన్నట్లు ఈ సందర్భంగా ఆ ప్రతినిధి బృందం తెలిపింది.

**తెలంగాణలో మరో భారీ పెట్టుబడి**

తెలంగాణలో పెట్టుబడులు పెట్టడానికి ప్రముఖ ప్రభుత్వ రంగ సంస్థ ఎన్టీపీసీ ముందుకు వచ్చింది. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో సుమారు రూ.80,000 కోట్ల పెట్టుబడులు పెట్టడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఎన్టీపీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ గురుదీప్ సింగ్ నేతృత్వంలోని బృందం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలియజేసింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో ఈ ప్రతిపాదనను వారు వివరించారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన వనరుల ఉత్పత్తికి ఉన్న అవకాశాలను ఎన్టీపీసీ బృందం సీఎంకు వివరించింది.

**ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు, ప్రభుత్వ సహకారం..**

ఫ్లోటింగ్ సోలార్ (నీటిపై తేలియాడే సౌర విద్యుత్ ప్లాంట్లు) ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో దాదాపు 6,700 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందని ఎన్టీపీసీ అధికారులు తెలిపారు. ఇటువంటి భారీ పెట్టుబడులు రాష్ట్రానికి ఎంతో మేలు చేస్తాయని భావించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్టీపీసీకి అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ పెట్టుబడులు రావడం వల్ల రాష్ట్రంలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం పెరుగుతుంది. అంతేకాకుండా పర్యావరణ పరిరక్షణకు, కొత్త ఉద్యోగాల కల్పనకు కూడా ఈ ప్రాజెక్టులు దోహదపడతాయి. ముఖ్యంగా.. ఫ్లోటింగ్ సోలార్ ప్రాజెక్టులు భూమిని వినియోగించుకోకుండా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఇది భూమి కొరత ఉన్న ప్రాంతాలకు ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ ప్లాంట్ల ఏర్పాటుకు రాష్ట్రంలోని పెద్ద రిజర్వాయర్లు, జలాశయాలు అనుకూలంగా ఉంటాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం తన విద్యుత్ అవసరాల కోసం థర్మల్, జల విద్యుత్ పై ఆధారపడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో వేగంగా పెరుగుతున్న జనాభా, వ్యవసాయ భూముల విస్తీర్ణం, పారిశ్రామిక, సేవా రంగాల వృద్ధి కారణంగా విద్యుత్ వినియోగం రోజురోజుకు పెరుగుతోంది. అయితే.. ఈ పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడానికి థర్మల్ విద్యుత్ కేంద్రాలపై ఎక్కువగా ఆధారపడుతోంది.

**థర్మల్ విద్యుత్ కేంద్రాలు..**

థర్మల్ విద్యుత్ కేంద్రాలు బొగ్గు, సహజ వాయువు, డీజిల్ వంటి ఇంధనాలను ఉపయోగించి విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తాయి. ఈ కేంద్రాలలో ఇంధనాన్ని మండించి, దాని ద్వారా వచ్చే వేడితో నీటిని ఆవిరిగా మార్చి, ఆ ఆవిరి ఒత్తిడితో టర్బైన్‌లను తిప్పి విద్యుత్‌ను తయారు చేస్తారు. తెలంగాణలో పలు థర్మల్ విద్యుత్ కేంద్రాలు పనిచేస్తున్నాయి. అందులో కొన్ని ఇప్పటికే వాడుకలో ఉండగా.. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి.

## కేసీఆర్‌కు రాఖీ కట్టిన సోదరీమణులు..



**హైదరాబాద్-నవభూమి:** బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు.. ఆయన సోదరీమణులు రాఖీ కట్టారు. రక్షా బంధన్ సందర్భంగా కేసీఆర్ అక్కలు లక్ష్మీబాయి, జయమ్మ.. చెల్లెలు వినోదమ్మ ఆయనకు రాఖీ కట్టారు. ఏటా రాఖీ పండగ రోజు కేసీఆర్‌కు ఆయన సోదరీమణులు రాఖీలు కడుతూనే ఉన్నారు. ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్‌కు వెళ్లిన ఆయన సోదరీమణులు.. రక్షాబంధన్ వేడుకలు జరుపుకున్నారు. కేసీఆర్‌కు హారతి పట్టి, రాఖీలు కట్టి, మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా కేసీఆర్ తన సోదరీమణుల కాళ్లు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నారు.

## 5 పాక్ యుద్ధ విమానాలు కూల్చేశాం

**(1వపేజీ తరువాయి)**కూల్చివేసిన భారీ విమానం ఒక ఎయిర్‌బోర్న్ వార్నింగ్ అండ్ కంట్రోల్ సిస్టమ్‌లేదా ఎలక్ట్రానిక్ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫామ్ అయి ఉండొచ్చని భావిస్తున్నట్లు భారత వైమానిక దళాధిపతి ఏపీ సింగ్ స్పష్టం చేశారు. ఇలాంటి అత్యంత కీలకమైన విమానాన్ని ధ్వంసం చేయడం వల్ల.. పాకిస్తాన్ ఎయిర్‌ఫోర్స్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**ఆపరేషన్ సిందూర్.. ముందే హింట్ ఇచ్చిన ఆర్మీ**

భారత సైన్యం.. పాకిస్తాన్ బహవల్పూర్‌లో ఉన్న జైషే మహ్మద్ హెడ్ క్వార్టర్స్‌ను ధ్వంసం చేశాయని వెల్లడించిన ఏపీ సింగ్.. వాటికి సంబంధించిన శాటిలైట్ చిత్రాలను కూడా చూపించారు. దాడులకు ముందు ఎలా ఉన్నాయో.. దాడులు చేసిన తర్వాత ఆ భవనాలు ఎంతలా ధ్వంసం అయ్యాయో కళ్లకు కట్టినట్లు చూపించారు. ఉగ్రస్థావరాలను పక్కాగా టార్గెట్ చేసుకుని జరిపిన దాడుల్లో.. పక్కనే ఉన్న ఇతర భవనాలకు ఎలాంటి నష్టం జరగకుండా చూసుకున్నట్లు తెలిపారు.జమ్మూ కాశ్మీర్‌లోని అనంతనాగ్ జిల్లా పహల్గామ్ వద్ద ఏప్రిల్ 22వ తేదీన జైషే మహ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఉగ్రదాడిలో 26 మంది అమాయక పర్యాటకులు ప్రాణాలు కోల్పోవడం.. దేశవ్యాప్తంగానే కాకుండా పలు దేశాల్లో తీవ్ర ఆగ్రహావేశాలు వెల్లువెత్తాయి. ఈ పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా.. భారత సైన్యం మే 7వ తేదీన ఆపరేషన్ సిందూర్ మొదలుపెట్టి.. పాకిస్తాన్‌పై విరుచుకుపడింది. ఈ దాడుల్లో పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని మొత్తం 9 ఉగ్రవాద శిబిరాలను టార్గెట్ చేసుకుని దాడులు జరిపింది. ఈ దాడుల్లో సుమారు 100 మందికి పైగా టెర్రరిస్ట్‌లను మట్టుబెట్టినట్లు కేంద్ర ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

## రూ. 1,50,590 కోట్లకు పెరిగిన భారత రక్షణ రంగ ఉత్పత్తులు

**(1వపేజీ తరువాయి)**రంగం 23 శాతం వాటాను కలిగి ఉంది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో 21 శాతం నుండి 2024-25 ఆర్థిక సంవత్సరంలో 23 శాతానికి పెరిగిన ప్రైవేట్ రంగం వాటా, దేశ రక్షణ పర్యావరణ వ్యవస్థలో తన పాత్రను వెల్లడిచేస్తుంది.%×అంఋు-నవటవఅవెవ-జూతీశీంబవ్గిఅశీఅ-1.యజూస్త్ర%గత దశాబ్దంలో విధాన సంస్కరణలు, వ్యాపార సౌలభ్యాన్ని మెరుగుపరచడం, స్వదేశీ తయారీపై వ్యూహాత్మక ముందుచూపు కారణంగా రక్షణ పరిశ్రమలోని ప్రభుత్వ, ప్రైవేట్ విభాగాలు రెండూ స్థిరమైన వృద్ధిని ప్రదర్శించాయి. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రైవేట్ రంగ మొత్తం ఉత్పత్తి వరుసగా 16 శాతం ఇంకా 28 శాతం మేర పెరగడమే దీనికి నిదర్శనం.

## బాలకృష్ణకు రాఖీ కట్టిన పురందేశ్వరి

**(1వపేజీ తరువాయి)**సోదరానుబంధం ఎంతో ప్రత్యేకం. రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, తన సోదరుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణకు రాఖీ కట్టి తన ప్రేమను చాటుకున్నారు. ఈ అపురూప ఘట్టం వారిద్దరి మధ్య ఉన్న బలమైన అనుబంధానికి నిదర్శనంగా నిలిచింది.రక్షాబంధన్ సందర్భంగా పురందేశ్వరి సోషల్ మీడియా వేదికగా ఒక భావోద్వేగ సందేశాన్ని పంచుకున్నారు. "ఈ రోజు నాకు ఎంతో ఇష్టమైన రక్షాబంధన్. నా తమ్ముడి చేతికి రాఖీ కట్టి, అతను సంపూర్ణ ఆరోగ్యంతో, సంతోషంగా ఉండాలని, అతని కలలన్నీ నెరవేరాలని మనస్ఫూర్తిగా ప్రార్థించాను" అని ఆమె పేర్కొన్నారు. తన జీవితంలోని ప్రతి దశలోనూ సోదరులు తనకు రక్షణ కవచంలా, మంచి స్నేహితుల్లా నిలిచారని ఆమె గుర్తుచేసుకున్నారు."మీరందరూ మంచి ఆరోగ్యంతో, మీ కలలను సాకారం చేసుకునే శక్తితో, ప్రతి అడుగులోనూ అపారమైన శ్రేయస్సుతో వర్ధిల్లాలని కోరుకుంటున్నాను. మనం కలిసి పంచుకున్న ప్రతి జ్ఞాపకం నాకు అమూల్యమైనది. భవిష్యత్తులో కూడా మన బంధం ఇలాగే నవ్వులతో, ప్రేమతో కొనసాగాలని ఆశిస్తున్నాను" అని పురందేశ్వరి తన మనసులోని మాటను పంచుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ ఆమె రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు.


## మళ్లీ జన్మంటూ ఉంటే ఇక్కడే పుడతా :చంద్రబాబు

**(1వపేజీ తరువాయి)**ప్రజల మనస్తత్వం తనను ఆకర్షించాయని తెలిపారు. "మళ్లీ జన్మ ఉంటే ఈ ఏజెన్సీలోనే పుట్టాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. గిరిజనుల సహజ నైపుణ్యం, సామర్థ్యాలను ప్రశంసిస్తూ, వారి అభివృద్ధి ద్వారానే రాష్ట్రం సంపూర్ణ వికాసం సాధ్యమని ఆయన పేర్కొన్నారు.గిరిజన ప్రాంతాల అభివృద్ధికి మొదటి నుంచి ప్రాధాన్యత ఇచ్చిన నాయకుడిగా ఎన్టీఆర్‌ను గుర్తు చేస్తూ, ఆ దిశగా తమ ప్రభుత్వం కృషి కొనసాగిస్తుందని చంద్రబాబు తెలిపారు.ఏజెన్సీలోని 1,483 గిరిజన గూడేలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు రూ. 2,850 కోట్లు మంజూరు చేస్తున్నామని చంద్రబాబు ప్రకటించారు. జలజీవన్ మిషన్ కింద ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందిస్తామని, దీని కోసం రూ. 220 కోట్లతో పనులు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలను మెరుగుపరిచేందుకు రూ. 482 కోట్ల వ్యయంతో ఐదు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. వీటితో పాటు పాడేరు, రంపచోడవరం, శ్రీశైలం ఐటీడీఏల పరిధిలోనూ ఆసుపత్రులు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.జీవో నంబర్ 3 రద్దు కావడానికి గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని చంద్రబాబు ఆరోపించారు. తమ హయాంలో గిరిజన యువతకు న్యాయం చేసేందుకు రాజ్యాంగంలోని ఐదవ షెడ్యూల్ ఆధారంగా జీవో తెచ్చామని, కానీ గత ప్రభుత్వం కోర్టులో సరిగ్గా వాదనలు వినిపించలేకపోయిందని విమర్శించారు. న్యాయపరమైన అంశాలను పరిశీలించి, సాధ్యమైనంత త్వరగా ఈ జీవోను పునరుద్ధరించి గిరిజనులకు న్యాయం చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు.ఏజెన్సీ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసేందుకు అరకు కాఫీకి ప్రపంచవ్యాప్తంగా బ్రాండింగ్ కల్పిస్తామని చంద్రబాబు తెలిపారు. కాఫీ, మిరియాలు, పసుపు వంటి ఆర్గానిక్ ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి ధర లభించేలా చూస్తామన్నారు. వెదురు ఉత్పత్తుల ద్వారా 5 వేల మంది గిరిజన మహిళలకు ఏడాదికి లక్ష రూపాయల ఆదాయం వచ్చేలా ప్రత్యేక ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టినట్లు చెప్పారు. టూరిజం హబ్స్‌గా ఏజెన్సీ ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని, యువతకు ఇక్కడే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ పథకాలైన పెన్షన్ల పెంపు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తల్లికి వందనం వంటివి ఇప్పటికే అమలు చేస్తున్నామని గుర్తుచేశారు. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం తనకు రెండు కళ్ల వంటివని, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు అన్ని చర్యలు తీసుకుంటానని చంద్రబాబు స్పష్టం చేశారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
3
హైదరాబాద్
ఆదివారం
10 । ఆగస్టు । 2025



# రాఖీ సినిమా లెవెల్లో మేయర్ క్రేజ్.. ఏకంగా 20వేల రాఖీలతో రికార్డ్..





**హైదరాబాద్-నవభూమి:** జూనియర్ ఎన్టీఆర్ హీరోగా.. కృష్ణ వంశీ డైరెక్షన్‌లో వచ్చిన 'రాఖీ' సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఈ సినిమాలో జూనియర్ ఎన్టీఆర్ చేతి నిండా రాఖీలు కట్టించుకుంటాడు. ఎవరైనా చేతినిండా రాఖీలతో కనిపిస్తే.. రాఖీ సినిమాలోని ఎన్టీఆర్‌నే గుర్తు చేస్తు ఉంటారు. ఇదంతా ఎందుకు చెబుతున్నానంటే.. ఓ మేయర్ చేతినిండా రాఖీలు కట్టించుకుని రికార్డు సృష్టించాడు. ఏకంగా 20 వేల రాఖీలు కట్టించుకుని జూనియర్ ఎన్టీఆర్‌ను మించిపోయాడు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. ఉత్తర ప్రదేశ్, బరేలీ మేయర్ డాక్టర్ ఉమేష్ గౌతమ్ రక్షా బంధన్‌ను పురస్కరించుకుని మహిళలతో రాఖీలు కట్టించుకుంటూ ఉన్నారు. గత మూడు రోజుల నుంచి నగరంతో పాటు చుట్టు పక్కల ప్రాంతాలనుంచి కూడా ఆయనకు రాఖీలు కట్టడానికి మహిళలు వస్తున్నారు. గత మూడు రోజుల్లో ఆయన ఏకంగా 20 వేల మంది మహిళలతో రాఖీలు కట్టించుకున్నారు. ఎక్కువ రాఖీలు కట్టించుకున్న వ్యక్తిగా రికార్డు సైతం సృష్టించారు. రాఖీలు కట్టిన మహిళలకు రిటర్న్ గిఫ్ట్‌గా హామీలు ఇచ్చారు. స్పెషల్ హెల్త్ కార్డ్ ద్వారా మిషన్ హస్పిటల్‌లో ఉచిత వైద్యం అందిస్తానని అన్నారు. ఇంటర్ మీడియట్ వరకు ఇచిత విద్యను అందిస్తానని చెప్పారు. రేషన్ కార్డులు లేని వారికి కూడా నెల నెలా రేషన్ అందిస్తానని హామీ ఇచ్చారు. తన చెల్లెళ్ల సంక్షేమమే తన కర్తవ్యం అని ఆయన అన్నారు. రాఖీలు కడుతున్న సమయంలో అన్నదమ్ములు లేని కొందరు మహిళలు ఎమోషనల్ అయ్యారు. ఉమేష్‌ను తమ సొంత సోదరుడిగా భావిస్తామని చెప్పారు. దీంతో ఉమేష్ కూడా ఎమోషనల్ అయ్యారు.

# రాహుల్ గాంధీకి మద్దతుగా శరద్ పవార్.. ఓట్ల చోరీపై ఈసీ సమీక్షించాలని సూచన




**న్యూఢిల్లీ-నవభూమి:** దేశ రాజకీయాల్లో గత కొన్ని రోజులుగా ఊహించని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ప్రధా నంగా మహారాష్ట్ర రాజకీయాల్లో అనేక మార్పులు కనిపిస్తున్నాయి. ఈ క్రమంలోనే నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శరద్ పవార్ తాజాగా రాహుల్ గాంధీకి మద్దతుగా నిలిచారు. రాహుల్ గాంధీ ఇటీవల ఓ ప్రెజెంటేషన్ ద్వారా ఓట్ల దొంగతనం, ఫేక్ ఓటర్ల లిస్ట్ గురించి ప్రస్తావించారు. దీనిపై శరద్ పవార్ తనదైన శైలిలో స్పందించారు. ఈ విషయాన్ని భారత ఎన్నికల కమిషన్ సమగ్రంగా పరిశీలించాలని, ఇది చిన్న విషయం కాదన్నారు. వాటిలో కర్ణాటక, మహారాష్ట్రలలో ఎన్నికలు లేకపోయినా, దేశవ్యాప్తంగా పద్ధతిగా జరిగే ఎన్నికల మీద ఇలాంటి అంశాలు ప్రభావం చూపుతాయని ఆయన హెచ్చరించారు. రాహుల్ గాంధీ ఈ విషయాలను ప్రస్తావించే ముందు స్పష్టమైన అధ్యయనం చేశారని పవార్ పేర్కొన్నారు. ఈ విషయాన్ని ఎన్నికల సంఘం సీరియస్‌గా తీసుకుని దర్యాప్తు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దీంతోపాటు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇండియాపై తిరిగి 25% నుంచి 50% వరకు దిగుమతి సుంకాలు పెంచే ప్రతిపాదన చేయడం పట్ల శరద్ పవార్ ఆందోళన వ్యక్తం చేశారు. ఇది భారత్‌పై ఒత్తిడి తేవాలనే ప్రయత్నం అని ఆయన పేర్కొన్నారు. విదేశాంగ విధానాల్లో మన దేశం ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలపై కూడా ఆయన స్వరం పెంచారు. పాకిస్తాన్ శత్రువులా మారింది, నేపాల్, బంగ్లాదేశ్, శ్రీలంకతో సంబంధాలు అంత మంచిగా లేవన్నారు. మనం ఈ సంబంధాలను మెరుగుపరచుకోవాలన్నారు. ప్రధాని మోదీ ఈ విషయాలను పట్టించుకోవాలని పవార్ హితవు పలికారు. అజిత్ పవార్‌తో శరద్ పవార్ కలిసి కనిపించడం, ప్రత్యేకించి కుటుంబ వేడుకల్లో కలసి కనిపించడం రాజకీయంగా కొత్త చర్చకు తావిచ్చింది. ఇటీవల ముంబైలో జరిగిన యుగేంద్ర పవార్ నిశ్చితార్థ వేడుకలో శరద్ పవార్, అజిత్ పవార్ ఇద్దరూ కలిసి పాల్గొన్నారు. దీంతో శివసేన బీజేపీ కూట మికి శరద్ పవార్ మద్దతు ఇవ్వబోతున్నారా? అనే చర్చ మొదలైంది. కానీ శరద్ పవార్ తన పాత ధోరణి గురించి స్పష్టం చేశారు. బీజేపీ నేతృత్వంలోని కూటమికి ఎప్పటికీ మద్దతు ఇవ్వనని, రాజకీయాల్లో తన సిద్ధాంతాలకే కట్టుబడి ఉంటానని మరోసారి గుర్తు చేశారు.

# రాఖీ పండుగ రోజు అద్భుతమైన గిఫ్ట్.. అన్నకు ప్రాణదానం..



**రాజ్‌కోట్-నవభూమి:** సాధారణంగా రాఖీ పండుగ రోజు రాఖీ కట్టిన వెంటనే 'నాకేమి స్తున్నావ్?' అని సోదరీమణులు, సోదరుల్ని అడుగుతుంటారు. కానీ, గుజరాత్‌కు చెందిన ఓ చెల్లి మాత్రం.. రాఖీ పండుగ రోజున అన్న ప్రాణాలు నిలిపే అద్భుతమైన గిఫ్ట్ ఇచ్చింది. తన రెండు కిడ్నీలలోంచి ఓ కిడ్నీని అన్నకు దానం చేసింది. చావు బ్రతుకుల మధ్య ఉన్న అన్నను కాపాడుకుంది. రాఖీ పండుగ రోజు ఎంతో సంతోషంగా అన్నకు రాఖీ కట్టింది. ఆస్తుల కోసం అన్నలతో యుద్ధానికి దిగుతున్న చెల్లెళ్లు ఉన్న ఈ కాలంలో ఈ చెల్లి స్టోరీ అందర్నీ ఆలోచింపజేస్తోంది. సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళితే.. రాజ్‌కోట్ జిల్లా, జెత్‌పూర్‌కు చెందిన 53 ఏళ్ల పవన్ కుమార్ బంక్ర గత కొన్నేళ్ల నుంచి కిడ్నీల సమస్యతో బాధపడుతున్నారు. ఆయన రెండు కిడ్నీలు చెడిపోవటంతో దయాలసిస్‌తో కాలం గడుపుతున్నారు. వీలైనంత త్వరగా కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్ చేయించుకోకపోతే ప్రాణాలకు ప్రమాదమని డాక్టర్లు తేల్చి చెప్పారు. ఈ నేపథ్యంలో కుటుంబసభ్యులు కిడ్నీ ఇవ్వడానికి ప్రయత్నించారు. భార్య, పిల్లల కిడ్నీలు ఆయనకు సెట్ అవ్వలేదు. పవన్ కుటుంబం దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. ఈ నేపథ్యంలో పవన్ చెల్లెలు 46 ఏళ్ల బబిత అగర్వాల్ ఏ మాత్రం ఆలోచించకుండా కిడ్నీ ఇవ్వడానికి ముందుకు వచ్చింది. డాక్టర్లు ఆమెకు పరీక్షలు చేశారు. ఆమె కిడ్నీలు సరిపోతాయని తేలింది. జులై 29వ తేదీన సర్జరీ జరిగింది. విజయవంతంగా బబిత కిడ్నీని పవన్‌కు అమర్చారు. వారంలోనే ఇద్దరూ కోలుకున్నారు. రాఖీ పండుగను పురస్కరించుకుని బబిత తన అన్నకు రాఖీ కట్టింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 'నాకు నా అన్న కావాలి. అతడికి కిడ్నీ అవసరం అయితే.. అది ఇవ్వటం నా ధర్మం' అని అంది. అన్న కోసం కిడ్నీ ఇచ్చిన ఈ చెల్లెలి స్టోరీ పలువురిని కంటతడి పెట్టిస్తోంది.

# ఒకే అమ్మాయితో పెళ్లి.. అసలు సంగతి చెప్పిన అన్నదమ్ములు



**షిల్లాయ్-నవభూమి:** అన్నదమ్ములు ఒకే అమ్మాయిని పెళ్లి చేసుకోవటంపై సోషల్ మీడియాలో రచ్చ మొదలైంది. కొంతమంది కపిల్, ప్రదీప్‌లను టార్గెట్ చేసి బూతులు తిట్టడం మొదలెట్టారు. సోషల్ మీడియాలో విమర్శలు ఎక్కువవటంతో అన్నదమ్ములు ఇద్దరూ స్పందించారు. హిమాచల్ ప్రదేశ్, షిల్లాయ్ ప్రాంతానికి చెందిన అన్నదమ్ములు కపిల్, ప్రదీప్‌లు ఒకే అమ్మాయిని పెళ్లి చేసుకున్న సంగతి తెలిసిందే. కున్హాత్ గ్రామానికి చెందిన సునిత చౌహాన్ అనే యువతితో 20 రోజుల క్రితం వీరి పెళ్లి అయింది. హత్తి తెగలో వందల ఏళ్లుగా అన్నదమ్ములు ఒకే అమ్మాయిని పెళ్లి చేసుకునే ఆచారం ఉంది. వందల ఏళ్ల ఆచారాన్ని గౌరవిస్తూ జులై 12వ తేదీన కపిల్, ప్రదీప్‌లు సునీతను పెళ్లి చేసుకున్నారు. వీరి పెళ్లి దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే విమర్శలు సైతం మొదలయ్యాయి. అన్నదమ్ములు ఒకే అమ్మాయిని పెళ్లి చేసుకోవటంపై సోషల్ మీడియాలో రచ్చ మొదలైంది. కొంతమంది కపిల్, ప్రదీప్‌లను టార్గెట్ చేసి బూతులు తిట్టడం మొదలెట్టారు. సోషల్ మీడియాలో విమర్శలు ఎక్కువవటంతో అన్నదమ్ములు ఇద్దరూ స్పందించారు. ఈ మేరకు తమ ఫేస్‌బుక్ ఖాతాలో ఓ పోస్టుపెట్టారు. ఆ పోస్టులో.. 'కొంతమంది మమ్మల్ని సోషల్ మీడియాలో బూతులు తిడుతున్నారు. మేము వాటిని లెక్కచేయము. జోడీ ధర మా ప్రాంతంలోనే కాదు.. జౌన్సర్ బవర్, ఉత్తరాఖండ్‌లలో కూడా ఉంది. మా ఆచారాల గురించి ఏమీ తెలియకుండానే కొంతమంది కామెంట్లు చేస్తున్నారు. అందరి అంగీకారంతోటే ఈ పెళ్లి జరిగింది. హెడ్ లైన్స్‌లో నిలబడ్డానికి మేము పెళ్లి చేసుకోలేదు. ఎప్పటికీ కలిసి ఉండటం.. ఒకరిని ఒకరు ప్రేమించుకోవటమే ఈ పెళ్లి ఉద్దేశ్యం.

# మతం దాచి పెళ్లి చేసుకుంటే 10 ఏళ్ల జైలు శిక్ష



**చండీఘర్-నవభూమి:** వ్యక్తుల మతస్వేచ్ఛ, మతాంతర వివాహాలు, మత మార్పిడులకు సంబంధించి.. హర్యానాలోని బీజేపీ ప్రభుత్వం తాజాగా సంచలన ఆదేశాలు వెలువరించింది. మతమార్పిడుల నిరోధక చట్టం 2022 ప్రకారం.. మతాన్ని దాచి, మతం చెప్పకుండా.. పెళ్లి చేసుకునేవారిని కఠినంగా శిక్షించాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే మతమార్పిళ్ల నిరోధక చట్టం 2022 అమలుకు సంబంధించి.. దాన్ని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని హర్యానాలోని అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలోనే మతాంతర వివాహాలపైనా నాయబ్ సింగ్ సైనీ ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. వ్యక్తులు తమకు ఇష్టం వచ్చిన మతాన్ని స్వీకరించవచ్చని పేర్కొన్న హర్యానా ప్రభుత్వం .. కానీ బలవంతంగా మతం మార్చడాన్ని తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ నేపథ్యంలోనే పెళ్లి కోసం మాత్రమే జరిగే మతమార్పిడిని ఈ మతమార్పిడుల నిరోధక చట్టం 2022 నిరోధిస్తుందని స్పష్టం చేసింది. ఒకవేళ ఈ నిబంధనను ఎవరైనా అతిక్రమిస్తే 10 ఏళ్ల వరకు జైలు శిక్షతోపాటు రూ.4 లక్షల వరకు జరిమానా విధించనున్నట్లు తేల్చి చెప్పింది. ఈ చట్టం ప్రకారం మతం మారాలి అనుకునేవారు మతమార్పిడి కోసం సంబంధిత అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని.. ఆ తర్వాత నిర్ణీత గడువు వరకు వేచి చూడాల్సి ఉంటుందని హర్యానా సర్కార్ వెల్లడించింది. మోసపూరితంగా, బలవంతంగా చేసే మతమార్పిళ్లను రద్దు చేయనున్నట్లు తెలిపింది. వ్యక్తులకు ఉన్న మతస్వేచ్ఛను అడ్డుకోవడం తమ ప్రభుత్వ ఉద్దేశం కాదని.. అయితే ఈ కారణాన్ని చూపించి జరిగే చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను నిరోధించడమే లక్ష్యమని స్పష్టం చేసింది. ఇలాంటి కఠిన చట్టాలను పక్కాగా అమలు చేయడం వల్ల.. ఉద్దేశపూర్వకంగా జరిపే మత మార్పిడులకు అడ్డుకట్ట వేయవచ్చని హర్యానా సర్కార్ తేల్చి చెప్పింది.

# ఉగ్రవాదుల ఏరివేతకు ఆపరేషన్ అఖాల్.. జమ్మూ కాశ్మీర్ ఎన్‌కౌంటర్‌లో అమరులైన ఇద్దరు జవాన్లు



**కుల్గాం-నవభూమి:** రాఖీ పండగ వేళ జమ్మూ కాశ్మీర్‌లో ఎన్‌కౌంటర్ జరిగింది. కుల్గాం ప్రాంతంలో జరిగిన ఎదురుకాల్పుల్లో ఇద్దరు జవాన్లు అమరులు అయ్యారు. శుక్రవారం అర్ధరాత్రి టెర్రరిస్ట్‌లు, భద్రతా బలగాల మధ్య కాల్పులు చోటు చేసుకున్నాయి. ఉగ్రవాదులను ఏరివేయడమే లక్ష్యంగా భద్రతా బలగాలు సైనిక ఆపరేషన్ చేపట్టగా.. ఈ ఘటన జరిగింది. అటవీ ప్రాంతంలో ఉగ్రవాదులు క్యాంపులు ఏర్పాటు చేసుకున్నట్లు భద్రతా బలగాలకు పక్కా సమాచారం అందడంతో రంగంలోకి దిగి.. అక్కడ ఆపరేషన్ ప్రారంభించారు. ఈ క్రమంలోనే భద్రతా బలగాలకు ఉగ్రవాదులు తారసపడ్డారు. ఈ నేపథ్యంలోనే భద్రతా బలగాలు, ఉగ్రవాదులకు ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఇద్దరు సైనికులు ప్రాణాలు కోల్పోయారు. కుల్గాంలోని ఇక్కడి దట్టమైన అటవీ ప్రాంతంలో ముగ్గురు ఉగ్రవాదులు ఉన్నారని.. అక్కడ వారు రహస్యంగా స్థావరాలను ఏర్పాటు చేసుకుని.. నివసిస్తున్నట్లు సైన్యానికి పక్కా సమాచారం అందింది. దీంతో రంగంలోకి దిగిన భద్రతా దళాలు.. ఆ అటవీ ప్రాంతాన్ని మొత్తం చుట్టుముట్టి కాల్పులు చేశాయి. అటు ఉగ్రవాదులు కూడా ఎదురుకాల్పులకు దిగడంతో.. ఇద్దరు సైనికులు చనిపోగా.. మరో ఇద్దరు సైనికులు గాయాలపాలయ్యారు. లాన్స్‌నాయక్ ప్రీత్‌పాల్ సింగ్, సిపాయి హర్మిందర్‌సింగ్‌లు అమరులైనట్లు చినార్ కార్ప్స్ వెల్లడించింది. ఇక అటవీ ప్రాంతంలో దాగి ఉన్న ఉగ్రవాదుల కోసం ఇంకా ఆపరేషన్ కొనసాగుతున్నట్లు తెలిపింది. ఇక.. ఉగ్రవాదులు దాగి ఉన్నారని వచ్చిన నిఘా సమాచారంతో ఈనెల 1వ తేదీన అఖల్ గ్రామ చుట్టుపక్కల.. 'ఆపరేషన్ అఖాల్' పేరుతో భద్రత బలగాలు ఒక సైనిక ఆపరేషన్ చేపట్టగా.. అది తొమ్మిదో రోజుకు చేరింది. ఇప్పటికే ఈ ఆపరేషన్‌లో భాగంగా పలువురు ఉగ్రవాదులను హతమార్చారు. ఈ ఆపరేషన్‌లో కొందరు సైనికులకు గాయాలయ్యాయి.

ఆపరేషన్ అఖాల్ సందర్భంగా.. తుపాకీ శబ్దాలకు స్థానిక మహిళలు, చిన్నారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలోనే స్థానికులను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు భద్రతా బలగాలు చేస్తున్నారు. ఈ సంవత్సరం సుదీర్ఘ కాలంగా కొనసాగుతున్న యాంటీ టెర్రరిస్ట్ ఆపరేషన్ ఇదే అని భద్రతా దళాలు వెల్లడించారు.

# ఆ రాష్ట్రం దశ తిరిగింది.. 100 హెక్టార్లలో లక్షల టన్నుల పసిడి నిల్వలు..



**జబల్‌పూర్-నవభూమి:** మిగతా ప్రపంచ దేశాల సంగతి తెలియదు కానీ.. భారతీయులకు బంగారమంటే అమితమైన మోజు. పండగ, పబ్బం, ఆఖరికి ఎంత చిన్న కార్యం చేసినా సరే ఎంతో కొంత బంగారం కొనడానికి ప్రయత్నిస్తుంటారు. ఇక ఇంట్లో ఆడపిల్ల ఉంటే.. పాప పుట్టిన దగ్గర నుంచే బంగారం కొని దాస్తుంటారు. ఎంత ఎక్కువ బంగారం ఉంటే అంత విలువ, మర్యాద అని భావిస్తారు. భారతీయులతో అతంటి అనుబంధాన్ని పెనవేసుకున్న పసిడి ధరలు గత కొంత కాలంగా రాకెట్ కన్నా వేగంగా దూసుకుపోతున్నాయి. 10 గ్రాముల బంగారం ధర లక్ష రూపాయలు చేరువయ్యిందంటే పుత్తడి డిమాండ్‌ను అర్థం చేసుకోవచ్చు. మన దేశంలో బంగారం కొనుగోళ్లు భారీగా సాగుతుంటాయి. అయితే మనం విదేశాల నుంచి పసిడిని దిగుమతి చేసుకుంటాం.. కనుక ధర ఎక్కువ. అదే మన దగ్గరే బంగారం లభ్యం అయితే.. అప్పుడు పరిస్థితి ఎలా ఉండబోతుందంటే.. భారతదేశంలో బంగారం నిల్వలు గుర్తించారా అంటే అవుననే అంటున్నారు జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియాకు చెందిన జియాలజిస్టులు. దేశంలోని ఓ రాష్ట్రంలో భారీ ఎత్తున బంగారం నిల్వలు గుర్తించినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. ఆ వార్తల సారాంశం ఏంటంటే.. ఇనుప ఖనిజానికి నెలవైన మధ్యప్రదేశ్‌లో తాజాగా బంగారు నిల్వలను కూడా గుర్తించారని.. అది కూడా 100 హెక్టార్ల భూమిలో అంటూ ప్రచారం జరుగుతోంది. మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పూర్ జిల్లాలో జీఎస్ఐకు చెందిన జియాలజిస్టులు బంగారం నిక్షేపాలను గుర్తించారని.. అది కూడా గ్రాములు, కిలోగ్రాముల్లో కాకుండా.. ఏకంగా టన్నుల కొద్దీ బంగారం నిల్వలను కనుగొన్నారని వార్తలు వస్తున్నాయి. జబల్‌పూర్ జిల్లాలోని మహాగ్వాన్ కియోలరి ప్రాంతంలో దాదాపు 100 హెక్టార్ల భూమిలో లక్షల టన్నుల బంగారం నిల్వలు ఉన్నాయని గుర్తించారని సమాచారం. జీఎస్ఐ శాస్త్రవేత్తలు ఇక్కడి మట్టి నమూనాలను పరీక్షించి, రసాయన విశ్లేషణలు చేశాక ఈ విషయాన్ని నిర్ధారించారని ప్రచారం జరుగుతోంది. అలానే ఇక్కడ బంగారంతో పాటు రాగి, ఇతర విలువైన లోహాలు కూడా ఉన్నాయని తెలిపారు. దీనితో మధ్యప్రదేశ్ రాష్ట్రం మైనింగ్ రంగంలో దేశంలోనే అగ్రస్థానంలో నిలవనుందని అభిప్రాయపడుతున్నారు. అయితే జీఎస్ఐ జియాలజిస్టులు మాత్రం బంగారం నిల్వలు ఉన్నట్లు పరిశోధనల్లో తేలింది. కానీ 100 హెక్టర్ల భూమిలో అని ఎక్కడా తేలలేదు. దీనిపై మరిన్ని పరిశోధనలు చేస్తున్నాము అని తెలిపారు. మహాగ్వాన్ కియోలరి ప్రాంతంలో ఇదివరకే ఇనుము, మాంగనీసు నిల్వలను గుర్తించారు. ఇక్కడ లభించే ఖనిజాలను చైనా లాంటి దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. ఇప్పుడు బంగారం నిల్వలు కూడా బయటపడటంతో మధ్యప్రదేశ్ దశ తిరుగుతుందని భావిస్తున్నారు. జీఎస్ఐ శాస్త్రవేత్త ఒకరు మాట్లాడుతూ.. ఖనిజ నిక్షేపాల కోసం ఆ ప్రాంతంలో జరిపిన తవ్వకాల్లో భాగంగా చేసిన మట్టి నమూనా పరీక్షలు, రసాయన విశ్లేషణల ద్వారా ఇక్కడ పసిడి నిల్వలపై స్పష్టమైన అంచనాకు వచ్చాము అని జాతీయ మీడియాకు తెలిపారు.

మధ్యప్రదేశ్‌లో బంగారం నిక్షేపాలు బయటపడటం ఇదే మొదటిసారి కాదు. కొన్ని సంవత్సరాల క్రితం కత్నీ జిల్లాలో కూడా పెద్ద మొత్తంలో బంగారు నిల్వలను గుర్తించారు. ఇప్పుడు మరోసారి భారీగా బంగారం బయటపడటంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని ఆశిస్తున్నారు.

# దేశంలోనే అత్యంత పొడవైన గూడ్స్ రైలు..



**గంజ్-నవభూమి:** భారతీయ రైల్వే అరుదైన రికార్డ్ క్రియేట్ చేసింది. దేశంలోనే అతి పొడవైన గూడ్స్ రైలును రైల్వే శాఖ ప్రారంభించింది. సుమారు 4.5కిలోమీటర్ల పొడవున్న ఈ రైలు పేరు రుద్రాస్త్ర. ఆగస్టు 7న ఈ రైలు పట్టాలపై పరుగులు తీసింది. సరకు రవాణా సామర్థ్యం పెంచడమే దీని లక్ష్యం. తూర్పు మధ్య రైల్వే పరిధిలోని పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ (డీడీయూ) డివిజన్ దీన్ని విజయవంతంగా నడిపింది. రుద్రాస్త్ర రైలును గంజ్ కవాజా స్టేషన్ నుంచి పరుగులు తీయించారు. ఇది గర్వా రోడ్ స్టేషన్ వరకు అనగా 200 కిలోమీటర్ల దూరం ప్రయాణించింది. ఈ దూరాన్ని 5 గంటల్లో చేరుకుంది. ఈ రైలు పొడవు దాదాపు 4.5 కిలోమీటర్లు. భారతీయ రైల్వే చరిత్రలో ఇంత పొడవైన సరకు రవాణా రైలు పట్టాలపై పరుగులు తీయడం ఇదే మొదటిసారి. కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ఈ వీడియోను తన 'ఎక్స్' ఖాతాలో షేర్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇది దేశంలోనే అత్యంత పొడవైన రైలు అన్నారు. ఈ ట్రైన్‌ను ఆరు ఖాళీ బాక్సన్ ర్యాక్‌లను కలిపి తయారు చేశారు. ఇందులో మొత్తం 354 వ్యాగన్‌లు ఉన్నాయి. దీనిని నడపడానికి ఏడు ఇంజిన్లను ఉపయోగించారు. సగటున గంటకు 40 కిలోమీటర్ల వేగంతో ఈ రైలు ప్రయాణించింది. రుద్రస్త రైలు వల్ల సరకు రవాణాలో వేగం, సామర్థ్యం పెరుగుతుందని రైల్వే అధికారులు తెలిపారు. ఈ ఆరు సరుకు రవాణా రైళ్లను విడివిడిగా నడిపితే.. సమయం, ఖర్చు అధికమవుతాయి. విడివిడిగా నడిపితో ఇందుకోసం దీనికి వేర్వేరు సమయాలు, సిబ్బంది, మార్గాలు అవసరమవుతాయి. అదే వీటన్నింటిని కలిపి రుద్రాస్త్రగా కలిపి నడపడం వల్ల సమయం ఆదా అవుతుంది. దీని ద్వారా మరిన్ని రైళ్లను నడపడానికి అవకాశం ఉంటుందని ఈస్ట్ కోస్ట్ రైల్వే తెలిపింది.

ఇది మొదట డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ (డీఎఫ్‌సీ)పై నడిచింది. తరువాత భారతీయ రైల్వేల సాధారణ ట్రాక్‌లో గర్వా రోడ్ వైపు దాని వేగంతో కదిలింది. ఇక డీడీయూ డివిజన్ విషయానికి వస్తే.. ఇది భారతీయ రైల్వేలలో ఒక ముఖ్యమైన కేంద్రం. ఇక్కడ నుంచి ధన్‌బాద్ డివిజన్‌కు బొగ్గు, ఇతర వస్తువులను రవాణా చేస్తారు. అలానే ఈ డివిజన్‌లో గూడ్స్ రైళ్ల కోచ్‌లను తనిఖీ చేయడం, మరమ్మతు చేయడం వంటి కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహిస్తారు. ఇక్కడ కోచ్‌లను మొదట మరమ్మతులు చేస్తారు. ఆ తర్వాత రెడీ చేసిన కోచ్‌లను అన్నింటిని కలిపి రైలును లోడింగ్ కోసం పంపుతారు.

# రష్యా ఉప ప్రధానితో అజిత్ దోవల్ భేటీ.. మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు



**న్యూఢిల్లీ-నవభూమి:** జాతీయ భద్రతా సలహాదారుఅజిత్ దోవల రష్యా పర్యటన కొనసాగుతోంది. ఈ పర్యటనలో భాగంగా మొన్న రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో సమావేశమైన దోవల్.. తాజాగా ఆ దేశ ఉప ప్రధాని డెనిస్ మంతురోవ్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మిలిటరీ-సాంకేతిక ఒప్పందాలపై ద్వైపాక్షిక చర్చలు జరిపినట్లు రష్యా రాయబార కార్యాలయం ప్రకటించింది. పౌర విమానాల తయారీ, రసాయన పరిశ్రమ సహా ఇతర వ్యూహాత్మక రంగాల్లో ఉమ్మడి ప్రాజెక్టుల పురోగతిని ఇరుపక్షాలు సమీక్షించినట్లు పేర్కొంది.

కాగా, ఈనెల 7న పుతిన్‌తో దోవల్ భేటీ అయిన విషయం తెలిసిందే. క్రెమ్లిన్ వేదికగా నిర్వహించిన ఈ సమావేశంలో రష్యా భద్రతామండలి సెక్రటరీ సెర్గీ షోయిగు, క్రెమ్లిన్ సహాయకుడు యూరి ఉషకోవ్ పాల్గొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లతో భారత్‌పై అమెరికా అధిక సుంకాలు వధించిన వేళ దోవల్ మాస్కో పర్యటనకు ప్రాధాన్యత సంతరించుకుంది. మరోవైపు రష్యా అధినేత పుతిన్‌తో ప్రధాని ఫోన్‌లో మాట్లాడిన విషయం తెలిసిందే. ఈ ఏడాదిలో స్వదేశంలో భారత్, రష్యా 23వ వార్షిక సమావేశం నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పిన మోదీ.. ఉక్రెయిన్ యుద్ధం పురోగతి విషయమై రష్యా అధ్యక్షుడికి ధన్యవాదాలు తెలిపారు. 'స్నేహితుడు పుతిన్‌తో సంభాషణ సమగ్రంగా, ఉపయుక్తంగా సాగింది. ఉక్రెయిన్ యుద్ధం తాజా అప్‌డేట్స్ విషయంలో ఆయనకు ఫోన్‌లోనే ధన్యవాదాలు తెలియజేశాను. భారత్, రష్యాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పురోగతిపై కూడా ఇద్దరం చర్చించాం. అంతేకాదు రష్యాతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసుకునే విషయంలో కట్టుబడి ఉన్నామని పుతిన్‌తో చెప్పాను. ఈ ఏడాది చివర్లో పుతిన్‌ను భారత్‌కు ఆహ్వానించనున్నాను' అని మోదీ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై మరోసారి భారత్ తటస్థ వైఖరిని మోదీ స్పష్టం చేశారు. ఇరు దేశాధినేతలు చర్చించుకొని.. శాంతియుతంగా సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించారు. పుతిన్ ఈ ఏడాది చివరిలో భారత్‌ను సందర్శించనున్నారు. ప్రస్తుతం ఆయన పర్యటన తేదీలను ఖరారు చేస్తున్నట్లు మాస్కో పర్యటనలో ఉన్న భారత జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోవల్ గురువారం వెల్లడించారు. రష్యా భద్రతా మండలి కార్యదర్శి సెర్గీ షోయ్‌గుతో సమావేశమైన ధోవల్ త్వరలో జరగనున్న పుతిన్ భారత పర్యటనపై భారత ప్రభుత్వం ఎంతో ఆసక్తిగా, ఆనందంగా ఉందని చెప్పారు.

# చీతా, చేతక్ హెలికాప్టర్లకి వీడ్కోలు..200 కొత్త హెలికాప్టర్ల కోసం భారత సైన్యం ప్రయత్నాలు



**న్యూఢిల్లీ-నవభూమి:** భారత సైన్యం ఇప్పుడు ఓ కీలక నిర్ణయానికి తీసుకుంది. గత కొన్ని దశాబ్దాలుగా సేవలం దిస్తున్న చీతా, చేతక్ హెలికాప్టర్లను కొత్త టెక్నాలజీ హెలికాప్టర్లతో భర్తీ చేయడానికి భారత్ సన్నద్ధమవుతోంది. ఈ పాత హెలికాప్టర్లు 1960ల డిజైన్‌తో ఉన్నాయి. కొత్త టెక్నాలజీ, సేఫ్టీ ఫీచర్లు లేకపోవడం వల్ల చాలా సార్లు ప్రమాదాలకు గురయ్యాయి. ఈ నేపథ్యంలో, భారత సైన్యం, వాయుసేన కలిసి 200 కొత్త హెలికాప్టర్లను సమకూర్చుకోవడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాయి. చీతా, చేతక్ హెలికాప్టర్లు మన సైన్యంలో దాదాపు 350 ఉన్నాయి, కానీ వీటి డిజైన్ చాలా పాతది. ఆధునిక ఎలక్ట్రానిక్ సిస్టమ్స్, అడ్వాన్స్‌డ్ సేఫ్టీ ఫీచర్లు లేకపోవడంతో ఈ హెలికాప్టర్లు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నాయి. గతంలో జరిగిన ప్రమాదాల్లో చాలా మంది పైలట్లు, సైనికులు ప్రాణాలు కోల్పోయారు. అందుకే, ఇప్పుడు ఈ పాత హెలికాప్టర్ల స్థానంలో ఆధునిక టెక్నాలజీతో కూడిన కొత్త లైట్ హెలికాప్టర్లను తీసుకొచ్చేందుకు రక్షణ శాఖ సన్నాహాలు చేస్తోంది. భారత సైన్యం 120 రెకనైసెన్స్ అండ్ సర్వైలెన్స్ హెలికాప్టర్ల కోసం, అలాగే వాయుసేన 80 హెలికాప్టర్ల కోసం రిక్వెస్ట్ ఫర్ ఇన్ఫర్మేషన్ జారీ చేసింది. ఈ కొత్త హెలికాప్టర్లు రాత్రి, పగలు సర్వైలెన్స్ చేయగలగాలి. ప్రత్యేక మిషన్ల కోసం చిన్న సైనిక బృందాలను రవాణా చేయాలి. అంతర్గత, బాహ్య లోడ్‌లను మోసుకెళ్లగలగాలి. అలాగే దాడి హెలికాప్టర్లతో కలిసి స్కౌట్ రోల్‌లో పనిచేయగలగాలి. అంటే ఈ హెలికాప్టర్లు అనేక పనులను నిర్వహించాలని భారత సైన్యం ఆశిస్తోంది. గత రెండు దశాబ్దాలుగా ఈ చీతా, చేతక్ హెలికాప్టర్లను భర్తీ చేయాలని సైన్యం డిమాండ్ చేస్తోంది. వివిధ కారణాల వల్ల ఈ ప్రక్రియ ఆలస్యమైంది. ఇప్పుడు, రక్షణ శాఖ ఈ ప్రాజెక్టును వేగవంతం చేయడానికి సిద్ధమైంది. కొత్త హెలికాప్టర్లు తీసుకొచ్చేందుకు విక్రేతల నుంచి సమాచారం సేకరించే ప్రక్రియను ప్రారంభించారు. ఈ హెలికాప్టర్లు ఆధునిక డిజైన్, అత్యాధునిక టెక్నాలజీతో ఉండాలని, అలాగే మన సైన్యం ఆపరేషనల్ సామర్థ్యాన్ని పెంచాలని రక్షణ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. ఈ కొత్త హెలికాప్టర్లు మన సైన్యం రక్షణ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుతాయి. అత్యాధునిక సాంకేతికతతో, మెరుగైన సేఫ్టీ ఫీచర్లతో ఈ హెలికాప్టర్లు సైనికుల భద్రతకు హామీ ఇస్తాయి. అలాగే, సర్వైలెన్స్, రవాణా, దాడి మిషన్లలో మరింత సమర్థవంతంగా పనిచేయగలవు.

# కేరళలో 'మెస్సీ' మంటలు.. ప్రభుత్వానికి రాజకీయ తలనొప్పి



**తిరువనంతపురం-నవభూమి:** ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సీ, అర్జెంటీనా జాతీయ జట్టు కేరళ పర్యటన రద్దు కావడం రాష్ట్రంలో తీవ్ర రాజకీయ దుమారానికి దారితీసింది. ఒప్పందాన్ని ఉల్లంఘించింది కేరళ ప్రభుత్వమేనని అర్జెంటీనా ఫుట్‌బాల్ అసోసియేషన్ (ఏఎఫ్ఏ) నేరుగా ఆరోపించడంతో, పినరయి విజయన్ సర్కార్ రాజకీయంగా ఇరకాటంలో పడింది. కాంట్రాక్టు నిబంధనలను పాటించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని ఏఎఫ్ఏ మార్కెటింగ్ హెడ్ లియాండ్రో పీటర్సన్ సంచలన ఆరోప ణలు చేశారు. అయితే, ఈ ఆరోపణలను రాష్ట్ర క్రీడల మంత్రి వి. అబ్దురహిమాన్ ఖండించారు. ఈ పరిణామంపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ అధికార పక్షంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. 'మెస్సీ కనబడటం లేదు' అంటూ కేపీసీసీ అధ్యక్షుడు సన్నీ జోసెఫ్ ఎద్దేవా చేశారు. ఈ గందరగోళానికి క్రీడల మంత్రి స్పష్టమైన వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశా రు. 'మెస్సీ కేరళకు వస్తున్నాడు' అంటూ ప్రభుత్వం చేసిన సోషల్ మీడియా ప్రచారం పూర్తిగా బెడిసికొట్టిందని కాంగ్రెస్ ఎంపీ షఫీ పరంబిల్ విమ ర్శించారు. ఈ ప్రచారానికి ప్రజాధనాన్ని ఖర్చు చేసి ఉంటే, ఆ డబ్బును ప్రభుత్వ ఖజానాకు తిరిగి జమ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే రాహుల్ మామ్‌కూతతిల్ మాట్లాడు తూ, సీపీఐ(ఎం) పార్టీకి సరైన నాయకులు లేక మెస్సీని తమ 'స్టార్ క్యాంపెయినర్'గా వాడుకో వాలని చూసిందని ఎన్నికల సమయం లోనే ఇలాంటి అంశాలను తెరపైకి తెస్తారని ఆరోపించారు.

## బంగ్లా పయనమెటు

2024 ఆగస్టు 5న ఢాకాలో ఆ రోజు వాతావరణం కంటే రాజకీయ ఉద్రిక్తత ఎక్కువగా ఉంది. పదిహేనేళ్లపాటు బంగ్లాదేశ్‌ను ఏకపక్షంగా పాలించిన ప్రధానమంత్రి షేక్ హసీనా, తన ప్రాణాలకు ముప్పు ఏర్పడడంతో సైనిక హెలికాప్టర్‌లో నగరాన్ని విడిచి వెళ్లిపోయింది. ఢిల్లీ సమీపంలోని హిండన్ ఎయిర్ ఫోర్స్ స్టేషన్‌లో ఆమె దిగిన క్షణం, బంగ్లాదేశ్ చరిత్రలో ఒక మలుపు. లక్షలాది విద్యార్థులు, సామాన్యులు వీధుల్లోకి వచ్చి "హసీనా రాజీనామా చేయాలి" అంటూ నినాదాలు చేశారు. హసీనా రాజ్యం కేవలం రాజకీయ ప్రత్యర్థులను అణచివేసినదే కాదు, విస్తృత అవినీతి, మీడియా స్వేచ్ఛపై కట్టుదిట్టమైన నియంత్రణ, అధికారాన్ని శాశ్వతం చేసుకోవాలనే ధోరణితో గుర్తించబడింది. అయినప్పటికీ, ఆ రోజు ఆమెను తరిమివేయడం పట్ల అనేక బంగ్లాదేశీయులు గర్వించారు. ఇకపై ప్రజాస్వామ్యమే గెలుస్తుందనే నమ్మకం గాలిలో తేలింది. హసీనా పారిపోయిన వెంటనే, ఫ్రాన్స్‌లో నివసిస్తున్న నోబెల్ శాంతి బహుమతి గ్రహీత మహ్మద్ యూనిస్ ఢాకాకు చేరుకున్నారు. 2006-2007లో తాత్కాలిక ప్రభుత్వంలో ఆయన ఆర్థిక సలహాదారుగా పనిచేసిన అనుభవం ఉండటంతో, ప్రజలు ఆయనపై పెద్ద ఎత్తున ఆశలు పెట్టుకున్నారు. అంతర్జాతీయ సమాజం కూడా యూనిస్‌ను "బంగ్లాదేశ్ రక్షకుడు"గా అభివర్ణించింది. జూలై విప్లవం లక్ష్యం స్పష్టంగా ఉంది ు అవినీతి రహిత, ప్రజాస్వామ్య బంగ్లాదేశ్‌ను నిర్మించడం. యువత, ముఖ్యంగా విద్యార్థి నాయకులు, ఈ ఆశయాలతోనే వీధులలోకి వచ్చారు. కానీ ఆ ప్రారంభ ఉత్సాహం కొద్ది నెలల్లోనే వాస్తవానికి తలవంచింది. యూనిస్ తాత్కాలిక ప్రభుత్వం ప్రారంభంలో స్వేచ్ఛ, న్యాయం, సమానత్వం అనే మాటలు ఎక్కువగా చెప్పింది. కానీ అమలు విషయంలో పూర్తిగా విరుద్ధ దిశలో నడిచింది. పోలీసు వ్యవస్థను బలహీనపరచి, "విప్లవ శక్తులు" అని పిలిచిన గుంపులను వీధుల్లోకి వదిలేశారు. హిందూ సమాజంపై మతఛాందస దాడులు పెరిగాయి. వారి ఇళ్లపై దాడులు, దేవాలయాల ధ్వంసం, వ్యాపారాల దోపిడీలు విస్తృతమయ్యాయి. హసీనా జైలులో పెట్టిన మత తీవ్రవాదులు మళ్లీ విడుదలై ప్రజా జీవితంలోకి వచ్చారు. ఈ పరిణామాలు బంగ్లాదేశ్ భవిష్యత్తుపై ఆందోళన కలిగించాయి. యూనిస్ ప్రభుత్వం హసీనా వారసత్వాన్ని పూర్తిగా తొలగించడానికి విస్తృతమైన ప్రయత్నం చేసింది. బంగ్లాదేశ్ పితామహుడైన షేక్ ముజిబుర్ రహ్మాన్ విగ్రహాలను, ఆయన నివాసాన్ని కూల్చివేయడం జరిగింది. 1971 విమోచన యుద్ధంలో భారతదేశం పాత్రను పాఠ్యపుస్తకాల నుండి పూర్తిగా తొలగించారు. పాకిస్థాన్‌తో సంబంధాలను మెరుగుపరచడం ప్రధాన ఉద్దేశమై, కొత్త చరిత్ర రచన ప్రారంభమైంది. ఇందులో బంగ్లాదేశ్ ఏర్పడిన విధానం, పోరాటం లేకుండా సహజంగానే జరిగిందని చూపే ప్రయత్నం జరిగింది. ఈ మార్పులు పాకిస్థాన్‌కు అసౌకర్యం కలగకుండా జాగ్రత్తగా రూపొందించబడ్డాయి. ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించిన వందలాది పాత్రికేయులు జైలు పాలయ్యారు. మీడియా సంస్థలపై కఠినమైన సెన్సార్ విధించారు. అంతర్జాతీయ రిపోర్టర్లు కూడా బంగ్లాదేశ్ పరిస్థితిని కవర్ చేయడం కష్టంగా మారింది. హసీనా వ్యతిరేక ఉద్యమంలో ముందువరుసలో ఉన్న విద్యార్థి నాయకులు అధికారం, డబ్బు రుచిని చూసి మారిపోయారు. దోపిడీలు, బ్లాక్‌మెయిలింగ్, భూముల ఆక్రమణ వంటి అక్రమాలకు పాల్పడ్డారు. ఈ పరిస్థితి ఉద్యమం పట్ల ప్రజల విశ్వాసాన్ని కదిలించింది. మహిళల హక్కులను పరిమితం చేసే విధానాలు పెరిగాయి. విద్యా సంస్థల్లో బాలికల దుస్తుల నియంత్రణ, ఉద్యోగాల్లో మహిళలకు అవకాశాల తగ్గింపు మొదలైనవి చోటుచేసుకున్నాయి. ఆర్థిక వ్యవస్థ కూడా క్షీణించింది. వస్త్ర పరిశ్రమలో పెద్ద ఎత్తున ఉద్యోగాలు కోల్పోయారు. ఆహార ధరలు 30% పెరిగి ప్రజలను ఇబ్బందులకు గురిచేశాయి. అస్థిరత కారణంగా విదేశీ పెట్టుబడులు తగ్గిపోయాయి. దేశంలో ద్రవ్యోల్బణం పెరిగి, జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. 2025 ఆగస్టు నాటికి, యూనిస్ ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహిస్తానని ప్రకటించారు. కానీ హసీనా పార్టీకి గుర్తింపును రద్దు చేసి, ఎన్నికల్లో పోటీ చేయకుండా చేశారు. దీనితో ఆ ఎన్నికలు ప్రజాభీష్టం ప్రతిబింబిస్తాయనే నమ్మకం తగ్గిపోయింది. అయినప్పటికీ, ప్రజాస్వామ్య పునరుద్ధరణకు ఈ ఎన్నికలు ఏదో ఒక స్థాయిలో సహాయపడవచ్చని భావన ఉంది. తాత్కాలిక ప్రభుత్వానికి బదులు, ప్రజలు ఎన్నుకున్నవారు అధికారంలో ఉండటం వల్ల కొంత జవాబుదారీతనం ఏర్పడుతుంది. కానీ ఎన్నికలు నిష్పాక్షికంగా జరగకపోతే, అది మరొక అస్థిరతకు దారి తీసే అవకాశం ఉంది. జూలై విప్లవం లక్ష్యం ఒక నియంతను గద్దెదించడం మాత్రమే కాదు, న్యాయ పరమైన, సమానతా ప్రాతిపదికన ఉన్న ప్రజాస్వామ్యాన్ని నిర్మించడం కూడా. కానీ ఏడాది తర్వాత పరిస్థితి చూస్తే, హసీనా తరిమివేతతోనే విప్లవం పూర్తయిందని అనిపిస్తోంది. అసలు పోరాటం ఇప్పుడు మొదలవు తుంది బంగ్లాదేశ్‌ను మతఛాందసత్వం మరియు రాజకీయ దుర్వినియోగం నుండి రక్షించడం కోసం. గత ఏడాది కాలం ఇచ్చిన పాఠం ఒక్కటే: వ్యక్తులను గద్దెదించడం కంటే వ్యవస్థను మార్చడం చాలా కష్టం.

# ఆదివాసీలపై హత్యాకాండ ఆపాలి



**నిన్నటి సంచిక తరువాయి..**

కానీ ఇక్కడున్న ఆదివాసులు జల్, జంగిల్, జమీన్పై ఆదివాసులకే హక్కు ఉందని పోరాటం ద్వారా చేస్తున్నారు. రాజ్యాంగం, చట్టాలు కూడా వారికి అనుకూలంగానే ఉన్నాయి. 1996లో వచ్చినటువంటి పేసా చట్టం గ్రామ సభల తీర్మానమే అంతిమంగా చెబుతూ అడవిపై ఆదివాసులదే హక్కు ఉందని బలంగా ప్రకటిస్తున్నది. కార్పొరేట్ల అభివృద్ధి కోసం దేశ మూలవాసులైన ఆదివాసులను, అదే విధంగా ప్రజాస్వామ్య విఫలతలోంచే తప్పనిసరై సాయుధ పోరాటం చేస్తున్న విప్లవకారులను పూర్తిగా అంతమొందించైనా సరే కార్పొరేట్లకు ఖనిజ సంపదను అప్పగించాలని ప్రభుత్వం నిరంకుశంగా వ్యవహరిస్తున్నది. కారణాలు లేకుండా ఏదీ జరగదు కదా. ఈ హత్యాకాండకు ఒక ముఖ్యమైన కారణం ఉంది. బస్తర్లో, మిగతా మధ్య భారతదేశంలో, అడవుల్లో కోటానుకోట్ల రూపాయల విలువైన ఖనిజాలు ఉన్నాయి. ఆదివాసుల గూడేల కింద, వాళ్లు సాగు చేసుకుంటున్న పొలాల్లో, కొండల్లో లెక్కలేనంత సంపద ఉన్నది. దాన్ని తొవ్వుకోడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అదాని, అంబాని, వేదాంత వంటి కంపెనీలకు అనుమతి ఇచ్చింది. దేశంలోని భూమి, నదులు, సముద్ర తీరాలు అన్నిటినీ వాళ్లు ఆక్రమించుకుంటున్నారు. అడవుల్లోని ఆదివాసుల కాళ్ల కింద ఉన్న సహజ వనరుల మీద కూడా ఈ కార్పొరేట్ల కన్నుపడింది. వాళ్లు అక్కడికి వెళ్లి గనులు తవ్వుకోడాన్ని ఆదివాసులు అడ్డుకుంటున్నారు. అక్కడ గనులు తవ్వితే వాళ్ల ఊళ్లు, పొలాలు ధ్వంసమైపోతాయి. అడవుల్ని వదిలేసి బైటికి వెళ్లిపోవాల్సి వస్తుంది. అక్కడున్న ఖనిజాలు, చెట్లు, వాగులు వంకలు



ఆదివాసులవే కాదు, మన దేశ ప్రజలందరివీ. అడవిలో ఉన్నప్పటికీ మనందరికంటే అతి తక్కువ ప్రకృతి సంపదను ఆదివాసులు వాడుకుంటారు. అడవులు లేకపోతే పర్యావరణం నాశనమైపోతుంది. మన జీవితం దుర్భరం అవుతుంది. అందుకని వాళ్లు గనుల తొవ్వకాన్ని అడ్డుకుంటున్నారు. మనందరికీ చెందాల్సిన సంపదలకు తరతరాలుగా కాపలాదారులుగా ఉన్నారు. మన భవిష్యత్తు తరాల కోసం వనరులను, ప్రకృతిని కాపాడుతున్నారు. కానీ ప్రభుత్వం దీన్ని సహించలేకపోతోంది. రాజ్యాంగం ప్రకారం గనులు తొవ్వడానికి వీల్లేని ప్రాంతాలు కూడా కొన్ని ఉన్నాయి. ఆదివాసుల గ్రామ సభ తీర్మానం చేయకుంటే ఇతరులు అడవిలోకి వెళ్లి గనులు తవ్వడానికి వీల్లేదు. అసలు ప్రభుత్వానికి అటవీ సంపదను కాపాడే బాధ్యత ఉన్నదేగాని, ఎవరికిపడితే వాళ్లకు అడవులను ఇచ్చేసే అధికారం లేదు. పైగా రాజ్యాంగంలోని ఐదో షెడ్యులు, ఆరో షెడ్యూలు ఆదివాసులకు కొన్ని ప్రత్యేక హక్కులు ఇచ్చాయి. కానీ ప్రభుత్వం అడవి మీద ఆదివాసుల హక్కును తీసేసి అదానికి, అంబానికి ఇవ్వాలనుకుంది. ఆదివాసులు అడవిలో ఉన్నంత వరకు అదానిలాంటి సంపన్నులను గనులు తొవ్వుకోనివ్వరు. కాబట్టి వాళ్లందరినీ చంపేయాలి. దాని కోసం ప్రభుత్వం శత్రుదేశం మీద ఉపయోగించే రాకెట్ లాంచర్లతో, డ్రోన్లతో వాళ్ల మీద యుద్ధం చేస్తోంది. ఆదివాసులను చంపేస్తే మనకొచ్చిన నష్టం ఏమిటి? అనుకోడానికి లేదు. ఈ భూమిలో ఉన్న సంపదలు, అడవులు అన్నీ గుప్పెడు మంది కాజేశాక మన పరిస్థితి ఏమిటో ఆలోచించండి. మనుషులు, లక్షలాది జీవరాసులు ఉన్న ఈ పర్యావరణం ధ్వంసమైపోతే మన భవిష్యత్ తరాల ఉనికి ఏమవుతుందో ఆలోచించండి. ఇప్పటికే నీళ్లు కొని తాగుతున్నాం. నగరాల్లో స్వచ్ఛమైన గాలి దొరక్క ఆక్సిజన్ కొనుక్కుంటున్నారు. పర్యావరణం పూర్తిగా నాశనమైతే మనుషుల ఉనికే సంక్షోభంలో పడుతుంది. జల్ జంగల్ జమీన్ కోసం, మావ నాటే మావరాజ్యం (మా ఊళ్లో మా రాజ్యం మా ఊళ్లో మా పాలన) ఏ విధంగా అయితే పోరాటాలు చేసి విజయాలు సాధించి చట్టాలను, హక్కులను పొందామో, సాధించిన హక్కులను, చట్టాలను రక్షించుకోవడం కోసం మరెన్నో పోరాటాలు చేయాల్సినటువంటి రోజులు ముందున్నాయి. ఆ విధంగా ఈనాడు జరుగుతున్న ఆదివాసి అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ఈ అడవి కోసం, అటవీ సంపద కోసం, ఆదివాసుల మనుగడ కోసం పోరాటం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. అదే విధంగా పాలకులు అడుగడుగునా చేస్తున్నటువంటి కుట్రలను తిప్పికొట్టి, ఆదివాసి హక్కులను, చట్టాలను రక్షించుకోవాలి.

ఆదివాసీ ప్రాంతాలకు రాజ్యాంగం కల్పించిన ప్రత్యేక హక్కులను కాలరాసి వెయ్యాలి. మావోయిస్టుల పేరు చెప్పి ఆదివాసులపై సైనిక చర్యలతో ఎంతటి నరసంహారానికైనా తెగబడాలి. ఆదివాసులతో ఆదివాసులను చంపించాలి. తలలకు వెలలు కట్టి శవాల కుప్పలకు ఈనాములు ఇవ్వాలి. సైనిక చర్యలకు అధునాతన డ్రోన్లు, ఆయుధాలు, కమ్యూనికేషన్ నెట్ వర్క్, రాబోయే రోజుల్లో ఖనిజ సంపదను నిరాఘాటంగా నూతన ఈస్ట్ ఇండియా కార్పొరేట్ బృందం దోచుకుపోవడానికి రహదారులు నిర్మించాలి. పర్యాటకం పేరుతో ప్రకృతిని, పర్యావరణాన్ని తుంగలో తొక్కాలి. ఆదివాసుల శవాల కుప్పల మీద నిర్మించిన రహదారుల ద్వారా ఆదానీ, అంబానీ, వేదాంత వగైరా నయా కుబేర వర్గానికి మావోయిస్టు విముక్త బస్తర్ సంపదను తరలించాలి. కార్పొరేట్ హిందూ ఏకశిలా రాజ్యాన్ని ఈ దేశ రాజ్యాంగ పీనుగు దహన సంస్కారంతో వెలిగించాలి. భవిష్యత్తులో ఆదివాసి ప్రాంతాల్లో ఉవ్వెత్తున ఉబికివచ్చే తిరుగుబాట్ల అణిచివేతకై ముందుగానే ఏర్పాటు చేసుకున్న ఏర్పాట్లే రోడ్లు, టవర్లు, టవర్ల వల్ల సమాచారాన్ని సేకరించుకొని రహదార్ల ద్వారా ఆయుధాలను సమకూర్చి సిద్ధంగా ఉన్న సైన్యానికి చేరవేసి ఆదివాసి ఉద్యమాలను ఉక్కుపాదంతో తొక్కివేసి అడవులలో రక్తపాతం సృష్టించడంకోసం ప్రభుత్వం పూనుకుంటున్నది. ప్రభుత్వాల ఎత్తులను ఎదుర్కోవడం కోసం నేడు ఆదివాసి జనత, యువత ముందుండాలి. పాలకుల కుట్రలను ఓడించడం కోసం అడవి గూడాలన్ని ఈ అడవి మాది ఈ పోడు మాది ఈ ఊరు మాది అంటూ గర్జించాలి. ప్రతి చెట్టు కాగడాగా మండాలి. ప్రతి ఆదివాసి ఆయుధమై సాయుధమై సమరం సాగించాలి. అప్పుడే ఆదివాసీలు తమ నమస్త హక్కులను రక్షించుకుంటారు. చట్టాలను కాపాడుకుంటారు. తమ ఉనికినే లేకుండా చేయాలనుకునే వాడి ఉనికి లేకుండా చేస్తారు. అందుకు అడవి ఆదివాసి జమిలిగా కొమరం భీమ్, బిరసా ముండా, సోయం గంగులు, రాంజీ గోండు, సమ్మక్క సారాలమ్మ అమరుల స్ఫూర్తితో సమరుల త్యాగాల దారిలో తెగువతో పోరాడితే ఆదివాసీల కూ స్వయం పాలన వస్తుంది.

**వూకే రామకృష్ణ దొర**
**సెల్: 9866073866**

# ఆదివాసీ ఉద్యమం..హక్కుల పోరాటం



ఆదివాసుల కథనాన్ని అక్షరాలుగా చదివితే అది బాధ, ఆవేదన, అన్యాయాలను ఎదిరించిన తిరుగుబాటుగా కనిపిస్తుంది. కానీ దాన్ని మనసుతో తెలుసుకుంటే అది మనుగడకోసం జరిగిన గొప్ప చారిత్రక ఉద్యమంగా దర్శనమిస్తుంది. వేల ఏళ్లుగా ఈ భూమిని నమ్ముకున్న వారు, అడవుల్లో జీవనాన్ని సంపదగా చూసుకున్న వారు, తమ భూములు కోల్పోయిన తర్వాత వచ్చిన వేదనను ఉద్యమాలుగా మార్చుకున్నారు. భారతదేశ చరిత్రలో, ప్రత్యేకంగా స్వాతంత్ర్యోద్యమ కాలంలో, వారి పాత్ర స్ఫురదీకృతం కావడం ఒక్కసారిగా జరగలేదు. అది నిశ్శబ్దంగా సాగిన ఆటుపోట్ల మధ్యనే జరిగిందని గుర్తించాలి. బ్రిటిష్ కాలంలో ఆధునిక పాలనా వ్యవస్థ ప్రవేశించడంతో పాటు, అడవులపై ప్రభుత్వ హక్కులను లిఖితపూర్వకంగా ప్రకటించడం ప్రారంభమైంది. ఈ పరిణామం తొలుత సైనిక అవసరాల కోసం, తరువాత వాణిజ్య ప్రయోజనాల కోసం అడవుల శోషణకు దారితీసింది. దీనివల్ల ఆదివాసుల జీవనరీతికి, ఆచార వ్యవహారాల వ్యవస్థకు పెద్దదెబ్బ తగిలింది. బ్రిటిష్ పాలన మొదలైన నాటి నుంచే ఆదివాసుల నిరసనలు ప్రాథమికంగా అడవులపై హక్కుల కోసం మొదలయ్యాయి. ఈ నేపథ్యాన్ని అర్థం చేసుకోవడానికి, ముఖ్యంగా 18వ శతాబ్దం చివర నుంచి 19వ శతాబ్దం చివర వరకూ భారతదేశంలో జరిగిన గిరిజన ఉద్యమాలను పరిశీలించాలి. సన్యాసి తిరుగుబాటు (బంగాల్, 1770లలో ప్రారంభం), భీల్ తిరుగుబాట్లు (మధ్యభారతం), కొలిసె తిరుగుబాటు, ఖొండ రెబెలియన్లు (ఒరిస్సా), రామోసి తిరుగుబాట్లు,



పోలిగార్ తిరుగుబాట్లు (తమిళనాడు), ముండా ఉద్యమం, సంతాల్ రెబెలియన్ వంటి ఉద్యమాలు ఒక్కొక్కటిగా కాకుండా, ఒక శ్రేణిగా విస్తరించి, ఒకే లక్ష్యంగా అడవిని, భూమిని, జీవన హక్కును కాపాడుకునేందుకు జరిగినవే.

బిర్సా ముండా ఉద్యమం (1899%-%1900) ఈ పోరాటాలకు ఒక మార్గదర్శక ఉద్యమంగా నిలిచింది. బిర్సా ముండా గిరిజనులలో అణగారిన స్వాభిమానాన్ని తట్టిలేపి, 'ఉలుగులాన్' (తిరుగుబాటు) అనే నినాదంతో స్వయం పాలన కోసం పోరాడాడు. ఆయన మరణానంతరం కూడా ఆ స్ఫూర్తి ఎంతో కాలం ఆదివాసులలో నిలిచిపోయింది. అదే సమయంలో సంతోల్ హుల (1855 - 56) కూడా అద్భుతమైన చైతన్యాన్ని రగిలించింది. బ్రిటిష్ అధికారులు, జమీందారుల పన్నుల వేధింపులకు వ్యతిరేకంగా ఈ తిరుగుబాటు జరగడం గమనించదగిన విషయం. దీనికి మూలం సామూహిక స్వభావం, వ్యక్తిగత నాయకత్వం కన్నా ప్రజలచే పెల్లుబికిన ఆవేశం.

2011 జనగణన ప్రకారం భారతదేశంలో దాదాపు 10.42 కోట్లు గల గిరిజనులు ఉన్నారు. వీరిని 705 అనుసూచిత తెగలుగా గుర్తించారు. వీరిలో అత్యధికంగా మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్ర, జార?ండ్, గుజరాత్, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, పశ్చిమబెంగాల్, త్రిపురాల్లో వీరి జనాభా ఉంది. వారు వేర్వేరు భాషలు మాట్లాడినా, వేర్వేరు భూభాగాల్లో నివసించినా, వారిలో కలివిడి, ఐక్యతా భావం మెండుగా ఉంది. 'అడవి మనది, వనరులు మనవి, జీవన హక్కు మనది.' అనేది వారి నినాదం.

స్వాతంత్ర్యోద్యమ కాలంలో ఆదివాసుల ఉద్యమాలకు జాతీయ గమనంలో కూడా స్థానం లభించింది. గాంధీజీ నాయకత్వంలో సాగిన ఉద్యమాలకు ఆదివాసుల నుండి స్వీయ చైతన్యం మీద ఆధారపడిన మద్దతు లభించింది. ఇక్కడ చెప్పుకోదగిన విషయం ఏమిటంటే, జవహర్‌లాల్ నెహ్రూ స్వాతంత్ర్యానంతర భారత నిర్మాణంలో గిరిజన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టగా, స్వాతంత్ర్యోద్యమ కాలంలో వీరనారి లక్ష్మీబాయిలాంటి నాయకులు గిరిజనుల పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచారు.

పండిట్ నెహ గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, వీరా ఎల్విన్ ప్రభావంతో ఐదు సూత్రాలను ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతాలు తరువాత 'ట్రైబల్ పంచశీల'గా ప్రసిద్ధి చెందాయి. ఇవి ఆదివాసీ సంస్కృతిని పరిరక్షిస్తూ, అభివృద్ధి సహజంగా సాగేలా దిశానిర్దేశం చేశాయి.

ఈ నేపథ్యంలో ఆదివాసుల ఉద్యమాలను సామాజిక న్యాయ పోరాటంగా మాత్రమే కాక, పరివర్తనశీల సమాజ నిర్మాణానికి సంబంధించిన భాగంగా చూడాలి. అభివృద్ధి పేరుతో జరిగే భూసేకరణ, గనుల తవ్వకాలు, బలవంతపు వలసలన్నీ గిరిజన జీవితాల్ని దారుణంగా ప్రభావితం చేస్తున్నాయి. ఇటీవలి కాలంలో నియం గిరి (ఒరిస్సా), నెటారహట్ (జార?ండ్) ఉద్యమాలు దీనికి తాజా ఉదాహరణలు. వీటిలో ఆదివాసులు తమ జీవనరీతిని మాత్రమే కాక, ఆత్మగౌరవాన్ని కాపాడుకునేందుకు చేసిన పోరాటాలు కనిపిస్తాయి.

ఈ ఉద్యమాల్లో ఆదివాసి మహిళల పాత్రను కూడా ప్రత్యేకంగా గుర్తించాలి. వారు కేవలం బాధితులు కాదుబీ పోరాటశీలురు కూడా. మహిళా నాయకులు గల శక్తివంతమైన ఉద్యమాలు కొన్ని ప్రాంతాల్లో ప్రభుత్వ విధానాలను తారుమారు చేశాయి. ఉదాహరణకు, నియంగిరి ఉద్యమంలో గిరిజన మహిళలు కీలకపాత్ర పోషించారు.

ఇవన్నీ ఆదివాసుల చరిత్రను ఒక గొప్ప జీవసంకల్పంగా చూపుతున్నాయి. ఆ చరిత్ర మన సామూహిక జ్ఞాపకాలలో నిలవాలి. అభివృద్ధి పేరుతో జరుగుతున్న ఆధిపత్యానికి, విధ్వంసానికి వ్యతిరేకంగా, హక్కుల కోసం కొనసాగిస్తున్న పోరాటాలకు మనం మద్దతు ఇవ్వాలి. ఇది ఆదివాసుల కోసం మాత్రమే కాదు, న్యాయసమ్మతమైన సమాజ నిర్మాణం కోసం కూడా అవసరం.

మనుషులుగా మన సంస్కృతిలో ఆధునికత పెరిగినంత మాత్రాన, ఆదిమ వాసుల బతుకు పోరాటాలను మనం విస్మరించకూడదు. వారి హక్కులకోసం అందరం ఏకంకావాలి.

**- యండి. ఉస్మాన్ ఖాన్**
**సీనియర్ జర్నలిస్ట్**

## కథ అన్నా చెల్లెల్ల బంధం

ప్రతి ఆగస్టు నెలలో ఒక ప్రత్యేకమైన పరిమళం మొదలవుతుంది. అది పూల పరిమళం కాదు, మిఠాయిల రుచి కాదు. మనసులను కట్టిపడేసే అనుబంధపు పరిమళం. రాఖీ పండుగ రాగానే హిందూ ముస్లిం అనే బేదం లేకుండా ప్రతి ఇంట్లో ఒకే రకమైన భావం ఉప్పొంగుతుంది..అన్నాచెల్లెల్ల ప్రేమ. భారతీయ సంస్కృతిలో రాఖీ పండుగకు సుదీర్ఘ చరిత్ర ఉంది. సోదరి తన అన్న మణికట్టుకు పవిత్రమైన రాఖీ కట్టి, ఆయన రక్షణను కోరుతుంది. ప్రతిగా అన్న తన చెల్లిని కాపాడతానని వాగ్దానం చేస్తాడు. ఇది కేవలం ఆచారం కాదు. తరతరాలుగా కొనసాగుతున్న ఒక మౌఖిక ఒడంబడిక. చరిత్ర చెబుతున్నదేమంటే, రాజస్థాన్ రాణి కర్మావతి, మేఘావహన్ అనే సింధు రాజుకు రాఖీ పంపి తన రాజ్యం రక్షించమని



కోరినట్లు. అందుకే రాఖీని యుద్ధ కాలంలో కూడా శాంతి సందేశం మాదిరిగానే పరిగణించారు. ఇలాంటి సాంప్రదాయ విలువల మధ్య, లావణ్య - శివ అనే అన్నాచెల్లెల్ల కథ మనసును తాకుతుంది. బాల్యంలో లావణ్యకి శివ కేవలం అన్న మాత్రమే కాదు తండ్రి లాంటి రక్షకుడు. స్కూల్ బస్సు వరకు నడిపించడం, పాఠాలు చెప్పడం, తగవులలో కాపాడటయఇవన్నీ అతని దినచర్యలో భాగం. కాలం గడిచేకొద్దీ వారి మధ్య దూరం పెరిగింది. శివ ఉద్యోగం కోసం హైదరాబాద్‌లో స్థిరపడగా, లావణ్య కాలేజీలో చదువుకుంటూ తల్లిదండ్రులతో గ్రామంలో మిగిలిపోయింది. కానీ రాఖీ పండుగ మాత్రం ఎప్పటికీ వారి మధ్య దూరం పెంచలేదు. ఈ ఏడాది మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. శివ బిజీ ప్రాజెక్టు కారణంగా రావడం కష్టమని చెప్పాడు. రాఖీ ముందు రోజు వరకు లావణ్య మనసులో కంగారు. కాని పండుగ ఉదయం, హఠాత్తుగా బైక్‌పై ఇంటి గుమ్మం వద్ద నిలబడిన అన్నను చూసి ఆమె కళ్లలో ఆనందకన్నీళ్లు. రాఖీ కట్టి, మిఠాయి తినిపించి, అన్న ఇచ్చిన బంగారు లాకెట్ ఇవన్నీ కేవలం వస్తువులు కాదు కాలంతో గట్టిపడిన అనుబంధానికి ముద్రలు. ఈ క్షణం మనందరికీ ఒక గుర్తు జీవితం ఎంత బిజీ అయినా, కొన్ని బంధాలు క్యాలెండర్‌లోని తేదీలకు మించి ఉంటాయి. రాఖీ కేవలం ఒక దారమూ, ఒక మిఠాయి కాదు. ఇది మన కుటుంబాల గుండెల్లో వేసుకున్న ముడి. అది ఒక పండుగ కంటే ఎక్కువ ప్రేమ, రక్షణ, నమ్మకం అనే మూడు తంతువులతో నేసిన పవిత్ర బంధం. ఆ రోజు లావణ్య అన్న చెయ్యి పట్టుకొని ఒక్క మాట చెప్పింది"ఏం జరిగినా రాఖీ రోజు రావాలి అన్నా." శివ చిరునవ్వుతో "ప్రామిస్" అన్నాడు. అదే ఈ పండుగ సారాంశం. మనం ఎక్కడ ఉన్నా, ఎంత దూంంగా వున్నా, ఆ ఒక్క రోజున అన్న ఇంటికి వస్తే చెల్లికి సంతోషం, ధైర్యం.

**-షహనాజ్**



## వరలక్ష్మీ వ్రతం.. ఈ అద్భుత కథ మీకు తెలుసా?

**భక్తి**

మహిళలు వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ వ్రతం చేస్తే లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు లభిస్తాయని, ఆనందం, శ్రేయస్సు లభిస్తుందని నమ్ముతారు. అయితే, ఈ వరలక్ష్మీ వ్రతం ఎలా వచ్చింది? దీని వెనుక ఉన్న కథంటి అనే విషయాలను ఇప్పుడు తెలుసుకుందాం..పురాణాల ప్రకారం చారుమతి అనే స్త్రీ తన భర్త, కుటుంబంతో మగధ దేశంలోని భద్రశ్రీ నగరంలో నివసించేది. ఆమె చాలా భక్తిపరురాలు. తన భర్త పట్ల ఎంతో అంకితభావం, సేవా దృక్పథం కలిగి ఉండేది. చారుమతి క్రమం తప్పకుండా లక్ష్మీదేవిని భక్తితో పూజించేది. ఆమె భక్తి, విశ్వాసంతో మెచ్చిన లక్ష్మీదేవి సదరు మహిళ కలలో కనిపించి, శ్రావణ శుక్ల పక్ష శుక్రవారం ఉపవాసం ఉండి వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరిస్తే.. అదృష్టం, సంపద, శ్రేయస్సు లభిస్తాయని చెబుతుంది. కల నుంచి మేల్కొన్న తర్వాత చారుమతి తన స్నేహితులు, నగరంలోని ఇతర మహిళలకు ఈ ఉపవాసం గురించి చెప్పింది. అందరూ కలిసి ఆచారాల ప్రకారం ఉపవాసం పాటించారు. ఫలితంగా, అందరి ఇళ్లలో సంపద, ఆనందం, శ్రేయస్సు, అదృష్టం కలుగుతాయి. అప్పటి నుంచి ఈ వరలక్ష్మీ వ్రతంగా ప్రాచుర్యం పొందింది.

వరలక్ష్మీ వ్రతం అంటే ఏమిటి?

వర అంటే వరం. లక్ష్మీ అంటే సంపద, వైభవం, శ్రేయస్సుకు దేవత. వరలక్ష్మీ వ్రతం ఉద్దేశ్యం లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవడం. కుటుంబం ఆనందం, శాంతి, సంపద, ఆరోగ్యం, రక్షణ కోసం ఆమె ఆశీర్వాదాలను పొందడం. వివాహితలు ముఖ్యంగా తమ భర్త, పిల్లలు, కుటుంబం సంతోషంగా ఉండటానికి ఈ ఉపవాసాన్ని ఆచరిస్తారు. ఈ రోజున లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేస్తారు.

వరలక్ష్మీ వ్రతం ప్రాముఖ్యత

వరలక్ష్మీ వ్రతం.. ముఖ్య ఉద్దేశ్యం లక్ష్మీదేవి ఆశీస్సులు పొందడం. ఈ ఉపవాసం పాటించడం ద్వారా ఒక వ్యక్తికి అష్టలక్ష్మి (సంపద, శ్రేయస్సు, శక్తి, భూమి, జ్ఞానం, ప్రేమ, కీర్తి, శాంతి) ఆశీస్సులు లభిస్తాయని నమ్ముతారు. ఈ ఉపవాసం వివాహిత మహిళలకు చాలా ముఖ్యమైనది. ఎందుకంటే ఇది భర్త అదృష్టం, దీర్ఘాయువు కోసం ఆచరిస్తారు.

## పూణెలో ప్రమాదానికి గురైన శిక్షణ విమానం



పూణె-నవభూమి: మహారాష్ట్రలో ప్రమాదం చోటు చేసుకుంది. పూణె జిల్లాలోని బారామతి విమానాశ్రయం సమీపంలో శనివారం ఉదయం ఓ శిక్షణ విమానం ప్రమాదానికి గురైంది. అయితే, అదృష్టవశాత్తూ ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఉదయం 8 గంటల సమయంలో శిక్షణ విమానం గాల్లో ఉండగా అందులోని టైర్లలో ఒకటి దెబ్బతిన్నట్లు పైలట్ గుర్తించారు. దీంతో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు ప్రయత్నించారు. అయితే ల్యాండింగ్ తర్వాత ముందు చక్రం ఊడిపోయింది. దీంతో విమానం ట్యాక్సీవే నుంచి అదుపుతప్పి ఎయిర్‌పోర్ట్ అవతలివైపుకు దూసుకెళ్లినట్లు పోలీసులు తెలిపారు. అదృష్టవశాత్తూ ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలూ కాలేదని చెప్పారు. ఈ ప్రమాదం నుంచి పైలట్ సురక్షితంగా బయటపడ్డట్లు వివరించారు.

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
9
హైదరాబాద్
ఆదివారం
10 । ఆగస్టు । 2025

## గుడ్‌న్యూస్ చెప్పిన రైల్వే శాఖ.. రిటర్న్ టికెట్‌పై 20% డిస్కౌంట్



న్యూఢిల్లీ-నవభూమి: ప్రయాణికులకు రైల్వే శాఖ గుడ్‌న్యూస్ చెప్పింది. రాబోయే ఫెస్టివల్ రష్‌ను దృష్టిలో పెట్టుకొని ఓ సరికొత్త పథకాన్ని ప్రకటించింది. రౌండ్ ట్రిప్ ప్యాకేజ్ స్కీమ్ ) కింద రిటర్న్ టికెట్‌పై 20 శాతం డిస్కౌంట్‌ను ప్రవేశపెట్టింది. పండుగల సీజన్‌లో ప్రయాణికుల రద్దీని నియంత్రించడానికి, సౌకర్యాలను పెంచడానికి ప్రయోగాత్మకంగా ఈ కొత్త పథకాన్ని ప్రవేశపెట్టింది. ఈ విషయాన్ని రైల్వే శాఖ శనివారం ప్రకటించింది.పండుగల సీజన్ షురూ అయ్యింది. వినాయక చవితి, దీపావళి, దసరా తదితర పండగలు దగ్గర్లో ఉన్నాయి. ఇక పనినిమిత్తం ఇతర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు సొంతూళ్లకు వెళ్తుంటారన్న విషయం తెలిసిందే. ప్రజలు ఎక్కువగా రైలు ప్రయాణాన్నే ప్రిఫర్ చేస్తారు. దీంతో పండగల సీజన్లలో రైళ్లు రద్దీగా ఉంటాయి. ఈ నేపథ్యంలో ప్రయాణికులకు మరింత సౌకర్యవంతమైన ప్రయాణాన్ని కల్పించే ఉద్దేశంతో భారతీయ రైల్వే రౌండ్ ట్రిప్ ప్యాకేజ్ స్కీమ్‌తో ప్రయాణికుల ముందుకు వచ్చింది.రైల్వే మంత్రిత్వశాఖ అధికారిక ప్రకటనలో తెలిపిన వివరాల ప్రకారం.. 2025 ఆగస్టు 14వ తేదీ నుంచి రౌండ్ ట్రిప్ ప్యాకేజ్ స్కీమ్ అమల్లోకి రానుంది. అక్టోబర్ 13వ తేదీ నుంచి అక్టోబర్ 26వ తేదీ మధ్య స్వస్థలాలకు వెళ్లేందుకు టికెట్ బుక్ చేసుకోవాలి. ఆ తర్వాత నవంబర్ 17వ తేదీ నుంచి డిసెంబర్ 1వ తేదీ మధ్యలో తిరుగు ప్రయాణానికి టికెట్ తీసుకోవాలి. ఆన్ లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా టికెట్ బుక్ చేసుకోవచ్చు. రైల్వే బుకింగ్ వెబ్‌సైట్‌లోని 'కనెక్టింగ్ జర్నీ' ఫీచర్ ద్వారా ప్రయాణికులు ఈ స్కీమ్‌ను ఉపయోగించుకోవచ్చు. అయితే, వెళ్లడానికి, తిరుగు ప్రయాణానికి ఒకేసారి టికెట్లు బుక్ చేసుకోవాల్సి ఉంటుంది.ప్రయాణికుల వివరాలు, ప్రయాణించే క్లాస్, బయలుదేరే స్థానం, గమ్యస్థానం ఒకేలా ఉండాలి. రెండు టికెట్స్ కూడా కన్ఫర్మ్ అయితే డిస్కౌంట్ వస్తుంది. ఈ పథకం కింద రిటర్న్ టికెట్ బుకింగ్ చేసేటప్పుడు సాధారణంగా ఉండే 60 రోజుల ముందస్తు రిజర్వేషన్ కాలపరిమితి (ఏఆర్‌పీ) వర్తించదని రైల్వే మంత్రిత్వశాఖ స్పష్టంచేసింది. 20% రాయితీ తిరుగు ప్రయాణం (%ఒబటీఅ జీటబతీఅవఏ ఒఆఎఔఏ%) ప్రాథమిక ఛార్జీపై మాత్రమే ఉంటుంది. రౌండ్ ట్రిప్ ప్యాకేజీ పథకం కింద బుక్ చేసుకున్న టిక్కెట్లకు ఛార్జీల వాపసు కూడా ఉండదు. అలాగే, టికెట్లలో ఎలాంటి మార్పులు చేయడానికి వీలుండదు. ఇక ఫ్లెక్సీ ఫేర్ విధానం ఉన్న రైళ్లు మినహా అన్ని రైళ్లకు, అన్ని క్లాసులు, ప్రత్యేక రైళ్లకు ఈ పథకం వర్తిస్తుంది.

## పట్టాలు తప్పిన గూడ్స్ రైలు.. వందే భారత్ సహా పలు రైళ్లు రద్దు..!



టాటానగర్-నవభూమి: జార్ఖండ్‌లోని సెరైకేలా-ఖర్సవాన్ జిల్లాలోని చండిల్ సమీపంలో శనివారం తెల్లవారుజామున ఒక గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. గూడ్స్ రైలులోని 20కిపైగా బోగీలు పట్టాలు తప్పినట్లు సమాచారం. దాంతో ఆగ్నేయ రైల్వేలోని చండిల్-టాటానగర్ సెక్షన్ మధ్య రైలు సేవలు నిలిచిపోయాయి. ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని ఒక అధికారి తెలిపారు. సమాచారం ప్రకారం, ఐరన్ లోడ్‌తో వెళ్తున్న గూడ్స్ రైలు టాటానగర్ నుంచి పురులియాకు వెళుతోంది. చండిల్ స్టేషన్ దాటిన తర్వాత గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రైలు బోగీలు పక్కనే ఉన్న ట్రాక్‌పై వచ్చాయి.
ఎదురుగా వస్తున్న మరో గూడ్స్ రైలు కోచ్‌లను ఢీకొట్టాయి. మరొక గూడ్స్ రైలులోని అనేక కోచ్‌లు కూడా పట్టాలు తప్పాయి. ప్రమాదానికి కారణం రైల్వే దీనిపై దర్యాప్తు ప్రారంభించింది. సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ (ఆద్రా డివిజన్) వికాస్ కుమార్ మాట్లాడుతూ.. ప్రమాదం కారణంగా చండిల్ నుంచి అప్ డౌన్ ట్రాక్‌లో రైలు సేవలు ప్రభావితమయ్యాయని పేర్కొన్నారు. ప్రస్తుతం మరమ్మతు పనులు జరుగుతున్నాయని చెప్పారు. ఎక్స్‌ప్రెస్, మెయిల్ రైళ్లన్నీ మళ్లించినట్లు పేర్కొన్నారు. చాలా వరకు రద్దు చేశామన్నారు. పాట్నా-టాటానగర్ (20894) వందే భారత్ ఎక్స్‌ప్రెస్, టాటానగర్-కతిహార్ (28181) ఎక్స్‌ప్రెస్, కతిహార్-టాటానగర్ ఎక్స్‌ప్రెస్‌లను (28182) రద్దు చేసినట్లు అధికారి తెలిపారు.


## బైద్యనాథ్ గర్భగుడిలోకి చొచ్చుకెళ్లిన బీజేపీ ఎంపీలు..

### నిశికాంత్ దూబె, మనోజ్ తివారీపై ఎఫ్ఐఆర్ నమోదు



రాంచీ-నవభూమి: బీజేపీ ఎంపీలు నిశికాంత్ దూబె మనోజ్ తివారీతో పాటు మరికొంత మందిపై జార్కండ్ పోలీసులు కేసు నమోదు చేశారు. దేవఘడ్‌లోని బాబా బైద్యనాథ్ జ్యోతిర్లింగ క్షేత్రంలోని ప్రధాన గర్భగుడిలోకి ఆ ఎంపీలు చొచ్చుకెళ్లినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఆగస్టు 2వ తేదీన ఆ ఎంపీలు మతపరమైన మనోభావాలను గౌరవించకుండా ప్రవర్తించినట్లు కేసులో పేర్కొన్నారు. భారతీయ న్యాయ సంహితలోని పలు సెక్షన్ల కింద కేసు బుక్ చేశారు.
ఆలయ ప్రధాన పూజారి కార్తీక్ నాథ్ థాకూర్ ఆ ఇద్దరు ఎంపీలపై ఫిర్యాదు చేశారు. ఆగస్టు 2వ తేదీన రాత్రి 8.45 నిమిషాల నుంచి 9 మధ్య వీఐపీలకు కానీ, వీఐపీలకు కానీ ఎంట్రీ లేదు. శ్రావణ మాసం సందర్భంగా ఆ సమయంలో గర్భగుడిలో ప్రత్యేక పూజాలు నిర్వహిస్తుంటారు. ఎంపీలు ఇద్దరూ దూసుకురావడం పట్ల .. బాబా బైద్యనాథ్ మందిర్ పోలీసు స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. విధుల్లో ఉన్న పోలీసులతోనూ దురుసుగా ఆ ఎంపీలు ప్రవర్తించినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఎంపీలు దూసుకురావడంతో.. అక్కడ తొక్కిసలాట లాంటి పరిస్థితులు ఏర్పడినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆగస్టు 7వ తేదీన ఎఫ్ఐఆర్‌ను నమోదు చేశారు. గర్భాలయంలో కంచా జల్ పూజ జరుగుతున్న సమయంలో ఎంపీలు చొచ్చుకు వచ్చినట్లు ఆరోపణలు ఉన్నాయి. దీంతో పూజ నిర్వహించలేకపోయినట్లు ప్రధాన పూజారి ఆరోపించారు.ఈ ఘటన పట్ల ఎంపీ నిశికాంత్ దూబె తన ఎక్స్‌లో పోస్టు చేశారు. దేవుడిని పూజించినందుకు తనపై కేసు పెట్టారని, ఇప్పటికే తనపై 51 కేసులు ఉన్నాయని, రేపు నేరుగా పోలీసు స్టేషన్‌కు వెళ్లనున్నట్లు నిశికాంత్ తన పోస్టులో పేర్కొన్నారు.

# విదేశాలకు భారతీయులు.. విపరీతంగా ఖర్చు!




న్యూఢిల్లీ-నవభూమి:ప్రజా జీవితంలో చాలా మార్పులు వచ్చాయి. ముఖ్యంగా కోవిడ్ 19 సంక్షోభం తర్వాత ఈ మార్పులు ఎక్కువగా ఉన్నాయి. అంతా బాగున్నప్పుడే లైఫ్ ఎంజాయ్ చేయాలనే భావన క్రమంగా పెరిగింది. పొదుపు, మదుపు సూత్రాలను పాటించాలనే ధోరణి నుంచి బయటకివచ్చి నచ్చినట్లుగా ఉండటానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ క్రమంలోనే పర్యటనలు, విందులు, విలాసాలకు ఖర్చులు బాగా పెరిగాయి. దాదాపుగా దేశమంతటా ఇదే ధోరణి ఉంది. దేశంలోనే కాదు, భారతీయులు విదేశాల్లోనూ విపరీతంగా ఖర్చు చేస్తున్నారు. గత 15 ఏళ్లలో విదేశాల్లో దాదాపు రూ.15 లక్షల కోట్లు ఖర్చు చేశారు. 2009-10తో పోలిస్తే ఇది 1000 రెట్లు ఎక్కువ అని గణాంకాలు చెబుతున్నాయి. ఏ స్థాయిలో ఖర్చు చేస్తున్నారో దీన్ని బట్టే అర్థం చేసుకోవచ్చు.ఈ 15 లక్షల కోట్ల రూపాయల్లో ఎక్కువగా పర్యటనల కోసమే ఖర్చు చేశారు. ఆ తర్వాత చదువు, పెట్టుబడులు, ఇతరాలు ఉన్నాయి. 10 ఏళ్ల కిందటివరకు విదేశాల్లో ఎక్కువగా చదువు కోసం ఖర్చు చేసేవారు. గత కొన్నేళ్లలో విదేశాల్లో విహారయాత్రల కోసం ఖర్చు చేసేవారి సంఖ్య బాగా పెరిగింది. విదేశాల్లో పెట్టుబడులు, స్థిరాస్తుల కొనుగోళ్లు కూడా బాగా పెరిగాయని నివేదికలు చెబుతున్నాయి.2009-10 వరకు భారతీయులకు విదేశాల్లో చదువుకోవడమే మొదటి ప్రాధాన్యతగా ఉండేది. 2024-25 నాటికి పరిస్థితులు పూర్తిగా మారాయి. ఇప్పుడు ఈక్విటీ, రియల్ ఎస్టేట్ లాంటి వాటితో పాటు విదేశీ పర్యటనలకు కూడా ఎక్కువ డబ్బు ఖర్చు చేస్తున్నారు. చదువు కంటే కూడా విదేశీ విహారయాత్రలకే ఎక్కువ ప్రాధాన్యం ఇస్తున్నారు.

ఎక్కువగా ఏయే దేశాలకు వెళ్తున్నారు?

2010 వరకు భారతీయులు ఎక్కువగా అమెరికా, యూకే దేశాలకు వెళ్లేవారు. ఇప్పుడు ప్రపంచమంతా చుట్టేస్తున్నారు. ముఖ్యంగా టర్కీ, ఫ్రాన్స్, యూరప్ దేశాలు, మారిషస్, సింగపూర్, థాయిలాండ్, బ్రెజిల్, చైనా లాంటి దేశాలకు వెళ్తున్నారు.
2009లో కేవలం 1.1 కోట్ల మంది భారతీయులు మాత్రమే విదేశాలకు వెళ్లారు. కోవిడ్-19 మహమ్మారికి ముందు ఈ సంఖ్య 2.6 కోట్లకు పెరిగింది. కరోనా సమయంలో కాస్త తగ్గినట్లే కనిపించినా, 2022 నాటికి మళ్లీ 2 కోట్ల మార్కును దాటేసింది. 2009-10లో భారతీయులు విహారయాత్రల కోసం 17 మిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. 2024-25 నాటికి ఆ ఖర్చు ఏకంగా 58.2% పెరిగి 17 బిలియన్ డాలర్లకు చేరుకుంది. భారతీయ కరెన్సీలో చెప్పాలంటే ఇది దాదాపు రూ.15 లక్షల కోట్ల (రూ.14,89,24,37,18,900)కు సమానం. 2009-10లో పోలిస్తే, ఇది దాదాపు 1,000 రెట్లు ఎక్కువ.'భారతీయులు ఇప్పుడు విదేశాల్లో చదువుకోవడం కంటే కూడా ఎక్కువ డబ్బును విహారయాత్రలకే ఖర్చు చేస్తున్నారు' అని టైమ్స్ ఆఫ్ ఇండియా కథనంలో పేర్కొన్నారు.
విదేశాల్లో చదువుకోవడానికి కూడా బాగానే ఖర్చు చేస్తున్నారు. ఉన్నతమైన కెరీర్, మంచి జీవితం కోసం చాలా మంది విద్యార్థులు విదేశాలకు వెళ్తున్నారు. అక్కడ మంచి చదువు, ఉద్యోగం వస్తుందని ఆశిస్తున్నారు. దీని కోసం భారీగానే డబ్బులు పెడుతున్నారు. ఉద్యోగం సంపాదించిన వాళ్లు విదేశాల్లో ఇల్లు, ఇతర స్థిరాస్తులను కొనుగోలు చేస్తున్నారు. యూఎస్, కెనడా, యూకే లాంటి దేశాల్లో స్థిరపడాలనుకునే వారి సంఖ్య బాగా పెరిగింది.
విదేశాల్లో భారతీయుల ఖర్చు ఏ స్థాయిలో పెరిగిందంటే..
భారతీయులు 2024-25లో విదేశీ విద్య కోసం 9.6 బిలియన్ డాలర్లు ఖర్చు చేశారు. 2009-10లో ఈ ఖర్చు 549 మిలియన్ డాలర్లు మాత్రమే. అంటే, 15 ఏళ్లలో ఇది 21% వృద్ధి రేటుతో 17 రెట్లు పెరిగింది. మొత్తంగా చూస్తే, విదేశాల్లో భారతీయుల ఖర్చు 30 బిలియన్ డాలర్లకు చేరింది. ఇందులో వైద్య ఖర్చులు, డిపాజిట్లు కూడా ఉన్నాయి. 2009-10లో ఈ మొత్తం ఖర్చు 983 మిలియన్ డాలర్లు మాత్రమే. అంటే, 15 ఏళ్లలో ఇది 25.5% వృద్ధి రేటుతో ఏకంగా 30 రెట్లు పెరిగింది.విదేశాల్లో భారతీయులు విహారయాత్రలతో పాటుగా కుటుంబ సభ్యుల బాధ్యతలు, బహుమతులు ఇవ్వడం, చదువుకోవడం, పెట్టుబడులు పెట్టడం, డిపాజిట్లు చేయడం, ఆస్తులు కొనడం లాంటి వాటిపై ఎక్కువగా డబ్బు ఖర్చు చేస్తున్నారు. వైద్యం కోసం కూడా భారీగానే ఖర్చు చేస్తున్నారు. విదేశాల్లో వివిధ కార్యక్రమాలకు విరాళాలు ఇవ్వడం కూడా పెరిగిందని నివేదికలు చెబుతున్నాయి.భారతీయులు విదేశాల్లో విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేయడానికి ప్రధాన కారణం ఆర్థికంగా మెరుగుపడటమేనని విశ్లేషకులు చెబుతున్నారు. 'చాలా మంది భారతీయులు ఇప్పుడు సులభంగా విదేశాలకు వెళ్లగలుగుతున్నారు. అక్కడ చదువుకుంటున్నారు, ఉద్యోగాలు చేస్తున్నారు, వ్యాపారాలు చేస్తున్నారు. వీరి వల్ల విదేశీ కరెన్సీ కూడా మన దేశానికి చేరుతోంది' అని చెబుతున్నారు.రాబోయే రోజుల్లో ఈ ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే, విదేశాల్లో డబ్బు ఖర్చు చేసేటప్పుడు జాగ్రత్తగా ఉండటం కూడా ముఖ్యమేనని సూచిస్తున్నారు. అనవసరమైన వాటికి డబ్బు వృథా చేయకుండా, కెరీర్ ఉన్నతి కోసం ఖర్చు చేయడం మంచిదని హెచ్చరిస్తున్నారు. విదేశాల్లో సంపాదిస్తున్న వారు భవిష్యత్తు కోసం కొంత పొదుపు చేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు. ఇక అమెరికా లాంటి దేశాలతో భారత్ సంబంధాల విషయంలో వేగంగా మారుతున్న పరిణామాలు రానున్న రోజుల్లో ఎలాంటి ప్రభావం చూపుతాయనేది ఉత్కంఠగా మారింది.

# సైనికుడి విగ్రహానికి రాఖీ కట్టిన మహిళ..



జోధ్‌పూర్-నవభూమి: రాఖీ పండుగకు మన దేశంలో ఎంతో ప్రాముఖ్యతతో పాటుగా.. చారిత్రక నేపథ్యం కూడా ఉంది. తమ సోదరులు జీవితాంతం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకుంటూ సోదరీమణులు వారికి రాఖీ కడితే.. అక్కాచెల్లెళ్లకు జీవితాంతం తోడుగా ఉంటామనే హామీ ఇస్తూ అన్నదమ్ములు రాఖీ కట్టించుకునే అపురూపమైన పండగే రాఖీ పౌర్ణమి. ప్రతి ఏటా శ్రావణ మాసంలో పూర్ణిమ రోజున సోదరులకు అక్కాచెల్లెళ్లు రాఖీ కడతారు. దూరాభారాలను లెక్క చేయకుండా వెళ్లి మీర రాఖీ కడతారు. విదేశాల్లో ఉంటే కొరియర్ ద్వారా రాఖీ పంపుతారు.ఏదో ఒకలా అయితే సోదరుడికి రాఖీ చేర్చి సంతోషపడతారు. ప్రతి సంవత్సరం మాదిరే ఈ ఏడాది కూడా తోబుట్టువులంతా ఒక్క చోట చేరి ఎంతో సంతోషంగా రాఖీ పండుగ జరుపుకుంటున్నారు. ఈక్రమంలో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోన్న ఓ ఫొటో ప్రతి ఒక్కరిని కంటతడి పెట్టుకునేలా చేస్తుంది. ఇంతకు ఆ ఫొటోలో ఏముందంటే..దేశం కోసం ప్రాణాలర్పించి.. అమరుడైన ఓ సైనికుడి విగ్రహానికి అతడి సోదరి రాఖీ కట్టిన దృశ్యం ప్రతి ఒక్కరిని కదిలిస్తోంది. ఈ సైనికుడి వివరాల విషయానికి వస్తే.. రాజస్థాన్, జోధ్‌పూర్ నగర సమీపంలో ఖుడియాలా గ్రామానికి చెందిన గణపత్ రాం కద్వాస్ అనే యువ సైనికుడు.. జమ్మూకశ్మీరులో శత్రువులతో పోరాడుతూ.. ఎనిమిది సంవత్సరాల క్రితం అనగా 2017 సెప్టెంబరు 24వ తేదీన వీరమరణం పొందారు. అతడి త్యాగాన్ని నిత్యం స్మరించుకోవాలనే ఉద్దేశంతో గ్రామస్తులు కద్వాస్ విగ్రాహాన్ని ఏర్పాటు చేశారు. చేతిలో తుపాకీ పట్టుకుని గుండెల నిండా ధైర్యం నింపుకుని.. చూడగానే నిజంగానే సైనికుడే అక్కడికి వచ్చి నిల్చున్నాడేమో అనేలా విగ్రహాన్ని రూపొందించారు.రాఖీ పండుగ సందర్భంగా కద్వాస్ సోదరి.. సైనికుడి విగ్రహానికి రాఖీ కట్టింది. ఈ సందర్భంగా తీసినదే ఈ ఫొటో. అయితే ఇది మూడు సంవత్సరాల క్రితం నాటి ఫొటో. కానీ ప్రతి సంవత్సరం రాఖీ పండుగ నాడు ఎవరో ఒకరు ఈ ఫొటోను సోషల్ మీడియాలో షేర్ చేస్తూనే ఉంటారు. అలానే ఈసారి రాఖీ పండుగ సందర్భంగా ఈ ఫొటో మరోసారి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతుంది.అయితే కద్వాస్ సోదరి ప్రతి సారి రాఖీ పండుగ సందర్భంగా అన్న విగ్రహానికి రాఖీ కట్టడం మాత్రం మర్చిపోదని అంటున్నారు. ఈసారి రక్షాబంధన్ నాడు ప్రవీణ్ కుమార్ అనే ఐఎఫ్ఎస్ అధికారి అందరూ కొన్నే త్యాగం చేయగలరు.. కానీ కొందరు మాత్రం సర్వస్వం త్యాగం చేస్తారు అనే క్యాప్షన్‌తో షేర్ చేసిన ఫొటో మరోసారి వైరల్ అవుతోంది.

## ఢిల్లీలో దంచికొడుతున్న వాన.. వందకు పైగా విమానాలు ఆలస్యం



న్యూఢిల్లీ-నవభూమి: దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. శుక్రవారం అర్ధరాత్రి నుంచి కుండపోతగా కురుస్తున్న వానలతో లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. రోడ్లు జలమయమయ్యాయి. నోయిడా, గురుగ్రామ్‌లో భారీ వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పంచ్‌కుయన్ మార్గ్, కన్నౌట్ ప్యాలెస్, మథుర రోడ్డు, భారత్ మండపం సహా పలు ప్రాంతాల్లో భారీగా నీరు చేరింది. దీంతో వాహనదారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.%మరోవైపు వర్షాల నేపథ్యంలో విమాన సర్వీసులకు తీవ్ర ఆటంకం కలుగుతున్నది. ఢిల్లీ విమానాశ్రయం నుంచి రాకపోకలు సాగించే 100కు పైగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరో నాలుగు విమానాలు రద్దయ్యాయి. ఈ నేపథ్యంలో ఢిల్లీ ఎయిర్‌పోర్టు అడ్వైజరీ జారీ చేసింది. విమాన సర్వీసులకు సంబంధించి ప్రయాణికులు ఎప్పటికప్పుడు తమ తమ విమానయాన సంస్థల నుంచి తాజా సమాచారం తెలుసుకోవాలని సూచించింది. ప్రతికూల వాతావరణం కారణంగా విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయని, ప్రయాణికులు సహకరించాలని ఇండిగో, స్పైస్‌జెట్ వంటి సంస్థలు తమ ప్రయాణికులను కోరాయి.

# టమాటా రేట్లపై కేంద్రం గుడ్ న్యూస్



న్యూఢిల్లీ-నవభూమి: వర్షాకాలంలో కూర గాయల ధరలు మండిపోతుంటాయి ,..ముఖ్యంగా టమాటా, ఉల్లిపాయల ధరలు సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తుంటాయి. గత రెండేళ్లుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఈసారి కూడా కూరగాయల ధరలు భారీగానే పెరిగాయి. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు ఊరటనిస్తూ భారీ శుభవార్త చెప్పింది. టమాటా ధరలపై భారీ సబ్సిడీ ప్రకటించింది. ఢిల్లీలో కిలో టమాటా 47 నుంచి 60 రూపాయలకే అందించనుంది. మిగతా నగరాల్లోనూ ధరలు అదుపులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటోంది. మరి మన తెలుగు రాష్ట్రాల్లో టమాటా ధర ఎంత ఉందంటే..
వర్షాకాలం వచ్చిందంటే చాలు కూరగాయల రేట్లు.. సామాన్యులకు కన్నీళ్లు తెప్పిస్తుంటాయి. మరీ ముఖ్యంగా వంటల్లో అధికాంగా వాడే టమాటా, ఉల్లిపాయ ధరలు కొండెక్కుతాయి. వానలు, పంటలకు తెగుళ్లు, దిగుబడి తగ్గిపోవడం, రవాణా నిలిచిపోవడం కారణాలు ఏవైనా సరే కూరగాయల ధరలు పైపైకి చేరి జనాలను భయపెడుతుంటాయి. గత రెండేళ్లుగా వర్షాకాలంలో టమాటా, ఉల్లి ధరలు సామాన్యులను బెంబేలెత్తించాయి. టమాటా పండించిన రైతులు లక్షాధికారులు అయితే.. కొనే సామాన్యులు మాత్రం వామ్మో టమాటా అని భయపడ్డారు. ఆ స్థాయిలో రేట్లు పెరిగాయి. ఇక ఈ ఏడాది మరి అంత కాకపోయినా.. కూరగాయాల ధరలు కాస్త ఎక్కువగానే ఉన్నాయి. దీంతో కేంద్ర ప్రభుత్వం సామాన్యులకు ఊరట కలిగించేందుకు రెడీ అవుతోంది. టమాటా ధర మీద భారీగా సబ్సిడీ ప్రకటించింది. ఆ వివరాలు.దేశ రాజధాని ఢిల్లీలో టమాటా ధరలు మండిపోతున్నాయి. సామాన్యులపై భారం పడకుండా ఉండేందుకు.. తక్కువ ధరకే టమాటాలు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. నేషనల్ కోఆపరేటివ్ కన్జ్యూమర్స్ ఫెడరేషన్ (%చీజజఖీ%) ద్వారా టమాటాలపై భారీ సబ్సిడీ ప్రకటించింది. దీంతో దేశ రాజధాని ఢిల్లీలో కిలో టమాటా 47 నుంచి 60 రూపాయల మధ్య అందించనున్నట్లు కేంద్రం తెలిపింది. భారీ వర్షాల కారణంగా పంట నష్టం వాటిల్లడంతో టమాటా ధరలు పెరిగాయి. ప్రజలకు ఊరట కలిగించేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది. ఇప్పటివరకు 27, 300 కిలోల టమాటాలను సబ్సిడీ ధరలకు అమ్మినట్లు వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఆగస్టు 4 నుంచి కేంద్రం టమాటా ధరలపై సబ్సిడీ అమలు చేస్తోంది. దీని కోసం అజాపూర్ మండి నుంచి టమాటాలను కొనుగోలు చేస్తున్నారు. వాటిని ప్రజలకు 47 నుంచి 60 రూపాయలకు అందిస్తున్నారు. అయితే ఢిల్లీలో బహిరంగ మార్కెట్‌లో సగటున కిలో టమాటా ధర 73 రూపాయలుగా ఉంది. ఉత్తర, పశ్చిమ ఢిల్లీ ప్రాంతాల్లో భారీ వర్షాల వల్ల పంటలు దెబ్బతిన్నాయి. దీని కారణంగా టమాటా దిగుబడి తగ్గిపోయింది. జులై చివరి వారంలో ఈ ధరలు మరింత పైకి చేరాయి. ఏకంగా కిలో టమాటా ధర 85 రూపాయలకు చేరింది. టమాటా ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్యులు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారు. కొనాలంటేనే భయపడుతున్నారు. ఈక్రమంలో కేంద్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు ద్వారా సబ్సిడీ రేటలకు టమాటాలు అమ్ముతోందిశుక్రవారం (ఆగస్టు 08) నాటికి ముంబైలో కిలో టమాటా 58 రూపాయలు, చెన్నైలో 50 రూపాయలుగా ఉంది. ఇక అదే మన తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే.. హైదరాబాద్‌లో కిలో టమాటా ధర 34 నుంచి 40 రూపాయల మధ్యధర ఉంది. దేశ వ్యాప్తంగా సగటున కిలో టమాటా ధర 52 రూపాయలు కాగా, గత ఏడాది ఇది 54 రూపాయలుగా ఉంది. 2023లో సగటు ధర 136 రూపాయలకు చేరింది. అయితే ఈసంవత్సరం ఇప్పటి వరకు కూడా టమాటా ధరలు అదుపులోనే ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది.

## గ్రీన్ హైడ్రోజన్ నౌకల దిశగా భారత్ తొలి అడుగు



న్యూఢిల్లీ-నవభూమి: గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత నౌకల అభివృద్ధిలో దేశం ముందడుగు వేస్తోందని కేంద్ర నౌకాశ్రయాలు, నౌకాయాన, జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ అన్నారు. పర్యావరణానికి అనుకూలంగా, నావికా రవాణా రంగాన్ని నూతన దిశలో తీసుకెళ్లే లక్ష్యంతో హైడ్రోజన్ ఇంధనాన్ని వినియోగించే నౌకలపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని వెల్లడించారు. శుక్రవారం లోక్‌సభలో ఎంపీ కేశినేని శివనాథ్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. స్వదేశీ సాంకేతిక పరిజ్ఞానంతో పూర్తిగా హైడ్రోజన్ ఇంధన కణాలతో నడిచేలా కొచ్చిన్ షిప్‌యార్డ్ లిమిటెడ్, మజగాన్ డాక్ షిప్‌బిల్డర్స్ లిమిటెడ్ సంస్థలు చెరొక నౌకను నిర్మిస్తున్నాయని తెలిపారు. జాతీయ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ కింద 2025-26 వరకు రూ.115 కోట్ల బడ్జెట్‌ను కేటాయించామని వెల్లడించారు.

# ట్రంప్‌తో ఎలా డీల్ చేయాలో మోదీకి సలహా ఇస్తా.. ఇజ్రాయెల్ ప్రధాని

న్యూఢిల్లీ-నవభూమి: భారత్ నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ .. సుంకాల మోత మోగిస్తోన్న సంగతి తెలిసిందే. రష్యా నుంచి ఆయిల్ కొనుగోలు చేస్తున్నారనే వంకతో భారత్‌పై 50 శాతం సుంకాలు విధించారు. రష్యా చమురు కొనుగోలు ఆపకపోతే వీటిని మరింతగా పెంచుతానంటూ బెదిరింపులకు దిగారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజిమిన్ నెతన్యాహు ఆసక్తికరంగా స్పందించారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో ఎలా డీల్ చేయాలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కి కొన్ని సలహాలు ఇస్తానని అన్నారు. "డొనాల్డ్ ట్రంప్, నరేంద్ర మోదీ ఇద్దరూ నాకు మంచి మిత్రులు.. అమెరికా అధ్యక్షుడితో ఎలా వ్యవహరించాలో భారత ప్రధానికి సలహాలు ఇస్తారు.. కానీ, వాటిని ఆయనకు వ్యక్తిగతంగా మాత్రమే చెబుతా" అంటూ ఇండియాకు చెందిన జర్నలిస్టుల బృందంతో జరిగిన సమావేశంలో తెలిపారు. అంతేకాదు, తాను త్వరలోనే భారత్ పర్యటనకు వస్తానని చెప్పారు.భారత్- అమెరికాల మధ్య సంబంధాలు చాలా బలంగా ఉన్నాయన్న నెతన్యాహు.. టారిఫ్‌ల వివాదాన్ని తక్షణమే పరిష్కరించుకోవాలని ఇరుదేశాలకు సూచించారు. వారి వారి జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా... ఏకాభిప్రాయంతో ముందుకెళ్లాలని హితవు పలికారు. ఈ రెండూ తమకు మిత్రదేశాలైనందున వివాదం పరిష్కారం ఇజ్రాయెల్‌కూ మేలు చేస్తుందని నెతన్యాహు అభిప్రాయపడ్డారు. తీవ్రవాదంపై పోరులోనూ భారత్‌తో కలిసి పనిచేస్తామని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకుంటామని తెలియజేశారు. అటు, ఇజ్రాయెల్‌లోని భారత దౌత్యవేత్త జేపీ సింగ్‌తోనూ భేటీ అయిన బెంజిమిన్ నెతన్యాహు .. ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలపై చర్చించినట్లు తెలుస్తోంది.

**చుక్కలు చూపిస్తున్న బంగారం.. తులంఏలక్ష**

కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో ఇజ్రాయెల్ తయారీ ఆయుధాలను భారత్ వినియోగించింది.. ఇరు దేశాల మధ్య రక్షణ సహకారానికి ఇది నిదర్శనమని ఆయన బెంజిమిన్ నెతన్యాహు అన్నారు. యుద్ధ క్షేత్రంలో ఇజ్రాయెల్ ఆయుధాలు చాలా సమర్థవంతంగా పనిచేశాయని పేర్కొన్నారు. " భారత్ చాలా పెద్ద దేశం.. అన్ని ప్రాంతాల్లో నిఘా అంత సులభం కాదు.. కాబట్టి భారత్‌కు గగనతల నిఘా వ్యవస్థలో సహాయానికి సిద్ధంగా ఉన్నాం..నిఘా సమాచారంతో పాటు, ఉగ్రవాదులు దాడి చేసే ముందు వారిని పట్టుకునే భౌతిక సామర్థ్యం మనకు అవసరం.. మనం ఎల్లప్పుడూ ముందుండాలి,.. మనల్ని విచ్ఛిన్నం చేయడానికి అనుమతించకూడదు, రాబోయే దానికంటే ముందే మనం చర్య తీసుకోవాలి" అని నెతన్యాహు అన్నారు. కాగా, ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌తో కొనసాగిన సైనిక ఘర్షణల్లో హార్పిల్ డ్రోన్లతో పాటు డీఆర్డీఓతో కలిసి ఇజ్రాయెల్ సంయుక్తంగా రూపొందించిన బరాక్- 8 క్షిపణులను భారత్ సైన్యం ఉపయోగించింది.



# తడికి చెదరకుండా..

వానాకాలం ఎన్ని జాగ్రత్తలు పాటించినా, అడపాదడపా తడుస్తూనే ఉంటాం. ఇలా తడిచిన ప్రతిసారీ మేకప్ సరిచేసుకోవడం అన్నిసార్లూ వీలుపడదు. కాబట్టి ఈ కాలానికి తగిన మేకప్ ఎంచుకోవాలి. పరిశుభ్రం: మేక్‌పకు తగ్గట్టు ముఖ చర్మం శుభ్రంగా ఉంచుకోవాలి. ముఖం మీద తేమ, జిడ్డులను తొలగించుకుని ఆ తర్వాతే మేకప్ మొదలుపెట్టుకోవాలి. మాయిశ్చరైజర్: పగటివేళ ఆయిల్ ఫ్రీ మాయిశ్చరైజర్ మాత్రమే ఉపయోగించాలి. ముఖం జిడ్డుగా మారకుండా ఉండడానికి ఇది తోడ్పడుతుంది. సన్ ప్రొటెక్షన్: వానాకాలం కదా అని సన్‌స్క్రీన్ మానుకోకూడదు. ఈ కాలంలో కూడా 30 కంటే ఎక్కువ ఎస్‌పిఎఫ్ ఉన్న సన్‌స్క్రీన్ వాడుకోవాలి. మాయిశ్చరైజర్ అప్లై చేసిన తర్వాత సన్‌స్క్రీన్, ఆ తర్వాత ఫౌండేషన్ సరైన ఛాయిస్. ప్రైమర్: మేకప్ వన్నె తగ్గకుండా ఉండాలంటే ప్రైమర్ కూడా తప్పనిసరిగా వాడాలి. ముడతలను కనపడనివ్వకుండా చేసే ప్రైమర్‌తో యంగర్ లుక్ వస్తుంది. తక్కువ మేకప్: ముఖం మీద మేకప్ ముద్దలు కట్టకుండా, గీతలు పడకుండా ఉండాలంటే, వీలైనంత తక్కువ మేకప్ వేసుకోవాలి. తప్పనిసరి అయితే టింటెడ్ మాయిశ్చరైజర్, కన్‌సీలర్లను ఉపయోగించుకోవచ్చు. బ్రాంజర్: కళ్లు ఆకర్షణీయంగా కనిపించాలంటే బ్రాంజర్ వాడుకోవాలి. తాజాగా, సహజసిద్ధ సౌందర్యంతో మెరిసిపోవాలంటే నుదురు, చీక్ బోన్స్, చుబుకం, ముక్కు మీద బ్రాంజర్ అప్లై చేయాలి. ఈ కాలంలో క్రీమ్ రూపంలోని బ్రాంజర్లనే ఎంచుకోవాలి.

షిమ్మర్ వద్దు: అవసరానికి మించిన మెరుపులు ఈ



# మందుల వాడకం ఇలా...



**సాధారణంగా మాత్రలు మింగడానికి నీళ్లనే ఆశ్రయిస్తూ ఉంటాం. కానీ కొందరు పండ్లరసం, పాలతో మందులు మింగుతూ ఉంటారు. కానీ నిజానికి మందులను కొన్ని పదార్థాలతో జోడించి తీసుకోకూడదు. అవేంటంటే..**

**ఔషధాలను కొన్ని పదార్థాలతో జోడించినప్పుడు, వాటి ప్రభావాలు పెరగవచ్చు లేదా తగ్గిపోవచ్చు. అరుదుగా ఊహించని దుష్ప్రభావాలకు దారి తీయవచ్చు. కాబట్టి ఔషధాలతో కలపకూడని ఘన, ద్రవ పదార్థాల గురించి తెలుసుకుందాం!**

**ద్రాక్ష రసం:** ఔషధాలతో జోడించకూడని ద్రవ పదార్థమిది. ద్రాక్షరసం దాదాపు అన్ని మందులతో ప్రతికూలంగా ప్రతిస్పందిస్తుంది. అలాగే ద్రాక్షరసం శరీరం ఔషధాన్ని శోషించుకునే తీరును కూడా ప్రభావితం చేస్తుంది. ద్రాక్షరసం, స్టాటిన్స్ (రక్తంలో కొవ్వును కరిగించే మందులు), క్యాల్షియం ఛానల్ బ్లాకర్స్ (గుండె జబ్బు మందులు)... ఈ మూడు ప్రమాదకరమైన సమ్మేళనం. ఇవి గుండె వేగాన్ని, రక్తపోటును ప్రభావితం చేస్తాయి.

**బ్రొకొలి, పాలకూర:** రక్తపు గడ్డలను అరికట్టే కొన్ని మందులను, విటమిన్ కె ఎక్కువగా కలిగి ఉండే బ్రొకొలి, పాలకూరలతో కలిపి తీసుకోకూడదు. ఇలా తీసుకోవడం వల్ల తీసుకునే మందుల ప్రభవం తగ్గిపోయే ప్రమాదం ఉంటుంది.

**అరటిపండు, రెడ్ వైన్:** మానసిక కుంగుబాటుకు మందులు వాడుకునేవారు, అరటిపండు, రెడ్ వైన్ తీసుకోవడం వల్ల వారిలో రక్తపోటు విపరీతంగా పెరిగిపోయే ప్రమాదం ఉంటుంది.

**కాఫీ:** కాఫీ లేదా కెఫీన్ కలిగి ఉండే పానీయాలు బ్రోంఖోడిలేటర్స్‌ను ప్రభావితం చేస్తాయి. కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేసి, తలతిరుగుడు, వాంతులు, తలనొప్పి లాంటి దుష్ప్రభావాలను కలిగిస్తాయి. కాబట్టి శ్వాసకోశ సమస్యలకు మందులు వాడుకునే వాళ్లు కాఫీని పరిమితం చేయాలి.

# రోజూ వైన్ తాగితే బరువు తగ్గుతారా ?



నిత్యం పరిమిత మోతాదులో వైన్ తాగితే గుండె జబ్బులు రాకుండా ఉంటాయని, బరువు తగ్గవచ్చని చెబుతుంటారు. వైన్‌లో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయని, అవి కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయని, కనుక రోజూ తగిన మోతాదులో వైన్ తాగితే ఆరోగ్యకర లాభాలు ఉంటాయని కూడా వైద్యులు చెబుతుంటారు. అలాగే వైన్ తాగడం వల్ల బరువు తగ్గవచ్చని కూడా వారు అంటుంటారు. అయితే అసలు ఇందులో నిజమెంత ? అంటే.. ఈ విషయాన్ని తేల్చడానికే హార్వర్డ్ యూనివర్సిటీ సైంటిస్టులు పరిశోధనలు చేశారు. వారు మధ్య వయస్సు ఉన్న 19,220 మంది మహిళలను 12.9 సంవత్సరాల పాటు పరిశీలించారు. వారిలో కొందరు రెడ్ వైన్ తాగేవారు ఉండగా, కొందరు వైట్ వైన్ తాగేవారు, కొందరు ఆల్కహాల్ తీసుకోని వారు ఉన్నారు. ఈ క్రమంలో చివరికి తేలిందేమిటంటే... రెడ్ వైన్ తాగిన వారు బరువు పెరగ్గా, వైట్ వైన్ తాగిన వారు బరువు తగ్గినట్లు గుర్తించారు. ఇక ఆల్కహాల్ తీసుకోని వారు బరువు పెరిగే అవకాశం 43 శాతం వరకు ఉంటుందని తేల్చగా, వైన్ తాగిన వారు బరువు పెరిగే అవకాశం 33 శాతం వరకు ఉంటుందని నిర్ధారించారు. అందువల్ల నిత్యం తగిన మోతాదులో వైట్ వైన్ తాగితే బరువు తగ్గవచ్చని, రెడ్ వైన్ తాగితే బరువు పెరుగుతారని సైంటిస్టులు చెబుతున్నారు.



## ఈ నూనెను వాడితే చాలు.. జుట్టుకు రంగు వేయాల్సిన అవసరం లేదు..

మారిన జీవనశైలి, సరైన ఆహారం తీసుకోక పోవడం వల్ల చాలా మందికి చిన్నవయసులోనే అనేక జుట్టు సమస్యలు వస్తున్నాయి. జుట్టు రాలిపోవడం, తెల్లగా మారడం వంటి సమస్యలతో ఇబ్బందిపడుతుంటారు. సాధారణంగా తెల్లజుట్టును నల్లగా మార్చుకోవడానికి చాలా మంది హెయిర్ డై వాడుతుంటారు.

అయితే, హెయిర్ డై ఉపయోగించకుండా సహజంగా తెల్ల జుట్టును నల్లగా మార్చుకోవచ్చు. మీరు ఇంట్లోనే తయారుచేసుకునే ప్రత్యేక హెయిర్ ఆయిల్ సహాయంతో తెల్ల జుట్టును సహజంగా నల్లగా మార్చుకోవచ్చు.

# భరతనాట్యమే గెలిపించింది



సంగీతం, నృత్యం, క్రీడలు ఈ మూడూ భిన్నమైన అభిరుచులు... అంతకు మించిన భిన్నమైన రంగాలు. అయినప్పటికీ మూడింట్లో ప్రత్యేకత చాటుకుంది చెన్నైకి చెందిన శివశ్రీ స్కందప్రసాద్. తన కన్నడ భక్తి గీతంతో ప్రధాని మోదీ ప్రశంసలను అందుకున్న శివశ్రీ, తాజాగా 'ఐరన్‌మ్యాన్ 70.3' నాల్గవ ఎడిషన్ పూర్తి చేసి, తనలోని క్రీడా స్ఫూర్తిని సైతం చాటుకోవడం విశేషం. త్వరలో బీజేపీ ఎంపీ తేజస్వీసూర్యను వివాహం చేసుకోబోతున్న ఈ బహుముఖ కళాకారిణి గురించిన మరిన్ని ఆసక్తికరమైన విశేషాలు...

అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవ వేడుకల్లో 'పూజిలలెండె హూగళ తండె' అనే కన్నడ భక్తి గీతాన్ని ఆలపించి, ప్రధాని మోదీ ప్రశంసలు అందుకోడంతో తొలిసారి వెలుగులోకొచ్చింది 28 ఏళ్ల శివశ్రీ. ప్రధాని ప్రశంసల గురించి ప్రస్తావిస్తూ... "నాలాంటి యువ కళాకారులను అంతటి గొప్ప వ్యక్తి ప్రస్తావించడం ఎంతో ప్రోత్సాహకరం. భారతీయ సంస్కృతి విలువను అర్థం చేసుకుని, ప్రతి పౌరుడూ బాధ్యతగా ఈ వారసత్వాన్నీ ముందుకు తీసుకువెళ్లడానికి ఈ ప్రశంస ఎంతో తోడ్పడుతుంది" అంటూ శివశ్రీ ఒక సందర్భంలో మీడియాతో చెప్పుకొచ్చింది. కర్నాటక సంగీతంలో దిట్ట అయిన శివశ్రీ భరతనాట్య కళాకారిణి కూడా! 1996, ఆగష్టు ఒకటిన చెన్నైలో పుట్టిన ఈ కళాకారిణి, మృందగ విద్వాంసుడైన శ్రీ జె. స్కందప్రసాద్ సంతానం. ఆయన ద్వారానే, శివశ్రీ సంగీత ప్రపంచంలోకి అడుగు పెట్టింది. శాస్త్ర యూనివర్శిటీ నుంచి బయోఇంజనీరింగ్ బ్యాచిలర్స్ డిగ్రీ పూర్తి చేసిన ఈ కళాకారిణి, మద్రాసు యూనివర్శిటీ నుంచి భరతనాట్యంలో డిగ్రీ పొందింది. శివశ్రీ తొలిసారిగా ప్రముఖ దర్శకుడు మణిరత్నం చిత్రం, పొన్నియన్ సెల్వన్‌లో ఎ.ఆర్.రహమాన్ సంగీత దర్శకత్వంలో, హెల్వై నీను అనే పాట కూడా పాడింది. ఈ గాయని 64 భారతీయ కళలను ప్రోత్సహించే 'ఆహుతి' అనే వేదికను కూడా స్థాపించింది.

**ప్రదర్శనలు- అవార్డులు...**

శివశ్రీ భరతనాట్య ప్రయాణం ఆమె మూడవ ఏటలోనే మొదలైంది. కలైమామణి శ్రీమతి కృష్ణకుమారి నరేంద్రన్, ఆచార్య చూడామణి గురు శ్రీమతి రోజా కన్నన్‌ల ఆధ్వర్యంలో భరతనాట్యం నేర్చుకున్న శివశ్రీ, మ్యూజిక్ అకాడమీ, నారద గాన సభ, శ్రీకృష్ణ గాన సభలతో పాటు చెన్నైలో ఎన్నో నాట్య ప్రదర్శనలు ఇచ్చింది. శివశ్రీ ఇండియన్ కౌన్సిల్ ఫర్ కల్చరల్ రిలేషన్స్ ద్వారా భారతదేశానికి ప్రాతినిధ్యం వహించి, 2018లో డెన్‌మార్క్‌లో, 2019లో దక్షిణ కొరియాలో నాట్య ప్రదర్శనలివ్వడం విశేషం. తన నాట్య, సంగీత ప్రదర్శనల ద్వారా సమ్మాన్ అవార్డు, భరత కళా చూడామణి అవార్డులతో పాటు మరెన్నో అవార్డులను కూడా గెలుచుకుంది. శివశ్రీ తన యూట్యూబ్ ఛానల్, ఇన్‌స్టా, ఫేస్‌బుక్‌లో ఎప్పటికప్పుడు తాజా వీడియోలను పోస్ట్ చేస్తూ ఉంటుంది. ఈమె యూట్యూబ్ ఛానల్‌కు 2 లక్షల మంది సబ్‌స్క్రైబర్లు ఉన్నారు.

**నా నేస్తం సైకిల్...**

తన కళాత్మక నైపుణ్యాలతో రాణించడంతోనే సరిపెట్టుకోకుండా, సైక్లింగ్, ట్రెక్కింగ్ మొదలైన క్రీడల్లో కూడా మెరుగైన ప్రతిభను కనబరుస్తోంది శివశ్రీ. తాజాగా ఐరన్‌మ్యాన్ 70.3 నాల్గవ ఎడిషన్‌లో సైక్లింగ్ రేసును విజయవంతంగా పూర్తి చేసిందామె. ఆ పోటీల గురించి ఆమె ప్రస్తావిస్తూ... "నా బడి చదువంతా సైకిల్‌తోనే సాగింది. డాన్స్ తరగతులకూ, సంగీత తరగతులకూ.. ఇలా ఎక్కడకు వెళ్లాలన్నా నేను సైకిల్ మీదే వెళ్లేదాన్ని. అయితే ఐరన్‌మ్యాన్ రేసులో భాగంగా ఏకబిగిన 90 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కడమన్నది పూర్తిగా భిన్నమైన అనుభవం. పైగా గోవాలోని వేడి, తేమతో కూడిన వాతావరణంలో సైకిల్ తొక్కడం ఆషామాషీ వ్యవహారం కాదు. నేను రిలే పోటీలో సైక్లింగ్ విభాగాన్ని ఎంచుకున్నాను. నా కోచ్ హేమ, పరుగు పందేన్ని పూర్తి చేస్తే, హర్షిణి ఈత పోటీని పూర్తి చేసింది. ఈ పోటీకి సిద్ధపడాలని నిశ్చయించుకున్నప్పుడు, 90 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కగలుగుతానా? అని భయపడ్డాను. కానీ నా సహ క్రీడాకారుణులిద్దరూ నన్నెంతో ప్రోత్సహించి పోటీలకు సిద్ధం చేశారు. పోటీకి నెల రోజుల ముందు నేను ఒక ప్రదర్శన కోసం అమెరికా వెళ్లాను. అక్కడ ఉన్న నెల రోజులూ సైకిల్ తొక్కడం, వ్యాయామం చేయడం సాధన చేశాను. తిరిగి భారతదేశానికి చేరుకున్న తర్వాత, ఆహారం మీద దృష్టి పెట్టాను. మాంసకృత్తులు, పీచు మోతాదు పెంచాను. నీళ్లు కూడా ఎక్కువ తాగడం మొదలుపెట్టాను. సైకిల్ తొక్కడంవెనకున్న సైన్స్‌తో పాటు శరీర పనితీరు గురించి లోతుగా తెలుసుకున్నాను. అలాగే సామర్థ్యాన్ని పెంచడానికి తోడ్పడే శక్తి వ్యవస్థలు, కండరాల రికవరీ, పోషకాల ప్రాముఖ్యతల గురించి నేర్చుకున్నాను. ఇవన్నీ నా శిక్షణకు ఎంతో బాగా తోడ్పడ్డాయి" అంటూ చెప్పుకొచ్చింది.

**నాట్యమే సహాయపడింది**

"ఐరన్‌మ్యాన్ పోటీకి రెండు వారాల ముందు కొత్త సైకిల్ కొనుగోలు చేసి, పోటీకి ఒక్క రోజు ముందు 60 కిలోమీటర్ల దూరం సైకిల్ తొక్కాను. అలాగే సరికొత్త సైకిల్‌తో పోటీలో పాల్గొన్నాను. సాధారణంగా ఎవరూ ఇలాంటి రిస్క్ తీసుకోరు. పోటీలోకి అడుగు పెట్టగానే ఓ పక్క సంతోషం, మరో పక్క భయం నన్ను ఆవరించాయి. అయినా పోటీలో గెలిచి తీరాలనే పట్టుదల అంతకంతకూ పెరిగిపోయింది. పోటీలో డీహైడ్రేషన్‌కు గురి కాకుండా నిరంతరం ఎలక్ట్రొలైట్స్‌తో కూడిన నీళ్లు తాగడంతో పాటు శక్తి కోసం, కార్బ్స్ కలిగి ఉండే బార్స్, జెల్స్ తీసుకున్నాను. నిజం చెప్పాలంటే ఈ పోటీలో సమర్థంగా సైకిల్ తొక్కడానికి సైక్లింగ్ సాధన కంటే, నా 23 ఏళ్ల భరతనాట్య సాధనే ఎక్కువగా తోడ్పడిందని చెప్పాలి. భరతనాట్యంలోని 'అరమండి'వల్ల పిరుదులు, పిక్కలు దృఢంగా మారడంవల్లే నేను అంత దూరం సైకిల్ తొక్కగలిగాననే భావిస్తున్నాను" అంటూ శివశ్రీ తన అనుభవాలను పంచుకుంది.

**ఏమిటీ 'ఐరన్‌మ్యాన్ 70.3'?**

మానసిక, శారీరక దారుఢ్యాలను, శక్తిసామర్థ్యాలను పరీక్షించే పోటీగా 'ఐరన్‌మ్యాన్ 70.3'కి ప్రపంచ వ్యాప్తంగా గొప్ప పేరుంది. ఇందులో 1.2 మైళ్లు స్విమ్మింగ్, 56 మైళ్లు సైక్లింగ్, 13.1 మైళ్లు రన్నింగ్ ఉంటాయి. మొత్తం కలిపి 70.3 మైళ్ల రేస్ ఇది. ఎంతో అనుభవమున్న క్రీడాకారులు, ఒలింపిక్ పతక విజేతలు ఈ పోటీలో పాల్గొని సత్తా చాటుకుంటూ ఉంటారు. ఈ పోటీల్లో ఒక్కరే పాల్గొనవచ్చు. లేదా మూడు విభాగాలకు ముగ్గురు వేర్వేరు క్రీడాకారులు కలిసి ఒక బృందంగా కూడా పాల్గొనవచ్చు. శివశ్రీ పెళ్లాడబోతున్న బీజేపీ నేత, తేజస్వీసూర్య ఈ పోటీలో పాల్గొన్న మొట్టమొదటి ప్రజా ప్రతినిధిగా పేరు తెచ్చుకున్నారు. 50 దేశాల క్రీడాకారులు పాల్గొనే 'ఐరన్ మ్యాన్ 70.3' పోటీని సూర్య 8 గంటల 27 నిమిషాల్లో పూర్తి చేయడం విశేషం.

**తేజస్వితో పెళ్లి...**

బీజేపీ నేత, బెంగుళూరు సౌత్ ఎంపీ తేజస్వీసూర్యతో శివశ్రీ స్కందప్రసాద్‌కు ఇటీవల నిశ్చితార్థం జరిగింది. వీరి పెళ్లి మార్చిలో జరగనుందనే వార్తలు ప్రచారంలో ఉన్నాయి

# అన్నంలో ప్రొటీన్లు పోకుండా




అన్నం తింటే లావైపోతాం. దీన్లో పిండిపదార్థాలు, చక్కెరలు మాత్రమే ఉంటాయి అనేది ఇప్పటివరకూ మనకున్న నమ్మకం. కానీ అన్నంలో ప్రొటీన్ల శాతం క్రమంగా పెరుగుతోందని పరిశోధనల్లో వెల్లడైంది. అటుకులు, మరమరాలు, బ్రౌన్ రైస్, పారాబాయిల్డ్ రైస్, పాలిషడ్ రైస్... ఇలా దక్షిణ భారతదేశంలో వాడుకలో ఉండే బహురూప బియ్యం మీద జరిపిన పరిశోధనల ద్వారా బియ్యాన్ని ప్రొటీన్ డైట్‌లో భాగం చేసుకోవచ్చనే వాస్తవం తెలిసింది. అయితే బియ్యంలో పోషకనష్టం జరగకుండా ఉండాలంటే తెల్లగా పాలిష్ పట్టకూడదు. బియ్యాన్ని పాలిష్ పట్టడం వల్ల పైపొరల్లో ఉండే బి1, బి2, బి6 విటమిన్లు నష్టపోయి పిండి పదార్థాలు మాత్రమే మిగిలిపోతాయి. కాబట్టి సన్నబియ్యం బదులుగా మర ఆడించని లేదా ఒక పట్టు బియ్యం, దంపుడు బియ్యం తినటం అలవాటు చేసుకోవాలి. అలాగే పోషకాహార లోపం పెద్దలతో పాటు పిల్లల్లో కూడా పెరుగుతోంది. అందుకు కారణం పదార్థాల్లోని పోషకాల పట్ల అవగాహన లేకపోవడమే!

ఐదేళ్లలోపు 39% మంది పిల్లల్లో వయసుకు తగిన ఎత్తు పెరగకపోవటమనే లోపం మన దేశంలో ఎంతోకాలంగా కొనసాగుతోంది. ఈ లోపానికి జన్యుపరమైన, వంశపారంపర్యమైన ఇతరత్రా కారణాలతోపాటు పోషకాహారలోపం కూడా ఓ ప్రధాన కారణమని పరిశోధనల్లో వెల్లడైంది. ఈ పోషకాహారలోపంలో కీలకమైంది తగినంత ఎదుగుదలకు తోడ్పడే ప్రొటీన్ ఆహారంలో ఉండకపోవటం. ఇందుకు ప్రధాన కారణం ఏ పదార్థాల్లో ప్రొటీన్లు, ఇతర పోషకాలు ఉంటాయో అవగాహన లేకపోవటమే! ఈ దిశగా ఆలోచించి ప్రొటీన్లు ఎక్కువగా ఉండే మాంసాహారం మీద పరిశోధన చేసినప్పుడు ఆసక్తికరమైన విషయాలు వెల్లడయ్యాయి. వేర్వేరు మాంసాల్లోని ప్రొటీన్ల పరిమాణాల్లో, ఒకే జంతువులోని వేర్వేరు శరీర భాగాల్లోని ప్రొటీన్ పరిమాణాల్లో హెచ్చుతగ్గులున్నట్టు తెలిసింది. ఈ పరిశోధన ఆధారంగా విడుదలచేసిన ఫుడ్ టేబుల్ ఆధారంగా పిల్లలకు ఆహారం అందించగలిగితే ప్రొటీన్ లోపాన్ని అరికట్టవచ్చు.



# కీటో డైట్ పాటిస్తున్నారా..? ఈ ఆహారాలను తినండి..!



నేటి తరుణంలో బరువు తగ్గాలనుకునే చాలా మంది కీటో డైట్ పాటిస్తున్నారు. అంతేకాదు, డయాబెటిస్, థైరాయిడ్, పీసీవోడీ సమస్యలు తదితర అనేక అనారోగ్య సమస్యలకు కీటో డైట్ ఉపయోగంగా ఉంటుందని తెలియడంతో అనేక మంది ఈ డైట్‌ను ఫాలో అవుతున్నారు. అయితే కీటో డైట్‌లో కార్బొహైడ్రేట్లు ఉన్న ఆహారాలను చాలా తక్కువగా, ఫ్యాట్లు, ప్రోటీన్లు ఉన్న ఆహారాలను ఎక్కువగా తినాలి. ఈ క్రమంలోనే కింద సూచించిన ఆహారాలను కీటో డైట్‌లో భాగం చేసుకుంటే మరింత మెరుగైన ఫలితాలను పొందవచ్చు. 1. చేపల్లో ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు పుష్కలంగా ఉంటాయి. అందువల్ల కీటోడైట్‌లో ఉన్న వారు చేపలను ఎక్కువగా తినాలి. నిత్యం కనీసం 85 గ్రాముల చేపలను తింటే ఫలితం ఉంటుంది. చేపల ద్వారా మనకు ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్లు కూడా లభిస్తాయి.

2. క్యాప్సికం, పుట్టగొడుగులు, కాలిఫ్లవర్, క్యాబేజీ, బ్రొకొలి, పాలకూర వంటి కూరగాయలను కూడా కీటో డైట్‌లో ఉన్నవారు తినవచ్చు. వీటిలో మన శరీరానికి కావల్సిన పొటాషియం, మెగ్నిషియం, విటమిన్ సి, కె వంటి ముఖ్యమైన పోషకాలు లభిస్తాయి.

3. కీటో డైట్‌లో ఉన్నవారు రెగ్యులర్‌గా చికెన్ తినాలి. దీని వల్ల ప్రోటీన్లు, ఫ్యాట్లు మనకు సమృద్ధిగా లభిస్తాయి.

4. కీటోడైట్ పాటించే వారు అవకాడోలను కూడా నిరభ్యంతరంగా తినవచ్చు. వీటిల్లో కార్బొహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఫ్యాట్లు, పొటాషియం, మినరల్స్ మనకు లభిస్తాయి.

5. కోడిగుడ్లను అత్యుత్తమ కీటోజెనిక్ డైట్‌గా చెప్పవచ్చు. వీటిల్లో కార్బొహైడ్రేట్లు తక్కువగా, ప్రోటీన్లు ఎక్కువగా ఉంటాయి. ఇవి మెటబాలిజాన్ని పెంచుతాయి. మెదడు యాక్టివ్‌గా ఉండేలా చూస్తాయి.

6. ఆలివ్ ఆయిల్, రాస్ప్ బెర్రీలు, స్ట్రాబెర్రీలు, బ్లాక్‌బెర్రీలు తదితర ఆహారాలను కూడా కీటోడైట్‌లో ఉన్నవారు తీసుకోవచ్చు. అయితే ప్రాసెస్ చేయబడిన మాంసాహారం, చీజ్, పెరుగు, తీపిగా ఉండే పండ్లు, డ్రై ఫ్రూట్స్, బ్రెడ్, అన్నం తదితర కార్బొహైడ్రేట్లు ఎక్కువగా ఉండే ఆహారాలను మాత్రం కీటోడైట్‌లో ఉన్నవారు మానేయాలి.




# నవ బిజినెస్

## బేర్‌మన్న స్టాక్ మార్కెట్



**ముంబై-నవభూమి:** దేశీయ స్టాక్ మార్కెట్‌లో ట్రంప్ సుంకాల పోటు కొనసాగుతోంది. ఈ దెబ్బతో శుక్రవారం సెన్సెక్స్ 765.47 పాయింట్ల నష్టంతో 79,857.79 వద్ద ముగియగా నిఫ్టీ 232.85 పాయింట్ల నష్టంతో 24,363.39 వద్ద క్లోజయింది. బీఎసఈలో లిస్టయిన కంపెనీల షేర్ల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లు పడిపోయి రూ.440.63 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్, నిఫ్టీ గత మూడు నెలల్లో ఇంత కనిష్ఠ స్థాయిలో ముగియడం ఇదే మొదటిసారి. గత ఆరు వారాల నుంచీ ఈ రెండు కీలక సూచీలు నష్టాల్లో నడుస్తున్నాయి. కొవిడ్ తర్వాత సూచీలు వరుసగా ఇన్ని వారాలు నష్టాలతో ముగియడం ఇదే మొదటిసారి. ట్రంప్ సుంకాల పోటు కారణంగా ఎఫ్‌పీఐలు శుక్రవారం సైతం పెద్ద ఎత్తున అమ్మకాలకు దిగాయి. దీంతో రియల్టీ, మెటల్, టెలికం, కన్జుమర్ డ్యూరబుల్, క్యాపిటల్ గూడ్స్, కమోడిటీ కంపెనీల షేర్లు తీవ్ర అమ్మకాల ఒత్తిడికి లోనవుతున్నాయి. అయితే నిఫ్టీకి 24,200-24150 మధ్య గట్టి మద్దతు కనిపిస్తోంది. ఆ స్థాయిని కూడా బ్రేక్ చేస్తే నిఫ్టీ 23,750 పాయింట్లకు కూడా పడిపోయే ప్రమాదం ఉందని టెక్నికల్ అనలిస్టుల అంచనా.పసిడి ధర మరింత పైకి : స్టాక్ మార్కెట్ పతనంలో పసిడి ధర శుక్రవారం మరింత జోరందుకుంది. ఢిల్లీలో 10 గ్రాముల మేలిమి బంగారం రూ.800 లాభంతో రూ.1,03,420కు చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. కిలో వెండి రూ.1,000 పెరిగి రూ1.15 లక్షల వద్ద ముగిసింది. గత ఐదు రోజుల్లోనే దేశీయ మార్కెట్‌లో 10 గ్రాముల మేలిమి బంగారం ధర రూ.5,800, కిలో వెండి ధర రూ.5,500 పెరిగాయి.

## భారత్ విమానాలకు గగనతలం మూసివేత.. 2 నెలల్లోనే పాక్‌కు రూ.400 కోట్ల నష్టం



**న్యూఢిల్లీ-నవభూమి:** పహల్గాం ఉగ్రదాడితో భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాక్‌పై భారత్ పలు ఆంక్షలు విధించింది. అందుకు ప్రతిగా పాక్ సైతం భారత్‌ను దెబ్బతీయాలనే దురుద్దేశంతో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అయితే ఆ నిర్ణయాల వల్ల పాక్‌కు భారీగా నష్టం వాటిల్లినట్లు తెలిసింది.

పహల్గాం ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్‌పై భారత్ విధించిన ఆంక్షలకు ప్రతీకారంగా భారత్ నుంచి వచ్చే విమానాలకు ఆ దేశం తన గగనతలాన్ని (%ఖఅతీంజూఖఎవ%) మూసివేసిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి భారత విమానాలకు తన గగనతలాన్ని మూసివేసింది. ఈ నిషేధం ఇప్పటికీ ఇంకా కొనసాగుతోంది. అయితే, ఈ నిర్ణయం కారణంగా ఏప్రిల్ 24 నుంచి జూన్ 20 మధ్య పాకిస్థాన్ ఎయిర్ పోర్ట్స్ అథారిటీకి రూ.4.10 బిలియన్ల నష్టం (భారత కరెన్సీలో రూ.410 కోట్లు) వాటిల్లింది. ఈ విషయాన్ని పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ అక్కడి అసెంబ్లీలో వెల్లడించినట్లు డాన్ నివేదించింది.పాక్ ఆంక్షల ప్రభావం రోజుకు 100 నుంచి 150 భారత్‌కు చెందిన విమానాలపై పడింది. దీని ఫలితంగా మొత్తం విమాన రాకపోకల్లో 20 శాతం తగ్గుదల నమోదైంది. దీంతో అధిక ఛార్జీల నుంచి ఆదాయం తగ్గినట్లు పాక్ మంత్రి అసెంబ్లీకి వివరించినట్లు డాన్ పేర్కొంది. ఈ నిర్ణయంతో రెండు నెలల్లోనే దాదాపు రూ.4.10 బిలయన్ల నష్టం వాటిల్లినట్లు తెలిపింది.విమానాలు ఒక దేశ గగనతలం మీదుగా ప్రయాణించినప్పుడు ఆ దేశానికి 'ఓవర్‌ఫ్లైట్ ఫీజులు' చెల్లించాల్సి ఉంటుంది. పశ్చిమ దేశాలకు వెళ్లే భారత విమానాలు ఎక్కువగా పాకిస్థాన్ గగనతలాన్ని ఉపయోగిస్తుంటాయి. పాక్ గగనతలాన్ని వినియోగించుకున్నందుకు ఏటా మిలియన్ల డాలర్లు ఆ దేశానికి ఓవర్‌ఫ్లైట్ ఫీజుల కింద చెల్లిస్తుంటాయి. దీని ద్వారా పాక్‌కు ఏటా కోట్లాది డాలర్ల ఆదాయం సమకూరేది. తాజా ఆంక్షల వల్ల పాక్‌కు ఈ ఆదాయం నిలిచిపోయింది. దీని ప్రభావం పాక్ ఆర్థిక వ్యవస్థపై గణనీయంగా ఉంటుందని ఆర్థికవేత్తలు పేర్కొంటున్నారు.పాకిస్థాన్ ఇలా భారత్ నుంచి వచ్చే విమానాలకు తన గగనతలాన్ని మూసివేయడం ఇదేమీ మొదటిసారి కాదు. జూలై 2019లో పుల్వామా ఉగ్రదాడి తర్వాత పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. అప్పుడు దాదాపు 400 విమానాల రాకపోకలపై ప్రభావం పడింది. ఫలితంగా పాక్ 100 మిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూసింది. ప్రస్తుత చర్యతో పాక్ మరోసారి అలాంటి నష్టాలనే ఎదుర్కోవాల్సి వచ్చింది.పలు నివేదికల ప్రకారం.. పాకిస్థాన్ గగనతలం మీదుగా ప్రయాణించే బోయింగ్ 737 విమానాలు ఓవర్‌ఫ్లైట్ ఫీజుగా దాదాపు 580 డాలర్లు చెల్లించాల్సి ఉంటుంది. పెద్ద విమానాలకు ఈ ఫీజులు ఇంకా ఎక్కువగానే ఉంటాయి. తాజా నిర్ణయంతో ఓవర్ ఫ్లైట్ ఛార్జీల ద్వారానే పాకిస్థాన్ ప్రతిరోజూ దాదాపు %వి%232,000 మేర నష్టపోతోందని అంచనా. దీనికి తోడు ల్యాండింగ్, పార్కింగ్ వంటి ఇతర ఛార్జీలతో కలిపి రోజువారీ నష్టం దాదాపు %వి%300,000 వరకూ ఉంటుందని అంచనా.

## భారత్ ఎవరికీ తలవంచదు.. పియూష్ గోయల్ వ్యాఖ్యలు..!



**న్యూఢిల్లీ-నవభూమి:** అగ్రరాజ్యం అమెరికా 50శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో పెరుగుతున్న ఉద్రిక్తతల మధ్య కేంద్ర మంత్రి పియూష్ గోయల్ భారత్ వైఖరిని స్పష్టం చేశారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ భారత్ ఎవరికీ తలవంచదన్నారు. ప్రపంచంలో భారత్ భవిష్యత్తుపై ఆయనను ప్రశ్నించిన సమయంలో ఆయన స్పందిస్తూ చాలాబలంగా, నమ్మకంగా ఉందన్నారు. ఇది ఏటా 6.5శాతం వృద్ధి చెందుతోందని.. ఇది వేగవంతం అయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రపంచం "డీగ్లోబలైజేషన్"ను ఎదుర్కొంటున్నదనే భావనను ఆయన తోసిపుచ్చారు. ప్రపంచ దేశాలు ఇప్పుడు తమకోసం వాణిజ్య మార్గాలను, భాగస్వాములను పునర్నిర్వచించుకుంటున్నాయని కేంద్ర మంత్రి చెప్పుకొచ్చారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం భారతదేశం ఎక్కువగా ఎగుమతులు చేస్తుందనే నమ్మకం ఉందన్నారు. వాణిజ్య అడ్డంకులను ఎదుర్కోవడానికి ఇప్పటికే చర్యలు తీసుకుంటున్నామన్నారు. భవిష్యత్ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై, భారతదేశం విధానం కేవలం సుంకాల రాయితీలను కోరడం కంటే ఎక్కువగా ఉందని గోయల్ తెలిపారు. నాలుగు దేశాల గ్రూపుతో చర్చలను గుర్తు చేశారు. భారత్‌ది నాలుగు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అని, ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థ అని, మనకు యువ శక్తి ఉందని ఉందని తెలిపారు. %జుఖీూా% సభ్య దేశాలు భారతదేశంలో 100 బిలియన్లను పెట్టుబడి పెట్టడానికి అంగీకరించాయని, దాంతో మిలియన్ ప్రత్యక్ష ఉద్యోగాలు, మొత్తం మీద 5 మిలియన్ల ఉద్యోగాలు వస్తాయన్నారు. ఒప్పందం అక్టోబర్ 1 నుంచి అమల్లోకి వస్తుందని.. దాని ప్రయోజనాలు కనిపిస్తాయన్నారు. కాంగ్రెస్ ఎంపీ భారత ఆర్థిక వ్యవస్థ చచ్చిపోయిందని వ్యాఖ్యానించడంపై మండిపడ్డారు.కాంగ్రెస్ వారసుడిని ఎప్పటికీ దేశం మరిచిపోదన్నన్నారు. ప్రతికూల కథనాలను పునరావృతం సిగ్గుచేటన్నారు. ప్రపంచం ఎదుట భారత్ స్థానంపై అవమానకరమైన వ్యాఖ్యలకు రాహుల్ గాంధీని దేశం ఎప్పటికీ క్షమించదన్నారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ దేశ కరెన్సీ, విదేశీ మారక నిల్వలు, స్టాక్ మార్కెట్, ఫండమెంటల్స్ బలంగా ఉన్నాయని.. ఇతర అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలతో పోలిస్తే ద్రవ్యోల్బణం ప్రపంచంలోనే అత్యల్పంగా ఉందని గోయల్ అన్నారు. ప్రపంచ వృద్ధికి 16 శాతం తోడ్పడుతూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న పెద్ద ఆర్థిక వ్యవస్థగా ప్రపంచం మొత్తం మనల్ని గుర్తిస్తుందనిని గోయల్ తెలిపారు.భారతదేశంలోని 1.4 బిలియన్ల యువ నైపుణ్యం కలిగిన, ప్రతిష్టాత్మకమైన పౌరులు ప్రపంచ భాగస్వాములకు శక్తివంతమైన ఆకర్షణగా పేర్కొన్నారు. 2000 సంవత్సరం నుంచి భారతదేశంలో జరిగిన మార్పులను కూడా ఆయన ప్రస్తావించారు. వేలాది ఉద్యోగాలను సృష్టించడంలో విజయవంతమైన ఐటీ పరిశ్రమను ప్రశంసించారు. -19 సంక్షోభాన్ని దేశం ఎలా అవకాశంగా మార్చుకుందో కేంద్ర మంత్రి గుర్తు చేసుకున్నారు. సవాలుతో కూడిన సమయాల్లో భారతదేశం ఎల్లప్పుడూ విజయం సాధిస్తుందన్నారు. రాబోయే సంవత్సరాల్లో భారత్ యూఏఈ, మారిషస్, ఆస్ట్రేలియా, బ్లాక్, యూకే, ఈయూ, చిలీ, పెరూ, న్యూజిలాండ్, యూఎస్, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాలను చురుకుగా కొనసాగిస్తోందని, ఖరారు చేస్తోందని గోయల్ పేర్కొన్నారు. నరేంద్ర మోడీ వంటి బలమైన నాయకుడి నేతృత్వంలో భారతదేశం నేడు బలంగా, గౌరవంగా ఉందన్నారు.

# కస్టమర్లకు బిగ్ షాకిచ్చిన ఐసీఐసీఐ బ్యాంకు..




**న్యూఢిల్లీ-నవభూమి:** బ్యాంక్ అకౌంట్ ఇప్పట్లో ఒక ఇంట్లోనే దాదాపు నాలుగైదు ఉంటున్నాయి. చదువుకునే పిల్లలకు స్కాలర్ షిప్ దగ్గర్నుంచి.. ఉద్యోగం చేసే వారికి శాలరీ అకౌంట్.. మహిళలకు కొన్ని పథకాల ప్రయోజనాలు పొందేందుకు.. పెన్షన్ తీసుకునే వారికి ఇలా అందరికీ బ్యాంక్ అకౌంట్ ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. అయితే.. సేవింగ్స్ అకౌంట్ ఉంటేనే సరిపోదు. అందులో మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలన్న సంగతి తెలిసిందే. నెలకు సగటున ఇంత నిర్వహించాలని ఆయా బ్యాంకులు మార్గదర్శకాలు రూపొందిస్తుంటాయి. ఇది గ్రామీణ, పట్టణ, మెట్రో ప్రాంతాల్లో వేర్వేరుగా ఉంటుంది. కానీ కొన్ని బ్యాంకులు ఇటీవల మినిమం బ్యాలెన్స్ నిబంధనలు ఎత్తేస్తున్నాయి. ఇందులో ఎస్బీఐ, యూనియన్ బ్యాంక్, కెనరా బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ బరోడా, ఇండియన్ బ్యాంక్ వంటివి ఉన్నాయి. ఇక్కడ ఎలాంటి బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకున్నా ఇబ్బంది లేదు.కానీ ఇప్పుడు చాలా ప్రైవేట్ బ్యాంకులు యావరేజ్ బ్యాలెన్స్ చాలా ఎక్కువ నిర్వహించాలని స్పష్టం చేస్తున్నాయి. ఈ క్రమంలోనే దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్ కస్టమర్లకు భారీ షాక్ ఇచ్చింది. రక్షా బంధన్ పండగ వేళ అత్యంత కఠిన నిర్ణయం తీసుకుంది.ఇతర బ్యాంకులకు భిన్నంగా.. సేవింగ్స్ అకౌంట్లలో కనీస సగటు నిల్వ (మినిమం యావరేజ్ బ్యాలెన్స్) మొత్తాన్ని పెంచేస్తున్నట్లు ప్రకటించింది. గ్రామీణ, అర్బన్, సెమీ అర్బన్, అర్బన్, మెట్రో ఇలా అన్ని బ్రాంచుల్లో ఖాతాదారులపై ఈ పెంపు ప్రభావం ఉంటుందని పేర్కొంది. 2025, ఆగస్ట్ 1 నుంచి వర్తిస్తుందని స్పష్టం చేసింది.ఇప్పుడు సవరించిన నిబంధనల ప్రకారం.. మెట్రో, అర్బన్ ప్రాంతాల్లో నెలకు కనీసం రూ. 50 వేలు యావరేజ్ బ్యాలెన్స్ నిర్వహించాలని స్పష్టం చేసింది. గతంలో ఇది రూ. 10 వేలుగానే ఉండేది. దాదాపు 5 రెట్లు పెంచిందన్నమాట. సెమీ అర్బన్ ప్రాంతాల్లో రూ. 5 వేల నుంచి రూ. 25 వేలకు పెంచింది. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో చూసుకుంటే రూ. 2500 నుంచి రూ. 10 వేలకు పెంచేసింది. ఇక మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకుంటే బ్యాంకులు ఛార్జీలు విధిస్తాయన్న సంగతి తెలిసిందే. దీంతో ఇప్పుడు ఐసీఐసీఐ కూడా అదే చెప్పింది. ఖాతా దారులు ఎప్పటికప్పుడు తమ అకౌంట్లలో బ్యాలెన్స్ చెక్ చేసుకుంటూ ఉండాలని.. సగటు బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయకపోతే ఛార్జీలు ఉంటాయని తెలిపింది.ఇక్కడ అతిపెద్ద ఊరట ఏంటంటే.. ఇదివరకు ఐసీఐసీఐ బ్యాంక్ సేవింగ్స్ అకౌంట్ ఉన్న వారికి ఇబ్బందేం లేదు. 2025, ఆగస్ట్ 1, ఆ తర్వాత అకౌంట్ ఓపెన్ చేసిన వారు ఈ బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలని వెల్లడించింది. అయితే.. ఇప్పట్లో ప్రముఖ బ్యాంకుల్లో ఐసీఐసీఐ బ్యాంకే ఎక్కువ మినిమం బ్యాలెన్స్ మెయింటెయిన్ చేయాలని చెప్పడం గమనార్హం. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంకులో ఇది గరిష్ఠంగా రూ. 10 వేలుగానే ఉంది. యాక్సిస్ బ్యాంకులో సగటున రూ. 12 వేలు మెయింటెయిన్ చేయాల్సి ఉంటుంది.

## టాటా కంపెనీకి ఇలా జరిగిందేంటి.. 63 శాతం పడిపోయిన లాభం.. కుప్పకూలుతున్న స్టాక్!



**న్యూఢిల్లీ-నవభూమి:** టాటా గ్రూప్‌కు చెందిన దిగ్గజ కంపెనీల్లో ఒకటైన ఆటోమొబైల్ విభాగం.. టాటా మోటార్స్ శుక్రవారం రోజు త్రైమాసిక ఫలితాల్ని ప్రకటించింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్- జూన్ క్వార్టర్‌లో ఏకీకృత ప్రాతిపదికన రూ. 3924 కోట్ల నికర లాభం ప్రకటించింది. ఇక్కడ లాభం ఏకంగా 63 శాతం పడిపోవడం గమనార్హం. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంలో కంపెనీ లాభం రూ. 10,514 కోట్లుగా ఉండేది. అయితే టాక్స్ తీసేసిన తర్వాత లాభం విషయానికి వస్తే మార్కెట్ అంచనాల్ని మించినట్లు తెలుస్తోంది.టాటా మోటార్స్ లాభం భారీగా తగ్గేందుకు ప్రధాన కారణం అన్ని విభాగాల్లో అమ్మకాలు తగ్గడమేనని తెలుస్తోంది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధిస్తున్న టారిఫ్స్ కారణంగా అక్కడ జాగ్వార్ ల్యాండ్ రోవర్ లాభాలు తగ్గడం కూడా మొత్తం ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపించింది. ఇక ఇదే సమయంలో సమీక్షా త్రైమాసికంలో టాటా మోటార్స్ కార్యకలాపాల ఆదాయం రూ. 1.07 లక్షల కోట్ల నుంచి ఇప్పుడు రూ. 1.04 లక్షల కోట్లకు దిగొచ్చింది. అయితే రానున్న రోజుల్లో కంపెనీ బలంగా పుంజుకునే అవకాశం ఉందని టాటా మోటార్స్ సీఎఫ్ఓ పీబీ బాలాజీ అభిప్రాయం వ్యక్తం చేశారు. అమెరికా టారిఫ్స్‌పై స్పష్టత రావడంతో పాటుగా.. ఇంకా పండగ సీజన్లో డిమాండ్ పెరిగితే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అంచనా వేశారు. ఇంకా అక్టోబరులో కంపెనీ కమర్షియల్, ప్యాసింజర్ వెహికిల్ విభాగాల విభజన ఉండటంతో ద్వితీయార్థం మరింత కీలకంగా మారుతుందని అన్నారు. ఈ త్రైమాసికంలో జేఎల్ఎల్ ఆదాయం 10 శాతం వరకు తగ్గింది. ప్రధానంగా ఇవి బ్రిటన్, ఐరోపాల్లో ఉత్పత్తి అవుతుంటే.. వీటిపై అమెరికాలో సుంకాలు భారీగా ఉండటం వల్ల ప్రతికూల ప్రభావం పడింది.ఏప్రిల్- జూన్ సమయంలో ప్యాసింజర్ వెహికిల్ సేల్స్ కూడా ఏడాది కిందటితో చూస్తే దాదాపు 10 శాతం వరకు తగ్గుముఖం పట్టాయి. ఇదే సమయంలో ఇండస్ట్రీ మొత్తంలో కూడా ఇలా అమ్మకాలు తగ్గాయి.

**టాటా మోటార్స్ స్టాక్ పతనం..**

ఇక టాటా మోటార్స్ పనితీరు అంతంతమాత్రంగానే ఉన్న క్రమంలో స్టాక్ కూడా ఇటీవల భారీగా పతనం అవుతోంది. కిందటి రోజు ఫలితాల నేపథ్యంలోనూ స్టాక్ 2.43 శాతం పడిపోయి రూ. 630.80 వద్ద స్థిరపడింది. వరుస సెషన్లలో ఈ స్టాక్ పడిపోతుండటం ఆందోళన కలిగిస్తోంది.

గత 5 రోజుల్లో 3 శాతానికిపైగా, నెలలో దాదాపు 9 శాతం నష్టపోయింది. ఈ ఏడాదిలో ఇప్పటివరకు దాదాపు 16 శాతం పడిపోగా.. ఏడాదిలో ఏకంగా 41 శాతం కుప్పకూలింది. స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 1142 కాగా.. అక్కడి నుంచి దాదాపు సగానికి దిగొచ్చింది. స్టాక్ 52 వారాల కనిష్ట ధర రూ. 535.75 గా ఉంది. ఈ క్రమంలోనే స్టాక్ భారీగా పడిపోతుండటంతో ఇన్వెస్టర్లు నష్టపోతున్నారని చెప్పొచ్చు. కంపెనీ మార్కెట్ విలువ రూ. 2.33 లక్షల కోట్లుగా ఉంది.

## మళ్లీ ఏమైంది? కొత్త పన్ను బిల్లుపై వెనక్కి తగ్గిన కేంద్రం.. కీలక మార్పులు!




**న్యూఢిల్లీ-నవభూమి:** ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం 2025 బడ్జెట్ సమయంలో కీలక నిర్ణయాలు తీసుకున్న సంగతి తెలిసిందే. ముందుగా పన్ను చెల్లింపుదారులకు రిబేట్ పెంచి గుడ్‌న్యూస్ చెప్పింది. ఇంకా ఇదే సమయంలో ఆదాయపు పన్ను చట్టం- 1961 స్థానంలో కొత్త చట్టం తీసుకొస్తామని ప్రకటించింది. ఇక దీనికి సంబంధించి కొత్త పన్ను బిల్లును కూడా రూపొందించారు. ఇదే 6 దశాబ్దాలుగా అమల్లో ఉన్న పన్ను చట్టాన్ని భర్తీ చేస్తుందని స్పష్టం చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ క్రమంలోనే తాజాగా ఆ పన్ను బిల్లు- 2025 ను పార్లమెంటులో ప్రవేశపెట్టింది. ఏమైందో ఏమో గానీ సడెన్‌గా కేంద్రం.. దానిని ఉపసంహరించుకున్నట్లు సమాచారం.దీంట్లో కొన్ని సవరణలు చేసి అప్డేటెడ్ వెర్షన్ బిల్లును సోమవారం రోజు తిరిగి పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు విశ్వసనీయ వర్గాల్ని ఉటంకిస్తూ ఇప్పటికే ఆంగ్ల మీడియాల్లో కథనాలు వచ్చాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లును కేంద్రం.. ఫిబ్రవరి 13నే లోక్‌సభలో ప్రవేశపెట్టింది. దీనిపై అప్పటి నుంచి విపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాయి. ఈ క్రమంలోనే బిల్లును సెలక్ట్ కమిటీకి పంపింది కేంద్రం.

సెలక్ట్ కమిటీ.. బిల్లును పరిశీలించి అధ్యయనం చేసి జులై 21న తమ రిపోర్టును పార్లమెంటుకు సమర్పించింది. ఇక ఈ 4500 పేజీలతో కూడిన రిపోర్టులో ముసాయిదా బిల్లుకు 285 ప్రతిపాదనలు చేసింది. దీనిని కేంద్రం పరిగణనలోకి తీసుకొని అందుకు అనుగుణంగానే కొత్త బిల్లు తెచ్చేందుకు సిద్ధమైంది. దీంట్లో సవరణలు అంటే మార్పులు చేర్పులు చేసి.. కొత్త బిల్లును ఆగస్ట్ 11న తిరిగి ప్రవేశపెట్టాలని చూస్తున్నట్లు సమాచారం.సెలక్ట్ కమిటీ చేసిన ప్రధాన సూచనల్లో ముందుగా ఇంటిపై ఆదాయం పొందుతున్న వారికి ఊరట దక్కేలా కొన్ని ప్రతిపాదనలు చేసినట్లు తెలుస్తోంది. హోం లోన్ వడ్డీతో టాక్స్ బెనిఫిట్స్ ప్రస్తుతానికి సొంతింట్లో ఉండే వారికే వర్తిస్తుండగా.. సొంతిల్లును రెంట్‌కు ఇచ్చిన వారికి కూడా వడ్డీతో పన్ను మినహాయింపు కల్పించాలని కమిటీ సూచించింది. ఇదే సమయంలో టీడీఎస్, టీసీఎస్ రిఫండ్స్‌ను కూడా మరింత సరళతరం చేయాలని ప్రతిపాదించింది.1961 పన్ను చట్టానికి 66 బడ్జెట్లలో చాలానే సవరణలు జరిగాయి. ఈ క్రమంలోనే ఇది చాలా సంక్లిష్టంగా తయారైంది. అందుకే దీనిని సామాన్యులకు కూడా అర్థమయ్యేలా చట్టాన్ని సమీక్షించి.. సరళతరం చేస్తామని 2024 జులై బడ్జెట్ సమయంలోనే కేంద్రం పేర్కొనగా.. కిందటి బడ్జెట్‌లో దీనిని ప్రకటించారు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్.


## 3 నెలల్లో రూ. 19 వేల కోట్ల లాభం.. వడ్డీతోనే రూ. 1.17 లక్షల కోట్లు!




**న్యూఢిల్లీ-నవభూమి:** దిగ్గజ ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ( %ాదీ×% ) శుక్రవారం రోజు కీలక ప్రకటన చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికం (ఏప్రిల్- జూన్) ఫలితాల్ని ప్రకటించింది. ఈ సమీక్షా త్రైమాసికంలో బ్యాంక్ నికర లాభం రూ. 19,160.44 కోట్లుగా నమోదైంది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఇదే సమయంతో పోలిస్తే లాభం 12.5 శాతం మేర పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో బ్యాంక్ లాభం కేవలం రూ. 17,035.16 కోట్లుగానే ఉంది.ఇదే సమయంలో బ్యాంక్ వడ్డీ ఆదాయం రూ. 1,17,995.88 కోట్లుగా నమోదైంది. ఇది కూడా 5.80 శాతం మేర పెరిగింది. అంతకుముందు ఆర్థిక సంవత్సరం ఈ సమయంలో వడ్డీ ఆదాయం రూ. 1.11 లక్షల కోట్లుగానే ఉంది. బ్యాంక్ ఆపరేటింగ్ ప్రాఫిట్ 15.49 శాతం మేర పెరిగి రూ. 30,544 కోట్లుగా వచ్చింది. ఇదే సమయంలో ఎస్బీఐ నికర వడ్డీ ఆదాయం మాత్రం 0.13 శాతం తగ్గి రూ. 41,072 కోట్లుగా నమోదైంది.ట్రంప్ ఒక్క ప్రకటనతో సీన్ రివర్స్.. బంగారం ధరల్లో ఊహించని మార్పు.. తులం ధర తెలిస్తే!

ఇక ఎస్బీఐ రూ. 76,923 కోట్లను తమ ఖాతాదారులకు వడ్డీ రూపంలో చెల్లించింది. ఇది అంతకుముందు ఏడాది ఇదే త్రైమాసికంలో రూ. 70,401 కోట్లుగా ఉంది. ఇక జూన్‌తో ముగిసిన త్రైమాసికం వరకు చూస్తే స్థూల నిరర్థక ఆస్తులు 2.21 శాతం నుంచి 1.83 శాతానికి తగ్గాయి. నికర %చీూా% 0.57 శాతం నుంచి 0.47 శాతానికి దిగొచ్చింది. ఈ మేరకు ఎస్బీఐ తన ఫలితాల గురించి రెగ్యులేటరీ ఫైలింగ్‌లో తెలిపింది.స్టాక్ మార్కెట్ పని వేళల్లోనే ఎస్బీఐ ఫలితాల్ని ప్రకటించడంతో ఎస్బీఐ షేరు కాస్త పుంజుకుంది. ఇవాళ భారత స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిసిన వేళ ఈ స్టాక్ కూడా ఇంట్రాడేలో భారీగా పడిపోయింది. కిందటి సెషన్లో రూ. 805.15 వద్ద ముగిసిన ఎస్బీఐ షేరు శుక్రవారం సెషన్లో రూ. 805 దగ్గరే ఓపెన్ అయింది. అక్కడి నుంచి పడిపోయి దాదాపు 2 శాతం నష్టంతో రూ. 790 వద్ద కనిష్ట స్థాయిని తాకింది.ఫలితాలు ప్రకటించిన తర్వాత మళ్లీ పుంజుకుంది. మళ్లీ రూ. 807.80 వద్ద గరిష్ట స్థాయిని నమోదు చేసింది. ప్రస్తుతం వార్త రాసే సమయంలో మధ్యాహ్నం 3.23 గంటలకు చూస్తే ఎస్బీఐ షేరు 0.27 శాతం నష్టంతో రూ. 802.95 వద్ద ట్రేడవుతోంది. మార్కెట్ విలువ రూ. 7.17 లక్షల కోట్లుగా ఉంది. ఇక స్టాక్ 52 వారాల గరిష్ట ధర రూ. 875.45 కాగా.. కనిష్ట ధర రూ. 680 గా ఉంది.

## ట్రంప్ ఒక్క ప్రకటనతో సీన్ రివర్స్.. బంగారం ధరల్లో ఊహించని మార్పు.. తులం ధర తెలిస్తే!



**న్యూఢిల్లీ-నవభూమి:** భారతీయులకు బంగారు ఆభరణాలు అంటే ఎంత ఆసక్తి ఉంటుందో తెలిసిందే. ముఖ్యంగా పెళ్లిళ్లు, ఇతర శుభకార్యాలు, పండగల సమయాల్లో కచ్చితంగా గోల్డ్ జువెల్లరీ కొనుగోలు చేస్తుంటారు. ఆడపిల్ల పెళ్లి సమయంలో వారికి బంగారం పెడతారు. ఇది మన దగ్గర ఎప్పటినుంచో సంప్రదాయంగా ఉంది. ఇంకా ఏదైనా చిన్న పిల్లల ఫంక్షన్ల సమయాల్లో బంగారాన్నే గిఫ్ట్‌గా ఇస్తుంటారు. అంతటి డిమాండ్ ఉంటుంది. ఈ డిమాండ్ దృష్ట్యానే రేట్లు ఉంటాయి. ఇక ఇటీవలి కాలంలో అంతర్జాతీయంగా బంగారానికి ఊహించని స్థాయిలో డిమాండ్ పెరిగిపోతున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రేట్లు కూడా రికార్డు స్థాయి గరిష్టాలకు ఎగబాకుతున్నాయి.తాజాగా మరోసారి బంగారం రేట్లు జీవన కాల గరిష్టాల్ని చేరాయి. దీనికి ప్రకారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆకస్మిక, దూకుడైన నిర్ణయాలతో వచ్చిన అంతర్జాతీయంగా అనిశ్చితి. ఇలాంటి సంక్షోభ, సంక్లిష్ట సమయాల్లో బంగారం సురక్షిత పెట్టుబడి సాధనంగా ఉంటుంది. తద్వారా పెట్టుబడిదారులు ఇటువైపు మొగ్గుచూపుతారు. దీంతో రేట్లు కూడా పెరుగుతుంటాయి.భారత్ సహా పలు దేశాలపై ట్రంప్ పెద్ద మొత్తంలో దిగుమతి సుంకాల్ని విధించారు. ఇంకా.. మళ్లీ మన దేశంపై అదనంగా 25 శాతం సుంకాలు విధించారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారన్న కారణంతో అదనంగా సుంకాలు, పెనాల్టీ విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ కారణాలతోనే గోల్డ్ రేటు భారీగా పెరగ్గా.. మళ్లీ రష్యా చమురు వివాదం పరిష్కారం అయ్యే వరకు భారత్‌తో చర్చలేం ఉండవని శుక్రవారం రోజు ట్రంప్ చేసిన ఒక్క ప్రకటనతో బంగారం రేట్లు మళ్లీ భారీగా పుంజుకున్నాయి. ఆల్ టైమ్ హైని నమోదు చేశాయి.ప్రస్తుతం అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ రేటు ఔన్సుకు ఏకంగా మళ్లీ 3400 డాలర్ల మార్కును చేరింది. సిల్వర్ ధర చూస్తే 38.39 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. ఇక డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ ప్రస్తుతం రూ. 87.61 వద్ద ఉంది. ఇదేం పెద్దగా మారకుండా స్థిరంగానే కొనసాగుతుంది.దేశీయంగా చూస్తే గోల్డ్ రేట్లు సరికొత్త గరిష్టాల్ని చేరాయి. హైదరాబాద్ నగరంలో ఒక్కరోజే రూ. 700 పెరిగిన 22 క్యారెట్ల పసిడి ధర ప్రస్తుతం తులం రూ. 94,700 కు చేరింది. ఇదే ఇప్పటివరకు అత్యధికం. దీనికి ముందు వరుసగా రూ. 200, రూ. 100, రూ. 750 ఇలా పెరిగాయి. ఇక 24 క్యారెట్లకు చెందిన స్వచ్ఛమైన బంగారం రేటు రూ. 760 ఎగబాకి 10 గ్రాములకు రూ. 1,03,310 వద్ద ట్రేడవుతోంది. బంగారం ధరలు పెరిగినప్పటికీ వెండి రేట్లు స్థిరంగానే ఉన్నాయి. హైదరాబాద్ నగరంలో ప్రస్తుతం కేజీ సిల్వర్ రేటు రూ. 1.27 లక్షల వద్ద ఉంది.

## ఐసీఐసీఐ బ్యాంక్ షాక్..ఇకపై మినిమం అకౌంట్ బ్యాలెన్స్ రూ.50 వేలకు పెంపు

**న్యూఢిల్లీ-నవభూమి:** మీరు ఐసీఐసీఐ బ్యాంక్ అకౌంట్ వాడుతున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే తాజాగా ఐసీఐసీఐ బ్యాంక్ తన సేవింగ్స్ అకౌంట్ మినిమం బ్యాలెన్స్ విషయంలో కొత్త రూల్ తీసుకొచ్చింది. దీని ప్రకారం ముఖ్యంగా మెట్రో, అర్బన్ ఏరియాల్లో సేవింగ్స్ అకౌంట్‌లకు మినిమం బ్యాలెన్స్ రూ.10,000 నుంచి ఏకంగా రూ.50,000కి పెంచేసింది. ఈ కొత్త రూల్ ఆగస్టు 1, 2025 తర్వాత ఓపెన్ అయ్యే అన్ని కొత్త అకౌంట్‌లకు వర్తిస్తుంది. ఈ విషయం శనివారం బ్యాంక్ విడుదల చేసిన సర్క్యులర్‌లో స్పష్టం చేసింది.గ్రామీణ ప్రాంతాల్లో కూడా..దీంతోపాటు సెమీ-అర్బన్, రూరల్ ఏరియాల్లో కూడా మినిమం బ్యాలెన్స్ పెంచారు. సెమీ-అర్బన్ ప్రాంతాల్లో ఇప్పటి వరకు రూ.5,000 మినిమం బ్యాలెన్స్ ఉంటే, ఇప్పుడు అది రూ.25,000కి పెరిగింది. అలాగే గ్రామీణ ప్రాంతాల బ్రాంచ్‌లలో రూ.2,500 నుంచి రూ.10,000కి పెంచారు. అంటే, ఇప్పుడు ఎక్కడైనా సరే, అకౌంట్‌లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేయాల్సి ఉంటుంది.మినిమం బ్యాలెన్స్‌తో పాటు, బ్యాంక్ క్యాష్ ట్రాన్సాక్షన్‌లపై కూడా కొత్త ఛార్జీలు విధించింది. ఇప్పుడు ఒక నెలలో మూడు ఫ్రీ క్యాష్ ట్రాన్సాక్షన్‌ల తర్వాత, అదనపు ట్రాన్సాక్షన్‌లకు (డిపాజిట్ లేదా విత్‌డ్రాయల్) రూ.150 వసూలు చేస్తారు. అంటే, బ్రాంచ్‌లో లేదా ఏటీఎంలో క్యాష్ డిపాజిట్ లేదా విత్‌డ్రా చేస్తే, మూడు ట్రాన్సాక్షన్‌లు ఫ్రీ, ఆ తర్వాత ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.150 చెల్లించాల్సి ఉంటుంది.అంతేకాదు నాన్-బ్యాంకింగ్ అవర్స్ లలో లేదా హాలిడేస్‌లో ఏటీఎం ద్వారా క్యాష్ డిపాజిట్ చేస్తే, నెలలో టోటల్ ట్రాన్సాక్షన్ రూ.10,000 దాటితే, ఒక్కో ట్రాన్సాక్షన్‌కి రూ.50 వసూలు చేస్తారు. మెట్రోలలో ఐసీఐసీఐ కాని ఏటీఎంలలో ట్రాన్సాక్షన్‌లు చేస్తే, మొదటి మూడు ఉచిత ట్రాన్సాక్షన్‌ల తర్వాత, ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కి రూ.23, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కి రూ.8.50 ఛార్జ్ చేస్తారు. ఈ లిమిట్ ఫైనాన్షియల్, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌లను కలిపి కౌంట్ చేస్తారు.ఆగస్టు 1, 2025 తర్వాత కొత్తగా అకౌంట్ ఓపెన్ చేసినవాళ్లు ఈ కొత్త మినిమం బ్యాలెన్స్ రూల్స్‌ని తప్పక పాటించాలి. ఒకవేళ ఈ బ్యాలెన్స్ మెయింటైన్ చేయకపోతే, పెనాల్టీ చెల్లించాల్సి వస్తుంది. ఐసీఐసీఐ బ్యాంక్‌లో మినిమం బ్యాలెన్స్‌ని క్వార్టర్లీ బేసిస్‌లో ట్రాక్ చేస్తారు. అంటే, మీ అకౌంట్ బ్యాలెన్స్ రూ.50,000 కంటే తక్కువగా ఉన్న రోజులు (షార్ట్‌ఫాల్ డేస్) ఉన్నా, ఆ క్వార్టర్‌లో మిగిలిన రోజుల్లో ఎక్కువ బ్యాలెన్స్ మెయింటైన్ చేస్తే, సగటు బ్యాలెన్స్ లిమిట్‌లోకి వస్తే

నవభూమి
www.navabhoomi.in
www.epaper.navabhoomi.in
12 | హైదరాబాద్ ఆదివారం 10 । ఆగస్టు । 2025

నవచిత్ర





# బర్త్ డే స్పెషల్.. మహేష్- జక్కన్న మూవీ బిగ్ అప్డేట్ ఇదిగో..

టాలీవుడ్ సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా కోసం వరల్డ్ వైడ్ గా ఉన్న మూవీ లవర్స్ ఎంతో వెయిట్ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే షూటింగ్ స్టార్ట్ అవ్వగా.. రాజమౌళి ఒక్క అప్డేట్ అంటే ఒక్క అప్డేట్ ఇవ్వలేదు. కనీసం లీక్స్ కూడా చేయడం లేదు. దీంతో అప్డేట్స్ కోసం అభిమానులు, సినీ ప్రియులు వెయిట్ చేస్తున్నారు. అయితే నేడు మహేష్ బాబు బర్త్ డే అన్న విషయం తెలిసిందే. అందుకే నేడు మ్యాసివ్ అప్డేట్ వస్తుందని అంతా ఆశించారు. మార్నింగ్ నుంచి వెయిట్ చేస్తున్నారు. అదే సమయంలో ఇప్పుడు రాజమౌళి స్పందించారు. మహేష్ బాబు ప్రీ లుక్ ను రిలీజ్ చేశారు అందులో మహేష్ మెడలో నందికేశ్వరుడి లాకెట్ కనిపించింది. రక్తపు మరకలు కూడా ఉన్నాయి. దీంతో ప్రీ లుక్ అయితే అదిరిపోయిందని, వేరే లెవెల్ లో ఉందని నెటిజన్లు, సినీ ప్రియులు కామెంట్లు పెడుతున్నారు. కంప్లీట్ లుక్ కోసం వెయిట్ చేస్తున్నట్లు చెబుతున్నారు. అయితే పూర్తి లుక్ ను నవంబర్ లో రివీల్ చేస్తామని తెలిపారు జక్కన్న. అదే సమయంలో నోట్ కూడా రిలీజ్ చేశారు. తాము సినిమా షూటింగ్ ను రీసెంట్ గా స్టార్ట్ చేశామని తెలిపారు. దాని గురించి మీ ఇంట్రెస్ట్ చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని చెప్పారు. భారీ స్థాయిలో మూవీ రానుందని వెల్లడించారు. అయితే ఓ ప్రెస్ మీట్ పెట్టడం లేదా ఫోటోస్ తో స్టోరీకి పూర్తిస్థాయిలో న్యాయం చేయలేమన్నారు. సినిమాను భారీ స్థాయిలో రూపొందిస్తున్నామని అంచనాలు పెంచారు. నెవ్వర్ బిఫోర్ అనేలా మూవీ తీస్తున్నామని అన్నారు.



# తప్పు తెలుసుకుని మళ్లీ అదే బాటలోకి

ఇండస్ట్రీలో ఎప్పుడెలాంటి పరిస్థితులు ఎదురవుతాయో ఎవరూ చెప్పలేం. కొన్నిసార్లు ఒక్క సినిమాతో ఓవర్ నైట్ స్టార్ గా మారితే, మరికొన్ని సార్లు అదే ఒక్క సినిమా వారి కెరీర్ ను చాలా డ్యామేజ్ చేస్తోంది. ఎన్నో ఆశలు పెట్టుకుని చేసిన సినిమాలు డిజాస్టర్లుగా మారితే, అసలెలాంటి ఆశలు లేకుండా చేసిన సినిమాలు మాత్రం సూపర్ హిట్లు గా మారి అందరినీ ఆశ్చర్యపరుస్తాయి. తప్పు తెలుసుకున్న అంజలి గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ హీరోగా తమిళ స్టార్ డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన గేమ్ ఛేంజర్ సినిమాపై తెలుగమ్మాయి అంజలి కూడా రిలీజ్ కు ముందు ఎన్నో ఆశలు పెట్టుకుంది. ఆ సినిమా తన కేరీర్లో గేమ్ ఛేంజర్ గా మారుతుందని అంజలి ఓ రకంగా అనుకుంటే ఆ సినిమా ఫలితం మరో రకంగా గేమ్ ఛేంజర్ గా నిలిచింది. ఆ సినిమా డిజాస్టర్ అవడంతో అంజలి తాను తీసుకున్న డెసిషన్ కరెక్ట్ కాదని తెలుసుకుని, రిలీజ్ తర్వాత కూడా ఎక్కడా ఆ సినిమా గురించి మాట్లాడలేదు. %సాశ్రీంశీ =ఘుఏ% – లోకేష్ కనగరాజ్ ఎందుకు ఇంత స్పెషల్..! లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై ఇంట్రెస్ట్ సౌత్ లోని స్టార్ హీరోల సరసన నటించి తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న అంజలి, తన నేచురల్ యాక్టింగ్ తో ఎంతో మంది అభిమానుల్ని సొంతం చేసుకుంది. కొన్నాళ్ల పాటూ హీరోల సరసన హీరోయిన్ గా నటించిన అంజలి ఆ తర్వాత అందరి మాదిరిగానే లేడీ ఓరియెంటెడ్ సినిమాలపై ఇంట్రెస్ట్ చూపించి, గీతాంజలి, చిత్రాంగద, గీతాంజలి మళ్లీ వచ్చింది లాంటి సినిమాలు చేసి ఎంతోమంది పేరుతో పాటూ పలు అవార్డులను కూడా గెలుచుకుంది. %సాశ్రీంశీ =ఘుఏ% – 'నీకే ట్యాగ్ అయ్యానే మల్లు పిల్లా'.. కిరణ్ 'ఓనమ్' సాంగ్ అదుర్స్! కానీ మధ్యలో గేమ్ ఛేంజర్ ఆఫర్ రావడంతో వాటన్నింటినీ పక్కన పెట్టి దానిపైనే ఎన్నో ఆశలు పెట్టుకున్న అంజలికి ఆ సినిమా ఎంతో నిరాశను మిగల్చడంతో ఇప్పుడు తిరిగి తన కెరీర్ పై ఫోకస్ చేసి పాత దారిలోకే వెళ్తోంది. అందులో భాగంగానే ఓ లేడీ ఓరియెంటెడ్ థ్రిల్లర్ ను చేయబోతుంది అంజలి. సాఫ్ట్‌వేర్ సుధీర్, గాలోడు ఫేమ్ రాజశేఖర్ రెడ్డి దర్శకత్వంలో తెరకెక్కనున్న ఓ సినిమాకు అంజలి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడమే కాకుండా శుక్రవారం ఆ సినిమాను హైదరాబాద్ లో మొదలు కూడా పెట్టింది. ఈ సస్పెన్స్ థ్రిల్లర్ లో అంజలి చాలా పవర్‌ఫుల్ రోల్

# ఆ ఒక్క వ్యాయామంతో ఈ స్టార్ హీరోయిన్ ఏకంగా 9 కేజీలు బరువు తగ్గిందా?



టాలీవుడ్ ప్రేక్షకులకు "నేను శైలజ" చిత్రం ద్వారా పరిచయమైన కీర్తి సురేష్, "మహానటి" సినిమా ద్వారా తన అద్భుత నటనతో విమర్శకుల ప్రశం సలు అందుకుంది. ఈ చిత్రం ఆమెకు నేషనల్ అవార్డును కూడా తెచ్చిపెట్టింది. మహానటి పాత్రకి మరింత జీవం పోసేందుకు, సావిత్రి జీవితంలో ఉన్న మార్పులను ప్రతిబింబించేందుకు కీర్తి నిజంగానే కొంత బరువు పెరగాల్సి వచ్చింది. ఈ విషయాన్ని తానే స్వయంగా వెల్లడిస్తూ, సినిమా పూర్తయ్యిన తర్వాత కూడా కొన్నాళ్లు బొద్దుగా ఉన్నానని తెలిపింది. "అప్పుడు షూటింగ్ కి వెళ్లి, వచ్చి తినేసి నిద్రపోయేదానిని. ఆ అలవాటు కారణంగా కొద్దిగా లావయ్యాను" అంటూ ఓపెన్‌గా చెప్పుకొచ్చింది. అయితే, ఈ జీవనశైలి ఆరోగ్యానికి మంచిది కాదని గుర్తించిన కీర్తి, తన ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టింది. కేవలం 9 నెలల్లోనే సుమారు 8 నుండి 9 కిలోల వరకు బరువు తగ్గిన ఆమె, దీని వెనుక ఉన్న రహస్యాన్ని కూడా చెప్పిం ది."రోజుకు కనీసం గంటసేపు కార్డియో చేస్తూ, సాధారణ డైట్ పాటించాను. అందులో ఎలాంటి క్రాష్ డైట్లు లేవు.. లైఫ్ స్టైల్‌కి తగ్గట్టు ప్లాన్ చేసుకున్న డైట్ మాత్రమే," అని కీర్తి వెల్లడించింది. కార్డియో వ్యాయామం చేయడం వలన దాని ప్రభావం కాళ్లు, ఛాతి, బ్యాక్‌పై పడు తుంది. ఈ వ్యాయామం వాకింగ్, జాగింగ్, సైక్లింగ్, స్విమ్మింగ్ చేయడం వంటివి. కార్డియో వ్యాయామం ద్వారా కీర్తి సురేష్ బాగానే తగ్గింది. ప్రస్తుతం తక్కువ బరువుతో ఫిట్‌గా కనిపిస్తున్న కీర్తి సురేష్, తాను పెట్టిన కృషి ఫలించి ఫ్యాన్స్‌ను మళ్లీ ఆకట్టుకుంటోంది. ఆమె డెడికేషన్ ఇప్పుడు ఇన్స్పి రేషన్‌గా మారుతోంది. కీర్తి సురేష్ తన కెరియర్‌లో నేను శైలజ చిత్రం తర్వాత నేను లోకల్, మిస్ ఇండియా, గుడ్ లక్ సఖి, సర్కారు వారి పాట, రంగ్ దే వంటి హిట్ చిత్రాల్లో నటించి ప్రశంసలు అందుకుంది. హిట్టు, ఫ్లాపులతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో ఆకట్టుకునే ప్రయత్నం చేస్తుంది కీర్తి. ఇటీవలే ఉప్పు కప్పురంబు సినిమాతో హిట్టు అందుకుంది. .. గతేడాది వివాహ బంధం లోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్.. పెళ్లి తర్వాత కూడా సినిమాలు చేస్తూ బిజీగా గడుపుతుంది. ఓ చిత్రంలో వేశ్యగా కనిపించనుందంటూ ఇటీవల జోరుగా వార్తలు వచ్చాయి.

# ఇండస్ట్రీలో అవకాశాలకు టాలెంట్ మాత్రమే సరిపోదు



సినీ ఇండస్ట్రీలోకి రావడం ఎవరికైనా అంత ఈజీ కాదు. ఇండస్ట్రీలోకి రావాలంటే ఇంట్లో ఎదురింపుల నుంచి మొదలు పెడితే ఆఖరికి ఆడిషన్, సెలక్షన్ వరకు అన్నీ కష్టాలే. ఏదీ అంత సులభంగా జరగదు. అయితే కష్టపడినా అందరికీ అవకాశాలు దక్కవు. అవకాశమొచ్చినా ప్రతీ ఒక్కరూ సక్సెస్ అవుతారనే గ్యారెంటీ కూడా లేదు. ఇక సక్సెస్ లేకపోతే మరో ఛాన్స్ కూడా రాదు. సాధారణ వ్యక్తులకు ఇండస్ట్రీలోకి రావడమే గొప్ప ఘనత అయితే ఇండస్ట్రీ బ్యాక్ గ్రౌండ్ ఉన్న వాళ్లకు మాత్రం అది పెద్దగా కష్టమేమీ అనిపించదు. నార్మల్ పీపుల్ తో పోలిస్తే వారికి ఇండస్ట్రీలోకి చాలా ఈజీ యాక్సెస్ ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే. బాలీవుడ్ నటి మౌనీ రాయ్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఇదే విష యంపై మాట్లాడగా. ఆమె చేసిన కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. బ్యాక్ గ్రౌండ్ ఉంటేనే ఏదైనా.. సినీ బ్యాక్ గ్రౌండ్ లేకపోతే ఎంత పెద్ద సినిమాల్లో నటించినా లాభముండదని చెప్పారు మౌనీ రాయ్. బయటి వ్యక్తులు ఛాన్సుల కోసం ఎప్పుడూ ప్రయత్నిస్తూ పోరాటం చేస్తూనే ఉండాలని, అలా చేసినా అవకాశాలు ఎక్కువగా రావని, అందుకే తాను ఏ చిన్న ఆఫర్ వచ్చినా చేస్తానని చెప్పారు. తాను ఇప్పటికే చాలా సినిమాల్లో నటించినా, ఇప్పటికీ ఆడిషన్స్ ఇస్తానని తెలిపారు. బ్రహ్మాస్త్ర తర్వాత అవకాశాలొస్తాయనుకున్నా మహేష్- జక్కన్న మూవీ బిగ్ అప్డేట్ ఇదిగో.. బ్యాక్ గ్రౌండ్ లేని వారికి కూడా ఆడిషన్స్ చేసి ఛాన్సులు ఇవ్వాలని ఎవరూ అనుకోరని, ఎంటర్టైన్మెంట్ ఇండస్ట్రీలో బయటి వారు ఎదుర్కొంటోన్న సవాళ్ల గురించి ఆమె ప్రస్తావించారు. టాలెంట్ ఉన్నప్పటికీ ఛాన్సులు రావని, ఛాన్సులు రావడం ఎంతో కష్టమని చెప్పారు. బ్రహ్మాస్త్ర సినిమా తర్వాత తనకు వరుస ఛాన్సులొస్తాయనుకున్నానని, కానీ ఆ సినిమా సక్సెస్ కూడా తనకు ఛాన్సులు తీసుకురాలేదని చెప్పారు.

# తండ్రికి ఆ విధంగా గిఫ్ట్ ఇచ్చిన గౌతమ్.. పోస్ట్ వైరల్!

తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ గా పేరు సొంతం చేసుకున్నారు మహేష్ బాబు.. ఇప్పటివరకు తెలుగులోనే సినిమాలు చేసిన ఈయన ఇప్పుడు తొలిసారి ఎల్లలు దాటుతున్నారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమలో సూపర్ స్టార్ గా పేరు సొంతం చేసుకున్నారు మహేష్ బాబు.. ఇప్పటివరకు తెలుగులోనే సినిమాలు చేసిన ఈయన ఇప్పుడు తొలిసారి ఎల్లలు దాటుతున్నారు. ఎస్-ఎస్ఎంబి 29 అనే వర్కింగ్ టైటిల్ తో ఆఫ్రికన్ అడ్వెంచర్ నేపథ్యంలో హాలీవుడ్ రేంజ్‌లో సినిమాను తెరకెక్కిస్తున్నారు మహేష్ బాబు. ఈ చిత్రానికి రాజమౌళి దర్శకత్వం వహిస్తున్నారు. ఇదిలా ఉండగా ఈరోజు మహేష్ బాబు 50వ పుట్టినరోజు ఈ సందర్భంగా పలువురు సినీ సెలబ్రిటీలు, అభిమానులు ఆయనకు పెద్ద ఎత్తున సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ క్రమంలోనే మహేష్ బాబు వారసుడు ఘట్టమనేని గౌతమ్ కూడా తన తండ్రికి ఆ విధంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి.. అందరి దృష్టిని ఆకర్షించారు. గౌతమ్ ఘట్టమనేని ఇన్‌స్టాగ్రామ్ వేదికగా పంచుకున్న ఆ పోస్ట్ తండ్రి పై తనకున్న ప్రేమను, ఆప్యాయతను కళ్ళకు కట్టినట్టు తెలియజేస్తోంది అని మహేష్ బాబు అభిమానులు కూడా తెగ సంతోష పడిపోతున్నారు. మరి ఆ పోస్ట్ లో ఏముంది? ఘట్టమనేని గౌతమ్ తన తండ్రికి ఏ విధంగా బర్తడే విషెస్ తెలియజేశారు? ఎలాంటి సర్ప్రైజ్ ఇచ్చారు? అనే విషయం ఇప్పుడు చూద్దాం.. తన తండ్రితో కలిసి గడిపిన మధుర క్షణాలను ఫోటోల రూపంలో పంచుకుంటూ.." నాన్న.. ఎప్పటికీ నువ్వే నా తొలి హీరో.. ఈ బర్తడే మీకు ఎప్పటికీ గుర్తుండిపోతుంది నాన్న" అంటూ తన తండ్రికి స్పెషల్ గా పుట్టినరోజు విషెస్ తెలియజేశారు ఘట్టమనేని గౌతమ్ ..ప్రస్తుతం ఈ విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. ప్రతి కొడుకుకి తన తండ్రి ఫస్ట్ హీరో.. అలాగే గౌతమ్ కూడా తన తండ్రిని తన ఫస్ట్ హీరోగా ఎంచుకోవడం ప్రశంసనీయం అంటూ కూడా కామెంట్లు చేస్తున్నారు. మొత్తానికి అయితే సోషల్ మీడియా ద్వారా తన తండ్రికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి అందరి దృష్టిని ఆకర్షించారు గౌతమ్ ఘట్టమనేనిఇక గౌతమ్ ఘట్టమనేని విషయానికి వస్తే.. సినిమాల్లోకి రాకముందే తన అద్భుతమైన యాక్టింగ్ స్కిల్స్ చూపించి




అందరిని ఆశ్చర్యపరిచారు. ఎన్ వై యు టిష్ స్కూల్ ఆఫ్ ఆర్ట్స్ కి సంబంధించిన ఒక స్కిట్ లో తన కో స్టూడెంట్ తో కలిసి నటించి అదరగొట్టే శారు. వీడియో మొదట్లో చిరునవ్వుతో కనిపించిన గౌతమ్.. క్షణాల్లోనే ఆగ్రహావేశాలతో ఊగిపో తాడు. అది చూసిన ఆ అమ్మాయి టెన్షన్ పడుతుం. ది ఇందుకు సంబంధించిన కంప్లీట్ వీడియో కూడా సోషల్ మీడియాలో వైరల్ అయింది. గౌతమ్ ను చాలా సైలెంట్ కుర్రాడు అనుకున్న అభిమానులు.. ఆయనలోని ఈ వైలెంట్ సైడ్ చూసి ఆశ్చర్యపోయారు. గౌతమ్ హీరోగా ఎంట్రీ ఇవ్వడానికి పూర్తిగా సిద్ధం అయ్యాడు అని.. ఒక హాలీవుడ్ డైరెక్టర్ గౌతమ్ ఎంట్రీకి ప్లాన్ చేస్తున్నాడని కూడా వార్తలు వినిపించాయి.

# 'నీకే ట్యాగ్ అయ్యానే మల్లు పిల్లా'.. కిరణ్ 'ఓనమ్' సాంగ్ అదుర్స్!




టాలీవుడ్ యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిజల్ట్‌తో సంబంధం లేకుండా థియేటర్స్‌లో కొత్త చిత్రాలతో సందడి చేస్తున్నారు. ఇప్పుడు కె ర్యాంప్ మూవీతో బిజీగా ఉన్నారు. ది రిచెస్ట్ చిల్లర్ గయ్ అనే ఇంట్రెస్టింగ్ ట్యాగ్ లైన్ తో ఆ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. మాస్ ఎలిమెంట్స్ తో సరికొత్తగా తెరకెక్కుతున్న కె ర్యాంప్ మూవీకి జెయిన్స్ నాని దర్శకత్వం వహిస్తున్నారు. హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్స్ పై రాజేష్ దండ, శివ బొమ్మకు నిర్మిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. రంగబలి ఫేమ్ యుక్తి తరేజా.. కిరణ్ సరసన హీరోయిన్ గా నటిస్తున్నారు. దీపావళి కానుకగా అక్టోబర్ 18న సినిమా రిలీజ్ అవ్వనుండగా, ఇప్పటికే ప్రమోషన్స్ స్టార్ట్ చేశారు మేకర్స్. ఫస్ట్ గ్లింప్స్ తో సినిమాపై హైప్ క్రియేట్ అవ్వగా.. రీసెంట్ గా ఫస్ట్ సింగిల్ ఓనమ్ పాట రిలీజ్ చేస్తున్నట్లు తెలిపి అంచనాలు పెంచారు. ఇటీవల మ్యూజిక్ సిట్టింగ్ వీడియో విడుదల చేసి.. అంతా వెయిట్ చేసేలా చేసి సక్సెస్ అయ్యారు. ఇప్పుడు చెప్పినట్లు శనివారం ఉదయం సాంగ్ ను సోషల్ మీడియాలో రిలీజ్ చేశారు. మాస్ మెలోడీ బ్యాంగర్ తో కె ర్యాంప్ మ్యూజికల్ ఫెస్ట్ ను స్టార్ట్ చేస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఇన్ స్టా ఆపేశానే.. ట్విట్టర్ మానేశానే.. నీకే ట్యాగయ్యానే అంటూ సాగుతున్న సాంగ్.. ఇప్పుడు నెట్టింట వైరల్ గా మారి మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుంటోంది. సురేంద్ర క్రిష్ణ లిరిక్స్ అందించిన పాటను చేతన్ భరద్వాజ్ కంపోజ్ చేశారు. సాహితితో కలిపి ఆలపించారు. పోలాకి విజయ్ కొరియోగ్రఫీ చేశారు. అయితే ఊహించినట్లుగానే సాంగ్ అదిరిపోయిందని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. సెలబ్రేషన్ మోడ్ ఆన్ అని చెబుతున్నారు.

# విరాట్ కోహ్లీ కొత్త లుక్ చూశారా? రెండు నెలల విరామం తర్వాత ప్రాక్టీస్..



**న్యూఢిల్లీ–నవభూమి:** ఐపీఎల్ తర్వాత టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చిన కోహ్లీ గతేడాదే టీ-20లకు కూడా వీడ్కోలు పలికాడు. కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 19–25 మధ్య ఆస్ట్రేలియాలో టీమిండియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడబోతోంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ తర్వాత దాదాపు రెండు నెలల పాటు విశ్రాంతి తీసుకున్న టీమిండియా స్టార్ క్రికెటర్ విరాట్ కోహ్లీమళ్లీ సాధన ప్రారంభించాడు. ఐపీఎల్ తర్వాత టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించి షాకిచ్చిన కోహ్లీ గతేడాదే టీ–20లకు కూడా వీడ్కోలు పలికాడు. కోహ్లీ ప్రస్తుతం వన్డే ఫార్మాట్‌లో మాత్రమే టీమిండియాకు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. అక్టోబర్ 19–25 మధ్య ఆస్ట్రేలియాలో టీమిండియా మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్ ఆడబోతోంది ఆ వన్డే సిరీస్‌కు ఇంకా చాలా సమయం ఉన్నప్పటికీ కోహ్లీ ఇప్పటికే ప్రాక్టీస్ ప్రారంభించాడు. ప్రస్తుతం కుటుంబంతో కలిసి లండన్‌లోనే నివసిస్తున్న కోహ్లీ అక్కడే ప్రాక్టీస్ చేస్తున్నాడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ సహాయక కోచ్ నయీమ్ అమిన్ పర్యవేక్షణలో కోహ్లీ బ్యాటింగ్ ప్రాక్టీస్ ప్రారంభించాడు. సాధన అనంతరం అమిన్‌తో కలిసి దిగిన ఫొటోను కోహ్లీ ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేశాడు. తనకు సహాయం చేసినందుకు అమిన్‌కు కోహ్లీ ధన్యవాదాలు తెలియజేశాడు.

# ఆకాశ్ దీప్‌దే బాల్ ఆఫ్ ద సిరీస్



**న్యూఢిల్లీ–నవభూమి:** ఇంగ్లండ్‌తో జరిగిన 5 టెస్టుల సిరీసలో సిరాజ్ ప్రదర్శనను సచిన్ ఎంతగానో కొనియాడాడు. అతడికి రావాల్సినంత గుర్తింపు రాలేదని అభిప్రాయపడ్డాడు. అయితే ఈ సిరీసలో అత్యుత్తమ బంతిని విసిరింది మాత్రం ఆకాశ్‌దీప అని చెప్పాడు. రెండో టెస్టు నాలుగో రోజున అద్భుత ఇన్‌స్వింగర్‌తో జోరూట్‌ను ఆకాశ్ బౌల్డ్ చేశాడు. ఆ బంతినే సచిన్ 'బాల్ ఆఫ్ ద సిరీస'గా ప్రకటించడం విశేషం. ఆ టెస్టులో భారత్ గెలిచిన సంగతి తెలిసిందే. కాగా ఐదో టెస్టు మూడో రోజు చివర్లో ఓపెనర్ క్రాలేను స్లో యార్కర్‌తో సిరాజ్ క్లీన్‌బౌల్డ్ చేసిన బంతి అద్భుతమంటూ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

నవక్రీడ

# హైదర్ అలీపై రేప్ కేసు



**మాంచెస్టర్–నవభూమి:** పాకిస్థాన్ బ్యాటర్ హైదర్ అలీపై లైంగిక వేధింపుల కేసు నమోదైంది. దీంతో గ్రేటర్ మాంచెస్టర్ పోలీసులు ఈనెల 4న అతడిని అరెస్ట్ చేసి బెయిల్‌పై విడుదల చేశారు. పాకిస్థాన్ షహీన్స్ జట్టు తరపున ఇటీవల ఇంగ్లండ్‌లో పర్యటించిన హైదర్ గత నెల 23న ఓ మహిళ పై అత్యాచారం చేసినట్టు అందిన ఫిర్యాదు మేరకు అరెస్టు చేశారు. దీంతో అతడిపై పాక్ బోర్డు తాత్కాలిక నిషేధం విధించింది.

Printed,Published & Owned by SHAIK SHAHANAZ, Printed at SUPER PRINTERS Web offset Printers 2-3-655/C/118,Azad Nagar,Amberpet Circle 23,HYDERABAD -500113(T.S.), and Published D.No: 10-2-287/1/,Ground Floor,Santhinagar,A.C Guards,Masabtank,HYDERABAD - 500028,State TELANGANA (India). Editor: SHAIK SHAHANAZ, Phone: 9246213493,Email : navabhoomidaily@gmail.com,navabhoomi1@gmail.com RNI No: TEL TEL: 82083